
# ఆంధ్ర సచిత్ర వారపత్రిక



22-5-81
125 పైసలు

# ఇప్పుడు మీరు కన్య మీకు కావలసిన రక్షణ ఒక్క కేర్‌ఫ్రీ* మాత్రమే ఇవ్వగలదు



కేర్‌ఫ్రీ మిమల్ని దృష్టిలో పెట్టుకొని తయారు చేయబడింది. ఆ 5 రోజుల శానిటరీ రక్షణకోసం ఇది ఆధునికయువతికి చేదోడు.

కేర్‌ఫ్రీ ఒక ప్రత్యేకంగా చెమ్మనుపీల్చు నేప్‌కిన్. ఇది అధికమైన చెమ్మను పీల్చి మీకు ఇబ్బందిలేకుండా చేస్తుంది వాస్తవంగా, కేర్‌ఫ్రీ ఎంతపీల్చగలదంటే ఒకే ఒక నేప్‌కిన్ మీ పూర్తి సమయంలోని ప్రసరణలో సగం దాకా నిలుపుకోగలదు. కాని తాజా భావనకోసం మీరుఎంత తరుచుగా కావాలంటే అంత తరచుగా మార్చుకోండి.

ఒక్క కేర్‌ఫ్రీ మాత్రమే దిగువ భాగము ప్రక్కలా చుట్టూ ఒక ప్లాస్టిక్ షీల్డ్ కలిగియున్నది. ఇది మరకల పట్ల త్రివిధ అడ్డంకిగా పనిచేస్తుంది.

కేర్‌ఫ్రీ తో మీరు హాయియైన భావన పొందగలరు, నెలలో ఇది ఏరోజో మీరు మరచిపోతారు—చెమ్మతగలటం ఉతికి ఆరవేసే ఇబ్బందిలేదు.

కేర్‌ఫ్రీ వాడకానికి తయారుగా వుంటుంది. మార్చుట చాలా సులభం. పారవేయుట చాలా తేలిక. అది ఆరోగ్యకరమైనదిగూడా.

కేర్‌ఫ్రీ ధరించండి.

ఎల్లప్పుడూ విశ్వాసంతో ఉండండి.




10 మరియు 20 నేప్‌కిన్ల ప్యాక్‌లలో లభిస్తుంది.

Johnson & Johnson

**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు :
[1938 1972]
శుక్రవారం : 22 5 1
దుర్మతినామ సం. వైశాఖ త య
సంపుటము 74 సం. చిక 36
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 67-60
ఆరు మాసాల చందా రు. 33-80
విడిప్రతి వెల రు. 1-25 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక


అట్టమీది బొమ్మ :
'ప్రేమ కానుక'లో అక్కినేని, శ్రీదేవి

**కథలు :**

| | |
|---|---|
| జీవిత రహస్యం | |
| క్షుర వెధవా ? | ... 18 |
| ఋణం | ... 41 |
| టెక్కు మాష్టర్ | ... 55 |

**సీరియల్ కథలు :**

| | |
|---|---|
| ఇంద్ర సింహాసనం | ... 14 |
| రాగబంధితులు | ... 24 |

**వ్యాసాలు, శీర్షికలు :**

ఉత్తరాలు, లోకం పోకడ — 5, ధర్మపథం-6, బైస్కోపు కాలాఖానీ-22, ఇతర గ్రహాలలో జీవరాసులు—27, ప్రశ్నావళి, వంటలు—30, సినీవా — 32, ఎండబాధలకి ఉల్లిపాయలు — 51, పాలాక్షుని డైరీ—52, వారఫలం—54, హైదరాబాద్ నోట్ బుక్ — 62, అవీ-ఇవీ-అన్నీ — 66.




## ముఖచిత్రం

ఈవారం పత్రిక అగ్ర నటులిద్దరి ముఖ చిత్రంతో అందంగా రూపు దిద్దుకుంది. ముఖ చిత్రాలు ప్రచురించటంలో మీకు మీరె సాటి అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నేమకోటి సీతారామ శాస్త్రి గారి రాగ బంధితులు సీరియల్ కధ చాల ఇంట్రెస్టుగా నడుస్తోంది.

మహమ్మద్ రఫీ (గుంటూరు)

* * *

శోభన్, జయసుధల ముఖచిత్రంతో వెలువడిన (మీ) మా ఆంధ్రసచిత్ర వారపత్రికలోని ''రాగబంధితులు'' సీరియల్ చాలా ఆసక్తికరంగా ఉంది. మాకు పరిచయం లేని ఎందరో క్రొత్త తారలను మీరు వేసిన ముఖచిత్రాల ద్వారా చూస్తున్నాము.

జె. శ్రీదేవి (గుంటూరు)

* * *

17.4.81 న వెలువడిన పత్రిక ముఖ చిత్రం శోభన్‌బాబు, జయసుధ బాగున్నారు. ముందడుగో ముళ్లకంపో కథ ఏమంత బాగాలేదు. అందని ఆశాకుసుమం, 1978 సంవత్సరములో వెలువడిన మే నెల మాసపత్రిక ఒకదానిలో పడిన ''కృష్ణవేణి'' కథ ఒకటిగానే ఉన్నవి. నాకు విడాకులు కావాలి కథ చాలా బాగుంది.

బి. అనూరాధ (కొలకలూరు)

* * *

ఉగాది సంచికలన్నింటిలోకి ఆంధ్ర వారపత్రిక ఉగాది ప్రత్యేక సంచిక చాలా బాగున్నది. వసంత విలాసం రంగుల చిత్రం రంగుల హరివిల్లులా ఉన్నది. ఉగాది కవితలు కూడ చాలా బాగున్నాయి. ప్చ్! ఉగాది కవిత అన్నింటికంటే బాగున్నది. ఒక్క కార్టూన్‌లు తప్పించితే మాకు పుస్తకము అంతా నచ్చినది. అన్ని కార్టూన్‌లు ఉగాది పచ్చడి పైననే వేయటం శోచనీయం.


కె. నాగవర్ధని, ఫణికుమార్ (కుత్తులాపురం)

* * *

మా అభిమాన నటభూషణ ''శోభన్‌బాబు'' మరియు మా అభిమానతార శివరంజని ''జయసుధ'' 17.4.81 వెలువడిన వార పత్రికలో చాలా ఆకర్షణీయంగా ఉన్నారు. ''రాగ బంధితులు'' సీరియల్ చాలా బాగుంది. సినిమా విశేషాలు చాలాబాగాఉంటున్నాయి. ఇంద్రసింహాసనం జానపద నవలలాగా అనిపిస్తోంది.

యు.సి. పద్మ (మహబూబ్ నగర్)

## లోకం పోకడ



## ధర్మపథం

# భగవంతుడంటే

— బులుసు వేంకటరమణయ్య

"భగవంతుడు" అనే పదాన్ని మనం సర్వాత్మకుడు, సర్వ వ్యాపి అయిన దేవుణ్ణి సంబోధించడానికి ఉపయోగిస్తున్నాము. మహనీయులను గురించి చెప్పినప్పుడూ, వారిని సంబోధించినప్పుడూ కూడా ఈ పదాన్ని వాడుట ఉన్నది. వారియందు ఉండే గౌరవం కొద్దీ ఆ పదాన్ని వారిపట్ల ఉపయోగించడం జరుగుతున్నది. అందువల్ల వారిపట్ల ఆ పదం ఔపచారికం కాని, యదార్థం కాదు. భగవత్పదానికి చాలా అర్థాలున్నాయి.

"ఐశ్వర్యస్య సమగ్రస్య
ధర్మస్య యశసః శ్రియః
జ్ఞానవైరాగ్య యోశ్చైవ
షణ్ణాం భగ ఇతీరణా."

అని విష్ణుపురాణంలో ఉన్నది. భగ శబ్దానికి సంపూర్ణమైన ఐశ్వర్యం, ధర్మం, కీర్తి, సంపద, జ్ఞానం, వైరాగ్యం అనే ఆరిటి సమూహం అర్థం. అది కలవాడు భగవంతుడు, ఇన్నీ ఉన్నవాడు దేవుడొక్కడే!

ఈ విధంగా షడ్గుణైశ్వర్య యుక్తుడనే అభిప్రాయంగల ఈ పదం పూజనీయాలైన వస్తువుల నన్నిటినీ సూచిస్తుంది. ఇది ఇతరత్ర ఔపచారికంగా ఉంటుంది– అంటే వారి వారి విషయంలో అంత ప్రాముఖ్యం ఉండదు. ఏదో గౌరవసూచకంగా మాత్రం ఉంటుంది. కాని పరాత్పరుని విషయంలో అప్రధానంగా కాక ప్రధానంగానే ఉంటుంది. ఈ విషయాన్ని తెలిపే శ్లోకం యిది—

"తత్రపూజ్య పదార్థోక్తి
పరిభాషా సమన్వితః
శబ్దోఽయం నోపచారేణ
తన్యత్ర హ్యుపచారతః"

ఈ శ్లోకం విష్ణుపురాణంలో ఉన్నది. భగవచ్ఛబ్దానికి మరొక రీతిగా కూడా అర్థం చెప్పడం ఉన్నది. విష్ణుపురాణంలోనే ఇలా ఉన్నది–

'ఉత్పత్తిం ప్రళయం చైవ
భూతానా మా గతిం గతిమ్,
వేత్తి విద్యా మ విద్యాం చ
స వాచ్యో భగవా నితి.'

ప్రాణుల ఉత్పత్తి ఎప్పుడు కలుగునో, అవి ఎప్పుడు అంతమొందుతాయో, ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు పోతాయో తెలుసుకొన్నవాడు ఆ దేవదేవుడే! విద్యను, అవిద్యను ఎరిగినవాడున్నూ అతడే! భగవంతుడు ఈ లక్షణాలు కలిగి ఉంటాడు.

ఈ శబ్దానికి మరొక విధంగా కూడా అర్థం చెప్తారు—

'జ్ఞాన శక్తి బలైశ్వర్య
వీర్య తేజాం స్య శేషతః
భగవచ్ఛబ్దవాచ్యాని
వినా హేయై ర్గుణాదిభిః'

హేయాలయిన గుణాలను విడిచి, జ్ఞానం, శక్తి, బలం, ఐశ్వర్యం, వీర్యం– అంటే పరాక్రమం, తేజస్సు అనే ఉత్తమాలయిన గుణాలన్నీ భగవచ్ఛబ్దంవల్ల గ్రహించదగ్గవి. ఏ విధంగా చూచినా భగవంతుడు షడ్గుణ సంపన్నుడని తెలుస్తున్నది. ★

## ఉత్తరాలు

### కథలు

24.4.81 నాటి ఆంధ్ర పత్రిక సచిత్ర వారపత్రిక 'రతి' ముఖ చిత్రంతో ముగ్ధ మనోహరంగా ఉంది. "ఇంకో మరో చరిత్ర" కథ చదివాను. ఎంతో దయనీయంగా ఉంది. లలితను రాజేష్ బాగా నమ్మించి తనకు ఏ మాత్రం అన్యాయం చేయనని చెప్పి లలితలోని సర్వం దోచుకుని తన కోరిక తీర్చుకున్నాడు. పాపం! లలిత నిజంగానే తనతో జీవనం సాగిస్తాడనే నమ్మకంతో తనను తానుగా అర్పించుకుంది. కాని రాజేష్ మోసమే చేశాడు. లలిత, రాజేష్‌తో తన కడుపులో రాజేష్ ప్రతిబింబం పెరుగుతోందని చెప్పి తనని చేసుకొమ్మని చెప్పినా నిరాకరించాడు. ఏదో ఒక సాకు చెప్పి కడుపు తీయించుకోమన్నాడు. విధి లేక అదే పని చేయాలనుకుంది. కాని రాజేష్‌ను లాడ్జింగ్‌కు పిలిపించి అన్ని విషయాలూ చెప్పింది. కాని రాజేష్ లలితను శాశ్వతంగా పైకి పంపే ప్లాన్ వేశాడు. కాని అదృష్టవశాత్తు లలిత అన్ని విషయాలు చెప్పింది. రాజేష్ కావాలనే ఆ పనిచేశాడని. కేవలం ఆడదాన్ని తమ అవసరాలు తీర్చే వస్తువుగా భావించుకునే నీచులున్నారు. ఏ ఆడది కాని పెళ్ళి కాక ముందు మగవాడు ఎన్ని మాటలు చెప్పిన, నమ్మించిన మోస పోవద్దు. నిజానికి ఆడదాన్ని కోరుకునే మగవాడు ఆడదాన్ని తనదానిగా చేసుకున్నాకనే ఆడది తన భర్తకు సర్వం అర్పించుకున్న మోసపోదు. ఇలా ప్రేమించుకున్నామని కాలు జారే ప్రయత్నం కన్న పైన నేను వివరించిన విధంగా నడిస్తే ఏ ఆడది జీవితంలో మోసపోదని చెప్పగలను.

కందిగట్ల ప్రభాకర్ (జనగామ)

* * *

కథల ప్రచురణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి వెరైటీ కథలను అందిస్తున్న సంపాదక మహాశయులు అభినందనీయులు. పోతే ఈ వారం (17.4.81) ప్రచురితమైన సుధాకర రావుగారి నాకు విడాకులు కావాలి అనే కథ ఎంతో ఆసక్తికరంగా, వాస్తవంగా ఉంది. వైవాహిక జీవితంలో భార్య భర్తల మధ్య విశాల దృక్పథం ఎంతో అవసరం. విరుద్ధ స్వభావాలు ఉన్నప్పటికీ ఆలోచనలో ఆచరణలో స్వేచ్ఛ వుండి తీరాలి. ఆ స్వేచ్ఛ స్వచ్ఛంగా వుండాలి. ఒకప్పటి సమాజంలో పురుషుడిదే పై చేయి. అయితే ఈ నాగరికతా సమాజంలో ఆర్థిక పరంగా స్త్రీ, పురుష తారతమ్యం లేదు. ఇద్దరూ మనుగడ యంత్రాన్ని సమంగా నడపాల్సిందే. ఇరుకు మనస్తత్వం, సంకుచిత స్వభావం పెంచుకున్న భర్త 'మోహన్' తన నిండు సంసారాన్ని క్షణం క్షణం అనుమానించి, ఆ సిమ్మకు తను ఎలా ఆహుతయింది రచయిత చక్కగా చిత్రీకరించారు. వ్యక్తిత్వాన్ని చంపుకుని భర్తతో శాశ్వతంగా కాపురం చేసేకంటే ఆ మనః క్షోభనుండి విముక్తి చెంది బయట ప్రపంచంలో ఒక్క క్షణం తన బాబుతో తృప్తిగా జీవిస్తే తన జీతానికి అదే పరమార్థం అని అనుకున్న సునీత దృఢ విశ్వాసం మాయా సంసారంలో ప్రచండమైన తిరుగుబాటు. మంచి కథను అందించిన రచయితకు నా ధన్యవాదాలు.

కనిటి రామకృష్ణారావు (ఖమ్మం)

* * *

సి. ఆనందారామంగారి ఇంద్రసింహాసనం సీరియల్ సాదాగా సాగినా ముందు ముందు ఉత్కంఠత రేకెత్తించేదిగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఇకపోతే, వూరు చచ్చిపోయింది కథ పత్రికకే హైలెట్‌గా చెప్పవచ్చు. మతోన్మాదులూ, కులాభిమానులూ నిగ్రహాన్ని కోల్పోయి సంఘర్షణలను లేవదీస్తూ తమ కళ్లను తమ వేళ్లతోనే పొడుచుకుంటున్నారని గ్రహించాలి. ఐకమత్యంతో సఖ్యతగా వుంటేనే శాంతి సాధ్యం అని గ్రహించాలి. పెచ్చుమీరిపోతున్న ఈ జాడ్యం సర్వమానవసౌభ్రాతృత్వానికే మాయని మచ్చగా మిగులుతుందని సర్వులు గ్రహించటం మంచిది.

ఎస్. జోగేశ్వరరావు (ఇబ్రహీంపట్నం) ●




# కాని మీరు వదిలించుకోవాల్సింది ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండు అయితే మీకు కావాల్సిన షాంపూ, క్లినిక్‌ని మించినదై ఉండాలి మరి





కొత్తది

# క్లినిక్ స్పెషల్

క్లినిక్ మీ చుండుపై పనిచేసిందని, మీకు సరిగ్గా సరిపడిందని మాకు తెలుసు. అయితే ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండుగల వారున్నారన్న సంగతి మాకు తెలుసు.

అందుకే ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండును తొలగించేందుకు కొత్త సూత్రీకరణను ప్రవేశపెట్టాం. క్లినిక్‌ని మించినదది...దాని పేరు క్లినిక్ స్పెషల్. ఆ! ఇప్పుడు రెండు క్లినిక్ షాంపూలు ఉన్నాయి, మామూలు చుండుకు క్లినిక్...ఓ పటాన లొంగని తీవ్రమైన చుండుకు క్లినిక్ స్పెషల్ ఇక ఈ రెండింటి కలయిక చుండు సమస్యలన్నింటికీ నివారణే మరి.

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన. HLSC-5041




నాలుగు నెలలు సెలవు తీసుకుని మనశ్శాంతి కోసం స్వగ్రామానికి వచ్చిన శేఖరానికి మొదటి రెండురోజులూ మామూలుగానే గడిచిపోయాయి. తల్లీ, తండ్రీ తమ మామూలు విచారాలు వెలిబుచ్చారు.

మూడో రోజున గాని శేఖరానికి తను ఊళ్ళో నాలుగు బజార్లూ తిరగడం ద్వారా కొంత, కాలహరణ చేయవచ్చునని తోచలేదు. తనకు పాత స్నేహితులంటూ యెవరూలేరు. అట్లా ఊళ్ళోకి వెడదామని లేచాడు శేఖరం.

ఊరు చిన్నదీ కాదు, పెద్దదీ కాదు. బయలుదేరబోతూ వుండగా తల్లి అడిగింది.

"ఎటన్నా వెడతావా? వెళ్ళు. చీకటి పడకుండా యింటికి రా. అన్నట్లు చెప్పడం మరచాను. రంగారావు నీ స్నేహితుడే గదూ! వాడు యిక్కడే వున్నాడు."

ఏ రంగారావు? తన స్నేహితుడు రంగారావు! ఇక్కడెందుకు వున్నాడు? ఏదో వుద్యోగంలో బొంబాయిలో వుండేవాడుగా!

'ఉద్యోగం మానేసి రెండునెలల నుంచి యింటిపట్టునే వుంటున్నాడు. వాళ్ళ అమ్మ ఒక్కటేగోల! నిక్షేపంలాంటి ఉద్యోగం చేజేతులా వొదులుకున్నాడని. పో నీ లే, కొండంత ఆస్తి, ఎలాతరగాలి? 'అంది తల్లి.

రంగారావును కలుసుకోవడం అంటే శేఖరానికి ఉత్సాహంగానే వుంది. చక చక నాలుగు అడుగులు వేశాడు. నడుస్తున్నంత సేపూ రంగారావును గురించిన సంగతులు నెమరుకు తెచ్చుకున్నాడు. అబ్బ! రంగారావు! ఎంత సరదా అయినవాడు! ఎన్నాళ్ళయింది అతన్నిచూసి!

శేఖరం అక్కడకు వెళ్ళేసరికి రంగారావు తాపీగా కాఫీ తాగుతూ పడకకుర్చీలో జారగిలపడి వున్నాడు. గుమ్మంలో శేఖరాన్ని చూడడంతోటే ఎగిరిగంతు వేశాడు.

'ఏమోయ్ శేఖరం! ఎక్కడనుండి? ఎప్పుడువచ్చావ్—రా...రా...కూర్చో'అన్నాడు, దగ్గరకు తీసుకు కౌగలించుకుంటూ.

'మూడురోజులయింది వచ్చి. కానీ నీవు యిక్కడే వున్నట్లు రెండునిమిషాల కిందటే తెలిసింది. వెంటనే పరుగెత్తుకు వచ్చాను. ఏమిటి సంగతులు? కులాసాగా వున్నావా? ఉద్యోగం మానేశావా?'

'ఆ! ఏకూ చింతా లేకుండా కాలం వెళ్ళదీయడానికి లేకుండా ఆ పాడు ఉద్యోగం ఒకటి ఎందుకని రాజీనామా యిచ్చేశాను. ఇప్పుడు హాయిగా వున్నాననుకో. చూచేవాళ్ళు ఏమనుకున్నాగానీ నామటుకు నాకు హాయిగా కులాసాగా విశేషంలా వున్నాను. నీసంగతేమిటి?... అన్నట్లు... అయాం సారీ శేఖరం, నీకు జరిగిన విపత్తు విని గుండె బాదుకున్నాను నాకు ఈ విచారాన్ని ఎలా తెలియపరచాలో అర్థం కావటం లేదు. తోచకుండా వుంది.' అంటూ మిన్నకుండిపోయాడు.

క్షణం సేపు నిశ్శబ్దత ఆవరించింది.

ఒక్క మారుగా వేయి దీపాలు ఆరిపోయి చీకటి వికటాట్టహాసం చేసు న్నట్లు అయింది,

ఈ వాతావరణాన్ని మళ్ళీ రంగారావే సరిచేశాడు.

'అనవసరంగ నీ మనస్థితి పాడుచేసి

నట్టున్నాను కాని యేమిచేస్తాను? ఆ విపత్తు అలాంటిది. పోనీలే మనం గతాన్ని విస్మరించాలి' అని మళ్లీ ఒక్క నిమిషం ఆగి, 'ఏమన్నావు? వచ్చి మూడు రోజు లయిందా? నాకు కబురయినా తెలిసింది కాదే. మూడు రోజులూ యేం చేస్తున్నావు శేఖరం? నాకు కనబడకుండా! నన్నుమర్చిపోయావా?'

"నిన్ను మరచిపోవడమా? కాదు, మూడురోజులూ యింటిదగ్గరే ముడుచుకు పడుకున్నాను ఇవాళన్నా కాస్త వెలుగు చూద్దామని బయలుదేరబోతూ వుండగా మా అమ్మ నీ సంగతి చెప్పింది. నాకు చాల సంతోషం అనిపించింది. పరుగెత్తుకుంటూ వచ్చాను!"

'లలితా రెండు కాఫీ పట్రా. అన్నట్టు, శేఖరం వచ్చాడు, నీకు తెలుసుగదూ!' అంటూ రంగారావు లోపలకువెళ్లి మళ్లీ బయటకు వచ్చాడు. అతని వెంట — బహుశ లలితే కావును — ఒక యువతి వచ్చింది. శేఖరం ఆమెను చూచి గుర్తు తెచ్చుకున్నాడు అవును! లలిత. రంగారావు చెల్లెలు తను ఎరుగును. ఇక్కడే వుంది కావును!

లలిత వచ్చి ఎదురుగా నిలుచుంటే శేఖరానికి ఎలా పలకరించాలో అర్థం కాలేదు. ఆ పని లలితే చేసింది.

'ఏం శేఖరం, మరచిపోయావా యేమిటి?'

'అబ్బే! లేదు. ఉక్కిరిబిక్కిరి అవుతున్నాను... బాగా వున్నావా లలితా?'

'ఆదే బాగు...' అంది లలిత పొడిపొడిగా.

'రెండు కాఫీ తయారుచేయి లలితా. నేనూ, శేఖరం షికారు వెళ్లి వస్తాం.'

లలిత లోపలకు వెళ్లింది.

రంగారావు చొక్కా వేసుకుంటూ 'సీతా— సీతా...' అని పిలిచాడు.

శేఖరం ఎన్నడూ ఎరగని ఒకామె వచ్చి గుమ్మంలో నిలబడింది.

'సీతా. ఇతను శేఖరం, నా ఫ్రెండ్.' అన్నాడు రంగారావు.

'నమస్కారం' అన్నదామె అక్కడే నిలబడి.

'నా శ్రీమతి అని వేరే చెప్పక్కర్లేదుగా' అన్నాడు రంగారావు, శేఖరాన్ని ఉద్దేశించి.

శేఖరం నవ్వాడు— ప్రతి నమస్కారం చేస్తూ.

షికారు వెడుతూ రంగారావు అన్నాడు—

'శేఖరం! జీవితం అంటే ఏమిటి? ఏది నిజమయిన జీవితం?'

శేఖరం ఏమీ బదులు చెప్పలేక పోయాడు.

'జీవితం అంటే కష్టాలపోగు. జరామరణ దుఃఖాలమధ్య మనం కొన్నాళ్ళు యీదులాడుతాం పంకిలమయంగా ప్రయాణం చేస్తాం. అదే జీవితం. ఇందులో సుఖాలన్నీ దుఃఖాలే. సుఖాలనీ, దుఃఖాలనీ రెండు కొండలు లేవు నిజానికి. ఒకటేకొండ ... జీవితంలో మన ప్రమేయం యేమీలేదు. జరుగనున్నది జరుగుతూ వుంటుంది. మన పనల్లా చూస్తూ వుండడం.'

శేఖరం గాఢంగా నిట్టూర్చి తల ఊపుతున్నాడు. 'అంతేనంటావా, రంగారావ్?'

'అంతకాక మరేమిటి? స్పష్టంగా కనిపిస్తూవుంటే!'

ఊరుదాటి పొలాలు చేరుకున్నారు.

పలచటి పిల్లగాలులు తగులుతున్నాయి. మనసులోని భావాల ఉద్వేగంవల్ల త్వరత్వరగా నడవలేకపోతున్నారు. అకస్మాత్తుగా రంగారావు ఆగిపోయాడు. 'ఎందుకు ఇంకా నడవడం? ఇక్కడే కాస్సేపు కూర్చుందాం. గాలి చల్లగా హాయిగావుంది!' ఇద్దరూ కూలబడ్డారు.

*    *    *

శేఖరం ఇంటికి చేరుకునే సరికి తండ్రి వచ్చి వున్నాడు. లోపలకు వచ్చి ఏమీ పలకకుండా కుర్చీలో జారగిలబడ్డ శేఖరాన్ని ఆయనే పలుకరించాడు—

'ఏంరా, రంగారావు కలిశాడా?'

'ఆ'

'ఏమంటాడు?'

'ఏమీ అనేదు, మామూలే.'

'అదే. ఉద్యోగం మానేసిన సంగతి అదీ చెప్పలా?'

'అమ్మే చెప్పింది.'

'వాడేం చెప్పలా?'

'చెప్పాడు'

'ఎందుకు మానేశానన్నాడు?'

## నూతన అణు చోదిత హిమ విచ్ఛేదక నౌక

'రోస్సియా' అనే నూతన అణు చోదిత హిమ విచ్ఛేదక నౌక లెనిన్‌గ్రాడ్‌లో నిర్మింపబడుతూ వుంది. అణు చోదిత హిమ విచ్ఛేదక నౌకల నిర్మాణంలో ఇంధనాన్ని తిరిగి నింపుకొనకుండానే దీర్ఘకాలం శక్తివంతంగా పని చేయగల నౌకలు ఆవిర్భవించాయి. ఇందువల్ల ఉత్తరాది సముద్ర మార్గాలలో గొప్ప మార్పులు ఆరంభమయ్యాయి. పూర్వం మూడు మాసాలపాటు గూడా లేని నౌకాయాన కాలం నాలుగైదు మాసాలకు పెరిగింది. కొన్ని విభాగాలలో అణు చోదిత హిమ విచ్ఛేదక నౌకలు సంవత్సరం పొడవునా నౌకాయానం సాగడానికి బాటలు వేశాయి.

'ఆర్క్టికా' అణు చోదిత హిమ విచ్ఛేదక నౌక 1977 ఆగస్టులో ఉత్తర ధృవాన్ని చేరడంతో ధృవ ప్రాంత నౌకాయానంలో నూతన శకం ఆవిర్భవించింది. సెంటల్ ఆర్క్టిక్ మంచును ఛేదించుకొని ఉత్తర ధృవాన్ని చేరడానికి యీ నౌకకు 72 గంటల సమయం మాత్రమే పట్టింది.


అణు చోదిత హిమ విఛ్ఛేదక నౌకలు కలిగిన దేశం ప్రపంచంలో సోవియట్ యూనియన్ ఒక్కటే!

## గర్భనిరోధక మాత్రల వలన కేన్సర్?

గర్భనిరోధక మాత్రలను ఎక్కువ కాలం వుపయోగించడం వలన కేన్సర్ వచ్చే ప్రమాదమున్నదనీ, అందు వలన కేవలం డాక్టర్ల సలహాలపైనే వీటిని వుపయోగించాలనీ పశ్చిమ జర్మనీ డాక్టర్లు, తయారీ సంస్థలు పదే పదే హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికను పాకెట్ల పైన ముద్రించాలనే నియమాన్ని కూడా పశ్చిమజర్మనీ ఆరోగ్యశాఖ వారు ప్రవేశపెట్టారు. ఈ అలవాటుకు తోడుగా పొగత్రాగే అలవాటు కూడా వున్నట్లయితే, ప్రమాదం రెట్టింపు అవుతుంది. ఈ మాత్రలలోని హార్మోనులు, సిగరెట్లలోని నికొటిన్ కలిస్తే, రక్తనాళాలు త్వరగా చెడిపోయే అవకాశం వుంది. అందువలన గర్భనిరోధక మాత్రలను వుపయోగించేవారిని పొగ అలవాటు మానవలసినదిగా ఆరోగ్య శాఖ వారు కోరుచున్నారు. అది సాధ్యం కాక పోతే, గర్భనిరోధానికి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించ వలసినదిగా వారు హెచ్చరించారు.














# జీవిత రహస్యం

'వాడి మనస్థితి బాగుండలేదట నాన్నా!'

'వాడి ముఖం. డబ్బున్నవాళ్ల వ్యవహారం అంతా అంతే. లలిత కనబడిందా. పాపం, పలకరించావా ?'

'ఆ'

ఇంతలో శేఖరం తల్లి అక్కడకు వచ్చింది. భోజనాలకు లేవమని పురమాయించింది.

భోజనానంతరం శేఖరం ఆరుబయట మంచంమీద వాలాడు. అతడిమనస్సు యింకా ఆలోచిస్తూనే వుంది. రంగారావు ఏంత వేదాంతం చెప్పాడు!

రంగారావు ఎలాగయినా తనకన్న మిన్న వాడికి మొదటి నుంచీ అన్ని విషయాలూ తెలుసు. ప్రతి దానిమీద నిశితమయిన అభిప్రాయాలు వున్నాయి. వాటికోసం పనిచేసే పట్టుదల వుంది. తనలాగ యధాలాపంగా యేదయితే అది అవుతుందిలే అని యేమరుపాటుగా వుండేవాడు కాదు ఇదివరకు.

లలిత అతనికి తగిన చెల్లెలే.

ఇద్దరికీ ప్రేమలో గొప్ప నమ్మకం, గౌరవం.

తనకు ఈ విషయాలతో యేమీ నిర్ణయిన అభిప్రాయాలు లేనందుకు తనను ఆక్షేపించేవాళ్ళు, వేళాకోళం చేసేవాళ్ళు.

రంగారావు ప్రేమించి వివాహం చేసుకున్నాడు సీతను. వాడి దాంపత్య జీవితం సుఖంగా గడిచిపోతూ వుండాలి. అందుచేతనే ఆలోచించేందుకు యింత తీరుబడీ, ధైర్యం కుదిరాయి...

తెల్లవారి యేడున్నర అయినాక గాని శేఖరానికి మెలుకువ రాలేదు, అదీ రంగారావు తట్టి లేపిన మీదటనే.

శేఖరం కాలకృత్యాలు తీర్చుకుంటూ వుండగా రంగారావు పిన్నిగారితో బాతాకానీ కొడుతూకూర్చున్నాడు శేఖరం తయారయాక వాళ్ళిద్దరూ కాఫీ ఫలహారాలు ముగించి బయలుదేరారు. సరాసరి రంగారావు యింటికే వెళ్ళారు. అప్పుడే వచ్చిన దినపత్రిక చదువుకుంటూ వార్తలమీదవ్యాఖ్యానాలుచేసుకుంటూ కొంతకాలం గడిపారు. కులాసా కబుర్ల మధ్య రంగారావు విసుగ్గా యిలా అన్నాడు 'జీవితం చాల దారుణమయినది శేఖరం. ఉన్నవాళ్ళను ఉన్నట్టుగా వుండనీయదు. ఎన్నో వికల్పాలు సృష్టిస్తుంది· కాకపోతే నీబోటి

పత్నీరుషుడికి భార్యా వియోగం యేమిటి ? మా లలితకు మొగుడు పోవడం యేమిటి ?'

శేఖరానికి కూర్చున్న కుర్చీ కదిలిపోతూన్నట్లు అనిపించింది. నేల చీలి తను పాతాళంలోనికి దించుకుపోతూన్నట్లు అయింది.

ఇతని అయోమయ పరిస్థితి చూచి రంగారావు నిశ్చేష్టుడయ్యాడు ' ఏమిటట్లా కొయ్యబారిపోయినావు ? ఆ సంగతులు తలుచుకుంటే నీకు అలా అయిపోతుందా ? లే...లే ..ఆశ్చే బెంగపడకు.'

'కాదు. అదికాదూ... లలితా...' అన్నాడు అస్పష్టంగా శేఖరం. ఆ పైన యింకేం మాట్లాడలేకపోయాడు.

'ఏమిటి శేఖరం ? లలిత విషయమా? నీకు తెలియదా? దాని మొగుడు పోయాడు. ఇప్పుడేం. ఆరు నెల్లయింది. నీకు తెలిసిన్న మాట అందుకే అలా అయిపోయినావు. అయాం సారీ నీకు తెలుసేమో అనుకున్నాను సరిసరి!' అన్నాడు.

'నాకు తెలియదు, తెలియదు. ఇప్పుడే వింటున్నాను. అయాం వెరీ సారీ... పాపం లలిత...' అనుకున్నాడు శేఖరం పైకి వినపడీ వినపడకుండా.

తల్లీ తండ్రీ అంత యిష్టపడకపోయినా లలితకు ఈ సంబంధం కావాలని చేశాడు రంగారావు, లలితకు యిష్టం అని. చెల్లెలుకు ఆమె కోరుకున్న మొగుడిని కూర్చానని ఆనందించాడు. కాని ఈ ఆనందం ఎక్కువ కాలం మిగలలేదు.

సంవత్సరం తిరగకుండానే లలిత బ్రతుకు బండలయింది...

రంగారావు తరువాత తను చేసిన ప్రయత్నం గురించి చెప్పాడు -

చెల్లెలుకు రకరకాలుగా నచ్చచెప్పాలని చూచాడు. కాని లలిత ఒకటే మాట— "మానసారా ప్రేమించాను. తొమ్మిది నెలలు యిద్దరం ఒకటిగా మెలిగాం. అనుకోకుండా ఆయన పోయారు. ఆ విచారంతో కుమిలిపోక నేను మళ్లీ పెళ్లి చేసుకుని కులుకుతూ కూర్చోనా? నీ చెల్లెల్ని అయినందుకు నీకు అలాగే అనిపిస్తుంది. కాని అన్నయ్యా! అది సాసిగే పని కాదు. నేను యే ముఖంపెట్టుకుని మళ్లీ సంసారం చేసేది? నా బతుకు యిలా తెల్లవారవలసిందే!...' అంటుంది.

చెవిలో గూడు కట్టుకు చెప్పాట్ట రంగారావు.

లలిత కాదంటుంది.

'ఇప్పటికీ ఆయన రూపు నాకు కనిపిస్తూనే వుంది. నేమిద్దరం అప్పుడప్పుడూ మాట్లాడుకుంటూ వుంటాం. నన్నుగురించి యిలాంటి మాటలు అనకు అన్నయ్యా. నాకు మళ్లీ యింకొకళ్లను ప్రేమించడం చేతకాదు. ప్రేమించడంలో నా వంతు అయిపోయింది. మళ్లీ ఆ పని నా వల్లకాదు. ఎన్నిట్లా ఒక మూల కాలక్షేపం చేసుకుంటూ తనువు తెల్లవార్చుకోనీ—' అంటుంది.


ఎన్ని రకాలుగానో బుజ్జగించి, లాలించి చెప్పడం అయ్యాక యింక మార్గం లేక రంగారావు చెల్లెల్ని భయపెట్టాడట కూడా. కానీ అదీ లాభంలేకపోయింది 'లలిత ఆత్మహత్య అయినా చేసుకుంటానందిగాని తిరిగి వివాహానికి వప్పుకోలేదు' అన్నాడు రంగారావు రుద్ధమయిన కంఠంతో.

* * *

నాలుగయిదురోజులు తనలోతాను కూడబలుకుకున్న తర్వాత ఒకనాడు సమయం కనిపెట్టి శేఖరంతో అన్నాడు రంగారావు— 'చూడు శేఖరం, నీవు అపార్థం చేసుకోనంటే చెబుతాను. బాగా ఆలోచించి చూడు. ఎందుకు చెబుతున్నానంటే జారిపోయిందానికి మనం ఎంత విచారించినా లాభంలేదుగదా ! పోతే యిద్దరూ పడుచువాళ్లు, పట్టుమని పదేళ్లయినా— మా లలిత విషయంలో మరీ అన్యాయం, పదినెలలయినా నిండలేదు— సంసారసుఖం అనుభవించినవాళ్లు కాదు. ముందురోజులన్నీ యిలాగే ఎండిపోయిన చెట్లలాగ వెళ్లగడుపుతారు ? జీవితానికి 'వికాసం' అంటూ ఒకటి కావాలిగదా ! అదట్లావుంచి, మీరుయిద్దరూ ఒకళ్లకొకళ్లు కొత్తవాళ్లు కారు. చిన్నప్పటినుంచీ ఎరుగుదురు. అనుకోగూడదుగాని— అసలు మొదటిలోనే మీయిద్దరికీ పెళ్లి చేసినట్లయితే యీ చిక్కు వుండేది కాదు. మీ యిద్దరికీ జీవితంలో మంచి 'సామరస్యం'కుదురుతుందని నాకు అనిపిస్తుంది. లలితతో నేను యింకా మాట్లాడలేదు. దాని సంగతి నీకు మొదటే చెప్పానుగా. నీ ఉద్దేశ్యం కనుక్కున్న మీదట చెబుదామనుకుంటున్నాను...'

శేఖరం రంగారావుకు తనతల్లి ఆలోచనలు, తండ్రి ఉత్తరాలు, వాళ్లు తనకోసం యిప్పటికే 'డజను' సంబంధాలు చూచి రావడం, తాను వాటిని త్రోసిరాజని తిరగడం, ప్రతిసారీ తల్లీ తండ్రీ మనసులో కష్ట పెట్టుకుని పైకి ఏమీ మాట్లాడలేక పోవడం అంతా చెప్పాడు.

రంగారావు 'ఊ' కొడుతూ విన్నాడు. అతనికి కూడా యేం జవాబు చెప్పాలో, సమాధాన పరచడం ఎలాగో తోచక యిలా అన్నాడు— 'శేఖరం, నువ్వు నీ మనస్సును కాస్త అర్థం చేసుకోకపోతే ప్రమాదం. నువ్వు ఎప్పుడూ యిలా వంటరిగా వుండవలసిన వాడివి కాదు. నీకు సహధర్మచారిణి యివాళ కాకపోతే, మరో రెండు నెలలు... రెండు యేళ్లకయినా కావాలి. అప్పటికి నీవు ఆ అవసరాన్ని గుర్తిస్తావు. నాకు రూఢిగా తెలుసు. పోతే మా లలితనే చేసుకోమని నేనేం నిర్బంధం చేస్తున్నాననుకోకు. ఎవరినో ఒకరిని నీవు వివాహం చేసుకోవడమే నాకు



సంతోషం. అందునా మా లలితను చేసుకుంటే మరీ సంతోషం. అంతేగాని నా అభిప్రాయాలు నీమీద బలవంతంగా రుద్దుతున్నానని అనుకోకు.'

రంగారావు తన ముభావానికి బాధ పడుతున్నాడని శేఖరం అర్థం చేసుకున్నాడు. కాని అతని 'ఆఫర్'కు ఎగిరి గంతువేసి సరేననే స్తోమతు తనకు యెక్కడుంది? 'నా మాటలకు బాధపడకు రంగారావ్! ప్రస్తుతం నేను చాలా బలహీనుడిని. మళ్లీ పెళ్లి ప్రసక్తే నా మనసుకు సరిగా నాటటం లేదు. అటువంటప్పుడు లలితనా, యింకెవరినన్నానా అన్న ప్రసక్తే లేదు' అన్నాడు.

రంగారావు యింకేం మాట్లాడలేదు.

ఇంటికి వెళ్లగానే రంగారావు చేసిన ప్రస్తావన తన తల్లితో తీసుకురావాలనుకున్నాడు శేఖరం. 'కాని ఎందుకు? తానే ఒక నిర్ణయానికి రాలేని విషయంలో ఆమెనుకూడా తీసుకువచ్చి మరింత గందరగోళం తీసుకు రావడం ఎందుకు' అనిపించింది. కాని ఆమె ముందు యేదో రహస్యం దాస్తున్నవాడిలాగా దొంగతనం చేసి ఆ నేరం ఎవరిమీదనో వేస్తే తప్పు మతిస్థిరంలేనివాడిలాగ బాధపడసాగాడు.

## జీవిత రహస్యం

దీనికంటే— ఆమెతో చర్చించటమే మంచి దనిపించింది.

ఆమె చెప్పిన మాటలు మారు మాట్లాడకుండా తలవంచుకు మరీ విన్నాడు. ఆమె మాటల సారాంశం యిది- 'ఈ అయిదు నెలల్లో నీకు బంగారంలాంటి సంబంధాలు అనేకం తీసుకు వచ్చాం అవన్నీ కాదని యిప్పుడు యీ లలితనే చేసుకుంటానన్నా మాకేం అభ్యంతరం లేదు. రెండో పెళ్లి పిల్ల. అయినా లలిత నాకు కోడలు అయితే నాకేం అయిష్టం లేదు. మీ నాన్నను కూడా ఒప్పించే బాధ్యత నాది. నువ్వు ఎవర్ని చేసుకున్నా, సుఖంగా వుండటమే మాకు కావలసింది. నీ సుఖమే మా పరమావధి.'

—శేఖరం ఈ ఆలోచనలతో సతమతం అవుతూ వుండగా, ఒకనాడు అతని ఆఫీసు నుంచి ఉత్తరం వచ్చింది. చదువుకుని అతను గట్టిగా నిట్టూర్పు విడిచాడు. అతన్ని సెలవు నుంచి 'రికాల్' చేస్తున్న ఆర్డరు అది.

'పుట్టెడు విచారంలో వున్నవాడిని నాలుగు నెలలపాటు విశ్రాంతిగా వుండనివ్వరేం? ఖర్మ!' అంది తల్లి.

రంగారావు మాత్రం 'నిక్షేపంలా నా మాదిరే ఉద్యోగంమానేసి కూర్చో!' అన్నాడు.

కాని శేఖరం తల అడ్డంగా వూపాడు. 'లేదు, రంగారావ్. నేను నీలా విశ్రాంతిగా పేపరు చదువుకుంటూ, రేడియో వింటూ, క్రాస్‌వర్డ్ పజిల్స్ పూర్తిచేసుకుంటూ— బతకలేను. నాకు యెప్పుడూ ఏదో వ్యాపృతి కావాలి. లేకపోతే మనసుకి యేమీ తోచదు. రేపే బయలుదేరుతున్నాను. మళ్లీ వీలుగా వుంటే వచ్చే నెలలో వస్తానే' అన్నాడు.

'నీ యిష్టం—'

—ఏమయినా శేఖరం ఊరికి వెళ్లటానికి వీలులేదుగాక, వీలులేదని పట్టుబట్టింది తల్లి. కాని ఆమె మాట నెగ్గలేదు శేఖరం గంట సేపు నచ్చజెప్పాడు. ఆమె కాదనలేక ఊరుకుండి పోయింది. ఆ రాత్రంతా మళ్లీ పెళ్లి చేసుకోమని, హితబోధ చేస్తూనే వుండిపోయింది. లలితను కూడా తీసుకు వెళమని చెప్పింది శేఖరం మామూలుపాట పాడాడు

మరునాడు స్టేషనుకు సాగనంపటానికి రంగారావు కూడా వచ్చాడు. శేఖరానికి అప్పటి

వరిగే తులలో అతనితో మాట్లాడటానికే భయం భయంగా వుండేది. చాల సిగ్గనిపించింది. స్నేహితుడిమాట వినలేక పోయినాను. పోనీ— కారణమయినా చెప్పలేకపోయాను— తనను గురించి రంగారావు ఏమనుకుంటాడు? ఏమయినా అనుకోవచ్చును అనిపించింది శేఖరానికి.

రైలు యింకా రెండు నిమిషాలకు కదులుతుందనగా రంగారావు అన్నాడు—'నీమనసులో ఆలోచనలన్నీ నాకు తెలుసు, శేఖర్. నీవేం బెంగపెట్టుకోకు నేనేమీ అనుకోను. కాని నీవు ఎంత తొందరగా యీ ఆలోచనలనుంచీ విడివడగలిగితే అంత మంచిది. నాకోసంకాదు. నీకోసమే చెబుతున్నాను. ఎప్పటికయినా నీవు స్థిమిత పడితేనే నాకు సంతోషం!'

ఇంజను కూత వేసింది. రైలు కదిలిపోయింది.

శేఖరం ముందుకు పోతున్నాడు.

చేయి ఊపుతూ రంగారావు తతిమ్మా వాళ్ళతోపాటు ప్లాట్‌ఫారం మీదనే వుండిపోయాడు.

* * *

వారం రోజుల్లో శేఖరం దగ్గర్నుంచీ వుత్తరం వచ్చింది రంగారావుకు అతను చిరునవ్వుతో కవరు చించి చదవడం మొదలు పెట్టాడు—

"నా ఆలోచనలన్నీ మూట గట్టుకొని మళ్లీ వుద్యోగంలో చేరాను. మనం చిన్ననాటి స్నేహితులం. కాల ప్రవాహంలోపడి స్నేహాన్ని కొన్నాళ్ళు మరచిపోయాం. మళ్లీ కొన్నాళ్ళకి గుర్తు తెచ్చుకున్నాం నీ ధోరణి నాకు ఎంతో ఉపకరించింది. నీ సలహాలు నేను జీవితంలో మరచిపోలేను. కాని యేం చేయను? ఎంత ఆలోచించినా నీ ఆఖరు సలహా నేను పాటించలేకపోతున్నాను. ఏం చేయను చెప్పు? కేవలం అసమర్థుడిని. కాని యిందుకు బలవత్తరమయిన కారణం వున్నదంటే నీవు నమ్ముతావా ?

నేను మూడు సంవత్సరాలు ఒక భార్యతో కాపురం చేశాను. విధివశాన ఆమె నన్ను భంగపుచ్చింది. లోకసహజ మయిన విషయం అయితే నేను నిజంగా మళ్లీ పెళ్లి చేసుకుతీరాలి. పైగా చేసుకోకపోవడం తప్పిదం కూడాను.

నా భార్యను చాల గాఢంగా ప్రేమించాను. బహుశ నీకీ విషయం తెలియకపోవచ్చును. చాల మూర్ఖంగా మూఢంగా ప్రేమించాను. అలాంటి భార్య అకస్మాత్తుగా చనిపోయింది నిజానికి నేను కూడా అప్పుడే చనిపోయాను. నా ప్రాణం పోయినట్టే బాధపడుతున్నాను. నేను జీవచ్ఛవాన్ని. నామాటనమ్ము. చెప్పిన సంగతులే చెప్పి నీకు విసుగు పుట్టిస్తున్నానని తెలుసు. నాకు ప్రాణస్నేహితుడివి నువ్వు. నాకు నీకు మధ్య రహస్యాలు అక్కర్లేదు. కాని యీ రహస్యం నీ సమక్షంలో చెప్పలేకపోయాను. క్షమించు.

నా భార్య కాపురానికి వచ్చిన కొత్తలో యిద్దరం యేదోకులాసాకబుర్లు చెప్పుకుంటూ వుండగా ఆమె అంది— 'నేను చచ్చిపోతే మీరు మళ్లీ పెళ్లి చేసుకుంటారు కదూ ?' అని.

### ముడతలు

నిన్న, మొన్నటి దాకా
పదిలంగా దాచుకున్న
యవ్వనపు సొగసుల్నీ,
వయసు పొంగుల్నీ,
ముఖ కవళికపు ముచ్చట్లనీ,
సడలించుకుంటూ దూసుకొస్తోందేం!
ఈ ముడతల ముసలి తనం!

— గుడిపాటి మురళీమోహన్

ఈ ప్రశ్న ఆమె ఎందుకు వేసిందో నాకయితే జ్ఞాపకంలేదు. కాని అప్పుడు మేం సవతి తల్లులు—పిల్లల అగచాట్ల గురించి తర్కించుకుంటున్నాం అనుకుంటాను.

నేను వెంటనే 'ఛ' అన్నాను.

'మీరు మళ్లీ పెళ్లి చేసుకుంటారు. నాకు తెలుసుగా' అంది.

'అవేం మాటలు, శకూ—' అని మందలించాను.

'ఎందుకండీ. అనగానే జరిగినట్లు అలా ఉలిక్కిపడతారు? మాట వరసకు చెప్పండి.'

అప్పటికీ నేనేం సమాధానం చెప్పలేదు. శకుంతలే మళ్లీ అడిగింది; జవాబు చెబితేగాని వదలనని భీష్మించుకు కూర్చుంది. ఎంత బుజ్జగించినా వినలేదు.

'చేసుకోను శకూ. నామాట నమ్ము' అన్నాను— చివరకు.

'నిజంగా చేసుకోరా ? నా ముఖంలోకి చూచి చెప్పండి. నా చేతిలో చేయి వేసి చెప్పండి.'

చేతిలో చేయివేసి ప్రమాణంచేసి చెప్పాను చేసుకోనని. శకుంతల అప్పుడు నన్ను తన హృదయానికి గాఢంగా హత్తుకోవడం నాకింకా జ్ఞాపకం వుంది. నా జవాబుకు ఆమె సంతోషించింది అనుకున్నాను... రంగారావ్ యిదీ జరిగిన సమాచారం.

తరువాత రెండేళ్లలోనూ యీ ప్రస్తావవే రాలేదు.

శకుంతల చనిపోయింతర్వాత నేను ఆమెను గురించే ఆలోచించుకుంటూ వుండగా ... మూడుసంవత్సరాల కాపురంలోను ఒక్కొక్క రోజే మా చర్యలు నెమరుకు తెచ్చుకుంటూ వుండగా యీ సంఘటన నాకు గుర్తు వచ్చింది.

'ఆ మాటలు నిజమయినాయని బాధ కలిగింది. కేవలం శకుంతల అనాలోచితంగా అన్నమాటలు నిజం అయినాయి. నాకీసంగతి తల్చుకుంటే మరింత దుఃఖం వస్తూంది. కాని యేమంటూశకుంతలకు మాట యిచ్చానో అది దాటగూడదని తీర్మానం చేసుకున్నాను. నేనాకసంగతి ఆలోచించలేదనుకోకు. శకుంతల చివరి ఘడియలలో నేనామెదగ్గర వుండడం తటస్థించినట్లయితే ఆమె తప్పకుండా నాచేత 'మళ్లీ పెళ్లి చేసుకుతీరుతాను' అని ప్రమాణం చేయించుకు వుండేది. కాని అలా తటస్థపడలేదు. ఆమె చివరిఘడియలు ఆమెకుకూడా తెలియకుండా గడిచిపోయాయి. కాని యీ మాటలతో సరిపెట్టుకుని నెవకెప్పుడో యాదృచ్ఛికంగా ఆమెకు యిచ్చిన ప్రమాణం త్రోసిరాజని మళ్లీ పెళ్లి చేసుకోగల మనస్థైర్యం నాకు లేదు. ఏంచేయను?

ఇదంతా నీకు విడ్డూరం అనిపిస్తుంది. కాని యేం చేయను? మూడు సంవత్సరాలు నా సహధర్మచారిణిగా మెలిగిన శకుంతలకు యిచ్చిన ప్రమాణం లక్ష్యపెట్టకుండా వుండడం నా వల్లకాదు. అందుకే నేనిట్లా ఒంటరిగా జీవితం గడపదలుచుకున్నాను. నాకు యిందుకు కావలసిన సహనం, ధైర్యం కలగాలని నీవు కూడా కోరుకో.

ఇంతకంటే యింకేం చెప్పను? నా జీవిత రహస్యం నీకు చెప్పేశాను. దీనిని యింకెవరికీ చెప్పవద్దని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదుగా! నాకోసం విచారపడకు. ఎప్పుడో వీలయినప్పుడు కలుసుకుందాం. మీ లలితను, సీతను అడిగానని చెప్పు."

## సీరియల్

# ఇంద్రసింహాసనం

## సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

నహుషుడు మునులమాట లెక్కచెయ్యలేదు.

"నేను ఇంద్రుణ్ణి, నా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తాను" అన్నాడు. నహుషుడు మునులను వ్యతిరేకించటం దీనితోనే ప్రారంభమయింది. మునుల మనసులో అసహనమూ ప్రారంభమయింది.

నందనవనాలూ, ఆకాశగంగా, అమృత పానాలూ, మణిమయ హర్మ్యాలూ, ఇవేమి హేమకు ఆనందాన్ని కలిగించలేదు. ఆమె మనసు మయుడికోసమూ, తన సంతానం కోసమూ పరితపిస్తోంది.

"హేమా! దిగులుపడకు. మయుడు ఎలా వున్నాడో కనుక్కొని నీకు తెలియజేస్తాను" అంది ఇంద్రాణి

హేమ ఆశ్చర్యంగా "ఈ లోకం విడిచి పోకూడదని మీకు ఆంక్షలు విధించారు కదమ్మా!" అంది.

"ఆంక్షలు నాకు! కానీ, నా దేవకన్యలకు కాదు. ఈ ముగ్గురూ, ముల్లోకాలలో ఏ మారుమూల ఏం జరుగుతోన్నా నాకు చెప్ప గలరు."

హేమ విభ్రాంతితో చూసింది. ఇంద్రాణి అసాధారణ శక్తి సామర్థ్యాలకు మరోసారి చేతులు జోడించింది.

దేవకన్యలు మయుడి సమాచారం తెలుసుకొని వచ్చారు.

"అమ్మా! మయుడు హేమ వియోగాన్ని భరించలేకపోతున్నాడు. శిల్పమూ,సంసారమూ అన్నీ వదిలి తపస్సు చెయ్యబోతున్నాడు తన కుమార్తె మండోదరికి వివాహం చేసాక తపస్సుకు పోవాలని నిర్ణయించుకున్నాడు."

ఈమాటలువిని హేమ దుఃఖాన్ని గ్రహించు కోలేకపోయింది.

"తపస్సుకి ఎందుకు పోతున్నాడు? స్వర్గానికిరావాలనా? వద్దు! వద్దు! స్వర్గానికి రావద్దనిచెప్పండి. ఇక్కడివారంతా మహా యోగులు. మమకారాలూ, వ్యామోహాలూ ఏమీ వుండవు. ఎవరికోసమూ, ఎవరూ పరితపించరు. ఏ మమకారాలూ లేకుండానే క్రీడిస్తూ వుంటారు. నాకు స్వర్గంవద్దు–స్వర్గభోగాలూవద్దు. నాకోసం పరితపించే నా మయుడి మనసే కావాలి!"

హేమ దుఃఖం విచిత్రంగా ఇంద్రాణిలోని స్త్రీత్వాన్ని కలచివేసింది. ఇంద్రుడు ముల్లోకాలకూ అధిపతి అయినా, అతడి భార్యగా అత్యున్నత స్థానం పొందగలిగినా, హేమ మాట్లాడే మాటలలో భావాలేవీ ఆమె అనుభవంలోకి రాలేదు. శచీదేవిపట్ల ఎంత గౌరవమున్నా, ఇంద్రుడి మనసు ఎప్పటి కప్పుడు పక్కదారులు పడుతుండేది. ఇంద్రాణి జీవితమంతా ఇంద్రుణ్ణి శాపాల బారినుండి కాపాడటంతో, స్వర్గలోక గౌరవం నిలబెట్ట డంతో గడిచిపోయింది. ఇప్పుడయినా ఆమె ఏకైక ధ్యేయం, నహుషుణ్ణి ఇంద్రపదవినుంచి దింపి, తన భర్తను ఆ సింహాసనం మీద నిలపాలనే!

### 14

పదవి నుండి తొలగింపబడిన యముడు ఇంద్రాణి దర్శనానికి వచ్చాడు — ఇంద్రాణి అతడిని గౌరవంగా ఆహ్వానించి కుశల మడిగింది.

"అమ్మా! ఇంత దారుణం ఎక్కడైనా ఉందా? న్యాయ పీఠంమీద ఉన్న వ్యక్తిని న్యాయం అనుసరించిన నేరానికి పదవి నుండి తొలగిస్తారా? ఈ ఇంద్రుడు నన్ను..."

"నహుషుడు మిమ్మల్ని పదవి నుండి తొలగించినట్లు విన్నాను." గంభీరంగా అడ్డు తగిలింది ఇంద్రాణి. ఆ ఒక్క మాటతో యముడికి సర్వమూ అర్థమయిపోయింది. పొరపాటున కూడా నహుషుణ్ణి ఇంద్రు డనటం ఆమె సహించలేకపోతోంది

"అమ్మా! ఈ అన్యాయం అరికట్ట లేరా?" అన్నాడు యముడు.

"ఆడదాన్ని - నేనేం చెయ్యగలను ?"

"ఆడదాన్ని అని తేలికగా అంటున్నారా? పురుషులని చెప్పకోబడే ఈ దిక్పాలకులంతా మీ చుట్టూ ప్రదక్షిణాలు చేసేవారు కారా? మీరు తలచుకొంటే కానిదేముంది?"

"యమధర్మరాజా! ఏ లోకంలోనయినా

**జరిగినకథ – 6 :** వృషపర్వపురానికి చెందిన రాక్షసరాజు వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠ అందం, తెలివితేటలు, ధైర్య సాహసాలు కల రాకుమారి. ఆమె, మానవ రాకుమారుడు యయాతి ఇరువురూ ఒకరినివిడిచి ఒకరు వుండలేనంత గాఢంగా ప్రేమించు కొంటారు. యయాతిని కలుసుకొని తమ నగరంపై దేవతల దండయాత్ర జరిపించమని శర్మిష్ఠను వృషపర్వుడు ఆజ్ఞాపిస్తాడు. తమ అనుబంధానికీ, రాజకీయాలకూ తండ్రి ముడిపెట్టడం ఇష్టంలేకపోయినా యయాతిని కలుసుకోవచ్చుననేభావం ఆమెకు ఆనందం కలిగిస్తుంది. ఇంద్రుడు చేసిన ఘోరాలను సహించలేక సప్తఋషులు అతన్ని పదవీచ్యుతుని గావించి, ఆ స్థానంలో యయాతి తండ్రి నహుషుడ్ని నియమిస్తారు. అతన్ని ఎలాగయినా దింపేసి మళ్ళీ ఇంద్రుడ్ని ఆ స్థానంలో నిలబెట్టాలని ఇంద్రాణి శచీదేవి ఆలోచిస్తూం టుంది. ఆమెకు నారదుడు సహాయపడతాడు. అతడు నహుషుణ్ని రెచ్చగొట్టి అగ్ని, వాయు, వరుణ, నిర్పతులలో పరస్పర కలహాలూ, అధికార దాహమూ రగిలేటట్లు ప్రవర్తిస్తాడు. యయాతీ, శర్మిష్ఠలను ఒకటిగా చేస్తుంది ఇంద్రాణి. మహేంద్రుని ఆజ్ఞను ధిక్కరించాడనే నెపంతో జయంతుని యమలోకానికి పంపిస్తాడు నహుషుడు. తనకు అనుకూలుడైన వాడిని యముడి స్థానంలోఉంచి, తన కొడుకును నిర్దోషిగా నిర్ణయించేటట్లు చేస్తాడు నహుషుడు. దీనిని ముల్లోకాల ప్రజలందరూ ప్రతిఘటించ డంతో జయంతుణ్ణికూడా విడుదలచేయక తప్పలేదు. జయంతుడు భూలోకంలో విమానాల తయారీకి పూనుకొంటాడు. శత్రువర్గంతో చేతులు కలిపి, శుక్రాచార్యుల తపసు భంగం కాకుండా అడ్డుపడిందని ఇంద్రాణిని సభకు రప్పించి, విచారణ జరిపించి అపకీర్తి పాలవు తాడు నహుషుడు.

# ఇంద్రసింహాసనం

అన్యాయానికి లోనయినవాళ్ళే ఎదురుతిరగాలి, ఈ లోకంలో కేవలం అనుభవమే తప్ప కృషి లేదు. కర్మభూమి భూలోకమే! అత్యున్నత స్థాయి అందుకోవటానికయినా, అధఃపాతాళానికి కృంగిపోవటానికయినా భూలోకమే రంగభూమి. మీరు భూలోకానికి వెళ్ళండి. జరిగిన అన్యాయాన్ని అందరికీ చాటండి. అందరు నహుషుణ్ని గర్హించేలాగ చేయండి. జయంతుడు కూడా అక్కడే వున్నాడు. నహుషుడికి జ్ఞాతులయిన రాజకుటుంబాలు అతడిని గౌరవిస్తున్నాయి."

యముడికి తన కర్తవ్యం అర్థమయిపోయింది. భూలోకానికి వచ్చాడు. నహుషుడికి జ్ఞాతులయిన రాజకుటుంబాలు జయంతుడితో మంతనాలు జరుపుతున్నాయి. యముడిరాక, అందరికీ ఎంతో ఆనందం కలిగించింది. నహుషుడు తల్లిని నాడు సభకు రావించి విచారణ జరిపించాడని తెలుసుకొన్నప్పటినుంచీ, మండిపోతున్నాడు జయంతుడు. ఇప్పుడు యముడి రాక అతడికి మరింత బలం కలిగించింది. న్యాయ నిర్ణేతగా యముడికి ముల్లోకవాసుల ప్రవృత్తులూ తెలుసు.

"భూలోకవాసులు సహజంగా ఏ విషయం లోనూ కలిగించుకోరు. అందులో సామాన్యులు మరీ, తమ రాజ్యంలో ఏం జరుగుతోందో కూడా పట్టించుకోరు. కానీ, ఒక్కసారి వాళ్ళని ప్రబోధించి వదిలితే, ఇక ఆ ఆవేశానికి హద్దులుండవు" అన్నాడు జయంతుడు ఉత్సాహంగా.

"నేను వెంటనే పరిసర రాజ్యాలలోని ప్రజల నందరినీ సమావేశపరుస్తాను. వారు భూలోకమంతా పర్యటించి నహుషుడికి వ్యతిరేకంగా ప్రజల మనసులు మళ్ళిస్తారు" అన్నాడు.


జయంతుడు ఆహ్వానించగానే ప్రజా సమూహం తండోపతండాలుగా వచ్చింది. ఇంద్రకుమారుడిగా ప్రజల మనసులలో అతడి పట్ల ఆ గౌరవం వుంది. జయంతుడు అందగాడు, యువకుడు, చక్కని మాటకారి.

"ఇంద్ర పదవిలో ఎవరున్నారన్నది మనకు అక్కర్లేదు. కానీ, ఆ పదవిలో ఉన్నవాళ్ళు ముల్లోకాలనూ నిష్పక్షికంగా పాలిస్తున్నారా, లేదా, లోకకళ్యాణంకోసం పాటుపడుతున్నారా లేదా, అని ఆలోచించటానికీ, ప్రశ్నించటానికీ అన్ని లోకాలలోనూ అందరికీ అధికారం ఉంది.

న్యాయ నిర్వహణలో సమవర్తిగా పేరుపొందిన యమధర్మరాజును పదవినుండి తొలగించటం, తనకు కావలసిన వ్యక్తిని యముడిగా వేసుకోవటం, ఎవరూ క్షమించలేని నేరం. అంతకంటే దారుణం శచీదేవిని అతి సాధారణ స్త్రీలాగా సభకు పిలిపించి విచారించటం!

ఈ అన్యాయం అరికట్టాలి! నహుషుణ్ణి ఇంద్రసింహాసనం మీదనుంచి దించెయ్యాలి'' అని ఉపన్యసించాడు. అతడి మాటలు విటోచే, ఇంద్ర పక్షపాతు లందరిలోనూ ఉద్రేకం చెలరేగించి అందరూ బారులు తీరి నినాదాలు చేసుకుంటూ గుంపులుగా రాచబాటమీద సాగిపోసాగారు. ప్రతి రాజ్యంలోనూ మరి కొందరు ఆ గుంపులో చేరసాగారు. జయంతుడు, యముడు ఆశించినట్లే సామాన్యజనులలో నహుషుడిపట్ల కోపం, అసహ్యం, ఎక్కువకాసాగాయి. కొందరు పండితులు మాత్రం ''వెనుకటి ఇంద్రుడు మాత్రం చేసిందేమిటి? లోక కల్యాణం గురించి పట్టించుకొన్న వారెవరు? అప్సరసల నాట్యాలుచూసి ఆనందిస్తూ తన గురువు బృహస్పతిని గౌరవించటం కూడా మరచిపోయాడు. ఎవరు తపస్సు చేస్తున్నా, ఇతనికి బెంగే! మొత్తం స్వర్గాన్నే నాశనంచేయాలని శరద్వంతుడు సాయుధ తపసు చేస్తోంటే అతడిని లొంగదీసుకోమని జానపదిని పంపాడు. తొంభైతొమ్మిదిఅశ్వమేధయాగాలు చేస్తున్నంతవరకూ పట్టించుకోడు. నూరవ అశ్వమేధయాగం చేస్తుంటేమాత్రం అశ్వాన్ని దొంగిలించేస్తాడు. ''హరిహయుడు'' అని బిరుదుకూడా సంపాయించుకొన్నాడు. ''అందితే సిగ-అందకపోతే కాళ్ళు కుమారస్వామిని ఏమిచెయ్యలేక బతిమాలుకొని తనకు సేనాధిపతిగా చేసుకున్నాడు. ఎంత పయత్నించినా మరుత్తులను చంపలేక తనకు మిత్రులుగా చేసుకుని పదవులిచ్చేసాడు. అగ్నినీ, వాయువునీ అవసరం వచ్చినపుడు చక్కగా ఉపయోగించుకొంటాడు. లేనపుడు అల్లంతదూరన నిలుపుతాడు. ఈ మహామ భావుడిబండారం తెలియనిదెవరికి?'' అని చిరాకుపడ్డారు మరికొందరు పండితులు. ''ఇంద్రుడిలో బలహీనతలు లేవనికాదు — పదవికోసం పాకులాటలేనిదెవరికి? దానికోసం చేయరానిపనులు చేయనిదెవరు? వెనుకటి ఇంద్రుడిలో ఎన్ని బలహీనతలున్నా కొన్ని దివ్యలక్షణాలున్నాయి. త్రైలోక్యాధిపతికి ఉండవలసిన సామర్థ్యముంది. ఈ నహుషుడు మూర్ఖుడు. అసమర్థుడు. ఇతడి పాలనలో లోకాలన్నీ చింకి చాటల్లా తయారవుతాయి. దుష్టశక్తులు చెలరేగుతాయి. విషయలాలస విజృంభిస్తుంది. నహుషుడు ఇంద్రపదవి నుండి తొలగిపోవలసిందే!'' అన్నారు. చదువుకొన్న పండితులలో ఇలా భిన్నాభిప్రాయాలూ, వాదోపవాదాలూ ఉన్నా, భూలోక కుబేరుల తాకిడికి తట్టుకోలేని సామాన్య జనంమాత్రం ''మా అమ్మేరావాలి! అమ్మే కాపాడాలి!'' అని ఏక కంఠంతో నినాదాలు చేసారు. తమను కాపాడే చల్లని తల్లికి కొడుకుగా జయంతుడికి జేజేలు పలికారు. అతడిని తమ నాయకుడిగా కీర్తించారు. అతడేది అజ్ఞాపించినా, శిరసావహించారు.


''జయంతా! చూస్తున్నావుగా! ఈ ప్రజలంతా నిన్ను తమ నాయకుడిగా భావిస్తున్నారు. నీ నాయకత్వం నిలుపుకోవాలి!'' అని హెచ్చరించాడు నారదుడు.



## 15

యయాతి తన విమానంలో స్వర్గమంతా గాలిస్తున్నాడు. శర్మిష్ఠ స్వర్గంలోనేఎక్కడో బంధింబడి వుండవచ్చునని అతని నమ్మకం. ఎలాగైనా శర్మిష్ఠ జాడ తెలుసుకోగలిగితే, ఆమె కోసం ఎలాంటి పరిస్థితులనయినా, ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నాడతడు. అలా విమానంలో తిరుగుతోంటే, ఒక పొదరింటో ప్రణయకలాపాలు జరుపు

(63 వ పేజీ చూడండి)



# కుర్రవేధనా

చాగంటి శంకర్

మీద ఓ కాకిలా వాడూను!! పేర్రాసి చీటీ యిచ్చి పంపేను వాణ్ణి రెండో నిముషంలో బయటికొచ్చి నన్నాహ్వానిస్తున్నట్లు గదిలోకి చెయ్యి చూపుతూ నిల్చున్నాడు వాడు. నే లోపలికెళ్లేసరికి పెద్దనాన్న స్ప్రింగుచైర్‌లో గుండ్రంగా తిరుగుతూ కూర్చుని ఉన్నాడు, హైర్ కటింగ్ సెలూన్ కుర్చీని జ్ఞప్తికి తెస్తూ! "ఏరా—" అన్నాడు పెద్దనాన్న నన్ను చూసి నేను నవ్వేను. "కూర్చో—" కుర్చీ చూపించేడు పొడుగ్గా టేబిలు, ఆ టేబిలుకి సరిపడా గ్లాసుషీటు, ఆ గ్లాసు కింద ఏవో కాగితాలూ ఉన్నాయి. నాలుగు రకాల రంగుల్లో నాలుగు ప్రియదర్శిని ఫోనులు యవ్వనంలో ఉన్న అమ్మాయిల్లా మెరిసిపోతూ, డయల్లలోంచి కళ్ళు కొడుతున్నాయి! పెదనాన్నని నే చూసి చాలా ఏళ్ళే అయింది ఆయనలో ఆ ఏళ్లంత మార్పూ వచ్చింది. ఇదివరకు లేంది, యిప్పుడాయన దేశనాయకుడి యూనిఫారమ్‌లో ఉన్నాడు! ఆ బట్టల్లోంచి ఖరీదూ, దర్పమూ కాంతి కిరణాల్లా ప్రతిబింబిస్తూ నా కళ్ళల్లోకి కొడుతున్నాయి! అప్పుడు పీక్కుపోయి ఉండే మొహం యిప్పుడు గంభీరంగా కనిపిస్తోంది. అప్పుడు డొక్కుపోయి ఉంటే ఆయన బుగ్గలు యిప్పుడు గిల్లితే రక్తం చిందుతాయా అన్నట్లు, ఎర్రగా ఉబ్బి ఉన్నాయి. ఆ కళ్ళలో కళ, మాటలో బరువు కనిపిస్తున్నాయి.

"ఏమిటి సంగతులు? నాన్నెలా ఉన్నాడు? అమ్మ బావుందా?" అన్నాడు పెద్దనాన్న.

"బాగానే ఉన్నారు. నాన్నే మిమ్మల్ని కలవమని పంపేరు. ఉద్యోగానికి అప్లై చేసేను—" అని ఆపేను నేను.

"ఏందులో ?"

"అదే మొన్న యిరవయ్యో తారీఖు విడ్వర్టైయిజ్‌మెంటు, మీ దాంట్లోనే" అన్నా.

"ఓహో, అదా—" అని ఫిల్టరు సిగరెట్టు ముట్టించేడు పెద్దనాన్న. పెద్ద సిగరెట్టుని పెద్దనాన్న కాల్చడం చూడ్డం నాకిదే మొదటిసారి! బీడీలనుకుంటాను, యిదివరకాయన కాల్చేవాడు! కుర్చీలోంచి ముందుకు వంగి బజ్జరు నొక్కేడాయన, ఆ వంగడంలో ఆయనకి లేని ఖరీదుని నాకు చూపెట్టాలని ప్రయత్నిస్తూ! "టంగ్, టంగ్; టంగ్, టంగ్" అని తియ్యగా చిలకలా పలికింది బజ్జరు. బోయ్‌కి రెండుకాఫీలు ఆర్డరిచ్చేడు.

ముందుగా మా పెద్దనాన్న తాలూకా వాడు పెద్దవాడయ్యేడు. వెంటనే మా పెద్దనాన్నా పెద్దవాడయ్యేడు! మా పెద్దనాన్న నాకు 'పెద్ద'నాన్న ఎలా అయ్యేడో సరిగ్గా నాకిప్పటికీ తెలీదు.

మా వంశవృక్షం చివర్లలో ఊసూసులాడుతూ, ఎండిపోయున్న కొమ్మముక్కలాంటివాడు మా పెద్దనాన్న! అలా అయినా, యిప్పుడు మాత్రం నాకాయన "దేవుడు నాన్న!!" 'గాడ్ ఫాదర్.'

విడ్వర్టైయిజ్‌మెంటు వచ్చిందగ్గర్నుంచి మా నాన్న నన్నింట్లో నిలవనియ్యలేదు. పెద్దనాన్నని నాకుగా నేను కలవాలని ఒకటే పోరు! ప్రయాణమంటే ఓ పట్నాన కదలాలనుండదు నాకు. పెద్దనాన్న కోసం కట్టక తప్పింది కాదు! పెద్దనాన్న ఆఫీసూ, ఆఫీసులో ఆయన స్పెషలు రూమూ కనుక్కున్నాను. ఆయన రూము ముందు ఆయన పేరు అందంగా పైంటు చెయ్యబడి ఉంది. ఆ రూము ముందు ఓ స్టూలూ, ఆ స్టూలు


ప్రశాంతమైన ఉదయం
ఇది క్యాంపా సమయం
అది ఎంతో మధురం
Campa
Campa
Campa Cola
క్యాంపా
లెమన్ ఆరెంజ్ కోలా
ఉరవళ్లు త్రొక్కే ఉల్లాసపానీయం క్యాంపా
KIRON/C/81/2

# కుర్ర వెధవా!

కుర్చీలోకి వాలి, ''చూడు,మనబంధువులు, మన జాతివాళ్ళు, మన మతంవాళ్ళు అని ఇలా అభిమానాలు పెంచుకొని అన్యాయం చేస్తే దేశం ఏమైపోతుంది? కష్టపడి కృషిచేసి వృద్ధిలోకి రావాలి. నీ కోసమని చెప్పి ఓ పేదవాణ్ని, ఓ తెలివైన వాణ్ని కాదని మోసం చెయ్యడం ధర్మం కాదు. బుద్ధిగా చదువు. తప్పక సెలక్టవుతావు--'' అన్నాడు సిగరెట్టు ముక్కని ఏష్‌ట్రేలో నలుపుతూ. ఆరుతూన్న సిగరెట్టులోంచి దట్టమైన పొగతోపాటు, అసహ్యమైన వాసనా వచ్చింది. తను చెందిన పార్టీ లక్ష్యాల్ని పెద్దనాన్న సరిగ్గా ఆకళింపు చేసుకున్నాడు. నిజమే, ఆ పార్టీకి జాతి మత భేదాలు లేవు. మానవ జాతి సౌభ్రాతృత్వమే దాని ధ్యేయం! నాకు మాత్రం ఆ మాటలు జీర్ణం కాలేదు. ఆయనమీద ఎక్కడలేనంత కోపమూ వచ్చింది. అది నా మౌనంలో, ముఖ గాంభీర్యంలో ఆయనకి వ్యక్తమూ అయింది. ఆయన్ని చాలా చాలా అందామనుకున్నా, ఏమీ అనలేకపోయేను.

''నీ సాయం లేకుండానే జాబు సంపాదిస్తా. ఇంతకీ, నీకు బాగా తెలుసు, జాబు లేక పోయినా నాకేం ఫరవాలేదు! భూమీ, పుట్రా బోలెడున్నాయి--'' అని మాత్రం అన్నాను. బోయ్ ట్రేతో కాఫీలు పట్టుకొచ్చేడు.

''ఊరంత ఊసువాసంరా నీకు, కాఫీ త్రాగు--'' అని అన్నాడు, మందహాసంతో మాటల్ని జోడిస్తూ.

''నో థేంక్స్. మళ్ళీ కలుస్తా--'' అని బయటికి జోరుగా వచ్చేసేను. సినిమాలు చూద్దామనుకున్నా. పెద్దనాన్న ఇంట్లో ఉందామనుకున్నా. సిటీ తిరుగుదామనుకున్నా. ఏదీ చెయ్యక, టైమింగ్ వెంటనే కనుక్కొని ట్రైనెక్కేసేను. నేను సింహాచలం వచ్చేసరికి రాత్రి పదకొండు దాటింది. నాన్న మడత కుర్చీలో కూర్చుని చుట్ట కాలుస్తున్నారు. ''ఏరా, అప్పుడే వచ్చేసేవు? వెళ్ళిన పనైందా?'' నన్ను చూడగానే అడిగేరు నాన్న.

''ఆం అయింది! దేశభక్తి పాఠాలు వినొచ్చేను. నువ్వు చెయ్యకపోయినా ఉద్యోగం నేను సంపాదించగలనని ఛాలెంజ్ చేసి మరీ వచ్చేను. పరీక్ష బాగా రాస్తే ఆయన చేసే దేమిటి బోడి!!'' అన్నా.

''కుర్రవెధవా--లౌక్యం తెలీదురా నీకు, అసలేమన్నాడు?''

''ఏమన్నాడు? జాతి మత వర్ణ భేదాలు తప్పన్నాడు. అన్యాయానికీ, బంధుప్రీతికీ ఆయన గదిలో జాగా లేదన్నాడు--''


''దానికి నీకు ఒళ్ళు మండిపోయి నోటి కొచ్చింది మాట్లాడి వచ్చేసేవు, అంతేనా?''

''అవును. నాకే కాదు, ఆ టైములో నీకైనా ఒళ్ళు మండుతుంది--''

''ఎప్పుడొచ్చేవురా, పెరుగూ, అన్నం తిందువుగాని రా--'' అంటూ అమ్మ వచ్చి మా సంభాషణని ఆపింది.

ఆ ఉద్యోగానికి వెళ్ళమన్నది నాన్నే అయినా, మొదట్లో దానిమీద నాకంత మోజు లేక పోయినా ఇప్పుడు మాత్రం నాలో పట్టుదల పెరిగిపోయింది. ఎలాగైనా దాన్ని సంపాదించాలి. చేసినా, చెయ్యకపోయినా దాన్ని తెచ్చుకున్నానని మాత్రం అనిపించుకోవాలి! అందుకే, ఆవేళనుంచి ఇల్లు దాటక చదువు ప్రారంభించేను. పాత పేపర్లు, పుస్తకాలు అన్నీ కొని కృషి చేసేను. పరీక్ష రాసేను. రాసిన నెలా పదిహేనురోజులకి ఇంటర్వ్యూ వచ్చింది. నాన్నవైపు గర్వంగా చూస్తూ ఇంటర్వ్యూకి వెళ్ళేను. ఇంటర్వ్యూలో పెద్దనాన్న కూడా కూర్చుని ఉన్నాడు. ఆయన్నో పరాయివాడిలా చూస్తూ నాకు తోచింది నేను చెప్పేను. ఆయన మాత్రం నన్నే ప్రశ్నా వెయ్యలేదు. ఏ మొహం పెట్టుకు వేస్తాడు?? బయటికి నే నడుస్తూంటే బోయ్ ఓ చీటీ తెచ్చిచ్చేడు. దాంట్లో తనని కలవమని, ఎక్కడ కలవడమో ఎడ్రసు రాసి ఉంది. ఆలోచించేను. రాకపోతే పోనీ, నేను కలవను! లౌక్యం కాదు కావలసింది, మెరిట్; మెరిట్‌కావాలి! కలవలేదు కూడా! ఈ విషయాన్ని నాన్నకి చెప్పలేదు కూడా! మరో రెండు నెలల్లో ద్రోణాచలానికి పోస్టింగు వచ్చింది. నా పంతం నెరవేరింది. సింహాచలం నుంచి ద్రోణాచలానికి వెళ్ళడమని నాకు బాధేసింది. రాయలసీమకి పోవాలి! దూరమన్న బాధని, నా కృషితో ఉద్యోగం సంపాదించేనన్న ఆనందం తరిమికొట్టేసింది. అమ్మకి మాత్రం బెంగపట్టుకుంది. ''వీడేదో అన్నాడని కక్ష కొద్దీ దూరాభారానికి వేసేడు మీ అన్నగారు'' అని నాన్నని దెప్పింది అమ్మ. నన్ను వెళ్ళొద్దనీ చెప్పింది. నాన్న మాత్రం 'ఉద్యోగం పురుష లక్షణం' అన్నారు. ''ఇటు పక్క ఖాళీల్లేవేమో! కక్ష కొద్దీ వాడలా చెయ్యడు!'' అని అమ్మకి సర్దిచెప్పేరు. ద్రోణాచలానికి వెళ్తూ అన్నాను ''దీనికి నువ్వే మంటావు నాన్నా??'' అని గొప్పగా. ''కుర్ర వెధవా--అదృష్టం నీ పక్కనుంది--బుద్ధిగా ఉద్యోగం చేసుకో--'' అన్నారు నాన్న.

ద్రోణాచలంలో నాతోపాటూ మరో ఇద్దరు అదే రోజున జాయినయ్యేరు. ముగ్గురమూ మాటా, మాటా మాట్లాడుకొని ఒకే రూము తీసుకున్నాము. ఏ అచలం మీదైనా అద్దె మాత్రం ఎక్కువే! చిన్నరూము--నూట యిరవై రూపాయలు! ద్రోణాచలంలోని కొండ, ఆ కొండమీద ఓ కోవెల, ఓ చర్చి, ఓ మసీదు బాగున్నాయి. సింహాచలంలోని మా కొండని గుర్తుకు తెస్తూ ఉంటుంది



ఈ కొండ! రెండు రైల్వే దారులు. ఒకటి కర్నూలుది. రెండోది గుంటూరుది. ఓవర్ బ్రిడ్జిలేక ఎప్పుడూ 'గేటు' పడిపోతూ ట్రాఫిక్కుని ఆపేస్తూ ఉంటుంది ఊళ్లోని రైల్వే క్రాసింగు! నా కొలీగ్సులో ఒకతను సర్కారువాడు, మరొకతను తెలంగాణా వాడూను! వాళ్లిద్దరూ పెద్దనాన్నని తిట్టని తిట్టులేదు! చెరొక అయిదువేలూ పోసి సంపాదించేరుట ఉద్యోగం! ఒకే గదిలో ఉండడం వల్ల ఆ మాట వాళ్ల నోటంట అనుకోకుండా ఓ రాత్రి వచ్చేసింది. నేను మాత్రం వాళ్లకి చెప్పలేదు — ఆయన నా "పెద్ద"నాన్నని!! వాళ్లముందు నాకెంతో గర్వంగా ఉండేది! రోజూ దాన్ని వాళ్లమీద చూపిస్తూనే ఉన్నాను నేను. డబ్బూ ఇవ్వలేదు, రికమెండేషనూ లేదు! అయినా ఉద్యోగం కృషితో సంపాదించేన్నేను! పెద్దనాన్న దేశభక్తికి ఉదాహరణగా నేనే మిగిలేను మరి! నా తెలివితేటలమీద నమ్మకముండే అలా మాట్లాడేడు పెద్దనాన్న!

నిజం చెప్పొద్దూ, ఒక్కరోజూ నాకు ఇక్కడ ఊసుపోవడం లేదు. భాష తెలుగే అయినా అందులో తేడా. ఇక తిండికూడా అంతే. మొదటి నెల జీతం తీసుకునే లోపలే నాకు "రక్త బేదులు" పట్టుకున్నాయి. డొక్క నింపుకుందుకు "లెక్కలు" సంపాదించాలి, కాదనను! కాని కష్టాలనిలా "ఎత్తుకు" రావలసొస్తుందని నే నిదివరకెప్పుడూ అనుకోలేదు. "ఆఫీసు కెళ్తుండావా అన్నా?" అని ఆప్యాయంగా పలకరించే వారున్నా, నా మనసెప్పుడూ ఇంటిమీదే ఉండేది. నాన్నకోరోజు ఆవేశంగా ఉత్తరం రాసేను — "పొలాలు గట్రా మనకున్నాయి కదా, వాటిల్ని చూసుకుంటూ నేనింటి పట్టునే పడుంటా, ఉద్యోగం వదిలి వచ్చేసీదా?" అని. నాన్నకి భయమేసిందల్లే ఉంది, వెంటనే రిప్లై వచ్చింది. కాని దాన్ని చదవేక నాకు ఒళ్లు మండిపోయింది. పెద్దనాన్న దగ్గరకెళ్లి ట్రాన్స్ఫరుకోసం అడగాలట!! "చూడు కుర్రవెధవా—పంతాలూ, పట్టింపులూ కావు, పనులు కావాలి. లౌక్యం తెలియాలి. బుద్ధిగా వెళ్లి అడుగు. తప్పకచేస్తాడు. నీ కంత మొహమాటమైతే, నీలకంఠయ్యని హెడ్ క్లార్క్ ఉంటాడు. ఆఫీసుకెళ్ళి అతన్ని కలువు" — అని రాసేరు నాన్న. ఆవేళ ఆఫీసులో ఈ విషయమై ఆలోచిస్తూ కూర్చున్నా. ఆఫీసులో మరో వార్త కూడా గుప్పుమంది. పెద్దనాన్న కుర్చీ కదిలిపోతోందనీ, ఇంకెవరో దాన్ని ఆక్రమించుకోబోతున్నారనీ చెపుతూ, ఆయన నిష్క్రమణ విషయమై అందరూ ఆనందించేరు! ఎలాగూ పోతున్నాడు కాబట్టి పోతూ, పోతూ నాకీ పని చేసిపోతే నాకు ఉపయోగంగా ఉంటుంది. అందుకే ఆయన కోసం మళ్లీ ప్రయాణం కట్టడానికి నిశ్చయించుకొని బయల్దేరాను.

ముందుగా నీలకంఠయ్యగారి కోసం వెళ్లేను. ఆయన్ని కనుక్కొని నమస్కారం చేస్తూ, "నేను, సోమశేఖరరావుగారి అబ్బాయిని; మాది సింహాచలం —" అన్నా.

"జౌనా? అబ్ ద్రోణాచలమ్‌మే??" అన్నాడాయన.

## ముందడుగు ...

వతికిలబడితే —
చేయి నిచ్చేవాడు లేవట్లే,
సాహసిస్తే —
ఆపేవాడూ లేడు.
మిత్రమా! ముందు కదుగిడు.
మంచు విచ్చుకుంటుంది.
జన మధ్యంలో
బద్దు దూసుకుపోలేవా!
ముందరి జనమున్నారని నిలిపేస్తే
బండి ప్రయాణం సాగుతుందా?
ముందడుగు వేస్తే —
ఆటంక కంటకాలు
అవే తప్పుకుంటాయి.

— కాణిపాకం లింగన్న

"అవును, మీకెలా తెలుసు?"

"నాకు గురుతు లేకపోడమేంటి? మీ బాపు నన్ను కలిసిండుగా? మీ పెదనాన్న గారిప్పుడు లేరుగా —"

"ఏం? ఎక్కడికి వేసేరు?"

"ఏడకీ ఎయ్యలేదు. ఊపర్ బదల్ గయాతో సబ్‌కుచ్ బదల్ హో జాతా — (పైన మార్పు వస్తే, అంతా మారిపోతుంది)" అని ఫేను వైపుకి చేతులు పెడుతూ అన్నాడాయన.

"బయటకి వస్తారా, మీతో మాట్లాడాలి?" అన్నా.

"చలో—" అని నాతోపాటు నడిచేడాయన.

"చా తాగుదాం" అని కఫేలోకి తీసుకెళ్లేడు. టీ తాగుతూ, "ట్రాన్స్‌ఫర్ హో క్యా? (ట్రాన్స్‌ఫర్ కావాలా?)" అనడిగేడు. నేను టీ నములుతూ నవ్వేను.

"ఏడకి?"

"ఏముంది, మా వైజాగ్‌కి —"

"వైజాగ్ హై తో జరా ముష్కిల్ హై భాయీ. (వైజాగయితే కొంచెం కష్టం బాబూ—) నయా బాసొచ్చిండు. పరేషానీ చేస్తుండు. రస్తాలోకి గిప్పుడు వస్తన్నడు. రాజమండ్రి అయితె అవుద్ది—'

"పోనీ రాజమండ్రీ అయినా ఫరవాలేదు చేసిపెట్టండి—"

"'దో' అవుద్ది."

నాకు అర్థమయింది.

"'దో' వే??"

"ఏం గట్లగంటున్నారు? పోష్టింగయిన ఏక్ మహీనాలోనె ట్రాన్స్‌ఫరంటె ముష్కిల్ గంద? మీ బాపు కంతా గురుతె. గప్పుడు పాంచ్ యిచ్చిండు గంద??"

"పాంచ్? మా ఫాదరా??"

"అలా పరేషానవుతావేటి? మీ బాపు చెప్పిండు గదా? కిరికిరీ లేకుండ ఖుద్ నేనే చేయించినా. మీ పెదనాన్న భాయీని కూడా ఇడిచిపెట్టిండు గాదు ... గదే నీతిలే భాయీ — కుర్సీలో బైటాయించినంత వరకే పైసా ... గిప్పుడు, కౌన్ దేతా?? గప్పుడు మీ బాపు మీ సైడుకి వేయించమనే అడిగిండు ... ఖాళీల్లేవు ... గట్లా గయి పోయింది ... గిప్పుడు బాసు మారిండు ... ఇస్కో భీ దేనా హై నా??" అన్నాడాయన. ఆ భాష కొంత నాకు అర్థం కాకపోయినా, భావం మాత్రం తెలిసింది. మా నాన్న నాతో చెప్పలేదన్న విషయం ఇతడి దగ్గరెందు కనడమని కొంచెం ఆలోచించి మానేసేను. నా కంతా ఓ ప్రహసనంలా తోచింది. ఆశ్చర్యం నుంచి తేరుకునేటప్పటికి కొంచెం సేపు పట్టింది. "కుర్రవెధవా—" అని మా నాన్న నన్ను అనడం గుర్తొచ్చింది. మా పెద్దనాన్న ఆవేళ నాకు చెప్పిన "ఉవాచ"లు, ఆయన సిగరెట్టుని ఏష్‌ట్రేలో నలిపి ఆర్పేయడం జ్ఞాపకం వచ్చేయి.

"దేడ్ (ఒకటిన్నర)కి చేసి పెట్టు నీలకంఠం భాయీ—" అని అతన్ని ఆ సంఖ్యకి దింపడానికి ప్రయత్నించేను.

"కుర్రవెధవని కాను నాన్నా, రాజమండ్రీ వచ్చేస్తున్నా చూడు!!" అనుకున్నాను. ★

## బైస్కోపు బాతాఖానీ

# పాత సినిమాలు చూడరబాబూ?

తెనుగువాడికి "సినిమా అంటే" వున్న పిచ్చి యింతా అంతా కాదు – కొందరు సమోసాలు తింటే మరికొందరు మిరపకాయ బజ్జీలే నములుతారు యింకొందరు ఆవకాయ, తతిమ్మా తెనుగువారు గోంగూరపచ్చడి యిట్లా రుచుల జాడ వేర్వేరుగాని, మనవాళ్ల తెనుగు సినిమా భాషాభిమానం యింతా అంతా కాదు – అందరూ యించుమించు అన్ని రకాల తెనుగు సినిమాల్ని చూస్తారు. కొన్ని రెండు మూడుసార్లు చూస్తారు. హిందీ "షోలే"లు యింగ్లీషు "బాండ్"లు మళయాళం "సెక్సు"లు అన్నీ ఆదరించే విశాల వక్షస్థలాలు తెనుగువాళ్లవి! [ఐనా కొన్నిచిత్రాల డబ్బాలు గల్లంతు...అదేచిత్రం.]

దేశం మొత్తంమీద పెద్ద రాష్ట్రం ఉత్తర ప్రదేశ్. అక్కడ జనం కిటకిట లాడిపోతూంటారు. కాని ఆ రాష్ట్రంలో దేశంలో ఐదో స్థానంలో నిలబడ్డ ఆంధ్రదేశంకన్నా చాలా తక్కువ సినిమా థియేటర్‌లున్నాయి. దేశం మొత్తంమీద కేవలం "ఆకారం" చేత "అస్సాం" తర్వాత అకరాది జాబితాలో రెండోది అయిన మన తెనుగు దేశం సినిమా థియేటర్‌ల సంఖ్యలో మాత్రం నెంబర్ వన్. పైగా యీ థియేటర్‌లలో బెజవాడ, గుడివాడ లాంటి జనప్రవాహాలుండే వూళ్లల్లో ఒక్కో థియేటర్ రోజుకి అయిదారు ఆటలు ఆడుతుంది. కనీసం రెండు, కొన్ని ఆదివారాలకి అమవాస్యకి పండుగలకి మూడేసి సినిమాలు కూడా ఆడతాయి చాలా సినిమాహాళ్లు. పూర్వం మన చిన్నప్పుడు – ఆదివారాలకి అమవాస్యలకి పండుగ దినాలలోను మ్యాటినీలాడబడుతున్న "స్లయిడ్"లు వేసే తెనుగు థియేటర్‌లు–క్రమేపీ సినిమాల విడుదలలు శనివారం మ్యాట్నీలతో మొదలెట్టడం ప్రారంభించాయి!

చిన్న పిసరు పోటీ పెరిగి – వారాంతపు రోజులు విడుదలలకి చాలక శుక్రవారం నాటికి వెనక్కి సినిమా విడుదలలు ఎచ్చాయి. రాను రాను సినిమాల గిరాకీ ఉత్పత్తి రెండూ తామరతంపర కావటంతో మ్యాట్నీలతోగాక ఉదయం ఆరు గంటల నుంచి తొమ్మిది గంటల కాలంలో ప్రారంభమయ్యే సుముహూర్తపు ఆటలతో, "పర్మనెంటు"గా మార్నింగ్ షోలతో సినిమాలు యిప్పుడు గురువారం నుంచే విడుదల కావటం ప్రారంభమైంది! – ఐదు కోట్లమంది జనాభా గల దేశంమీద, యితర దేశాల మార్కెట్ లేని స్థితిలో ఏడాదికి యెనభై, తొంభై సినిమాలు మార్కెట్‌లోకి దిగుతున్నాయి!

తెలుగు టాకీ స్వర్ణోత్సవాలు అంటున్నారు అక్కడక్కడా! అందుబాటుగా దొరికిన కొందరికి పూలదండలు వేసి చప్పట్లు కొడుతున్నారు. కాని తెనుగువాడి 'టేస్టు' అంటారే అది రాను రాను "వెండి పండుగ" నాటికీ "బంగారు పండుగ" నాటికీ మధ్య కాలంలో బాగా దిగజారిపోయింది – హీరోకి ఐదో ఆరో లక్షలు, "హీరోయిన్‌ల"కి అందులో మూడో వంతో, నాల్గో వంతో, డైరక్టర్‌కి అయిదు ఆరు లక్షలు (?!) పబ్లిసిటీకి ఒకటో రెండో లక్షలు యిట్లా యిరవై లక్షలదాకా ఖర్చు పెట్టి ప్రింట్లు చేతబట్టుకుని రంగుల హంగుల వైభవంగా సినిమాలు విడుదల చేస్తున్న యివాళ్టి తెనుగు సినిమా "ఖరీదు"గానే వుంటున్నదిగాని, ఏవిటో – ఎవడ్ని కదిపినా యీ "గాని..." అని చప్పరించటం మిగిలిపోయింది.

తెనుగు సినిమా స్వర్ణోత్సవాలకి వచ్చిన యీ తరుణంలో యీ "టేస్టు" మీద కొంత ఆలోచించ వలసిన అగత్యం వుంది. సినిమాలవాళ్లు ప్రేక్షక జనంమీద (సినిమాలవాళ్లు అంటే వెనకటికి వో డిస్ట్రిబ్యూటర్ ఫోన్ చేసి ఏం బాబూ! మేం అంత తీసిపోయామా? సినిమాలవాళ్లు అంటూ రాసి పడేశావు అన్నాడు మీ "పత్రికలవాళ్లంతా" అని మళ్లీ ఆయనే అన్నాడు – సరిపోయిందిగా "పత్రికలోళ్లు, సినిమాలోళ్లు" – "జనాలు" – యివి శిష్ట వ్యవహారిక పదాలన్న సంగతి ఆయన మాటల్లోనే వెల్లడైపోయింది కదా.)

జనాలు సినిమావాళ్ల టేస్ట్‌మీద ఆరోపణలు చేస్తుంటే–ఎవళ్లని ఏమీ అనలేని నిస్సహాయ స్థితిలో పత్రికలవాళ్లం – ఉంటే ఏం బాగుంటుంది చెప్పండి! "కోక" పాటలు 'కొంగు' పాటలు పోయి – "రైక" పాటలు, "లంగా" పాటలు రంయ్ రంయ్‌మని రేడియోల్లోనూ సినిమాల్లోను, కాలేజీ వరండాల్లోను మోత మోగిపోతున్నాయి. ఈ మహోధృత "ఉరవడి"లో "మార్నింగ్ షో"లు ధర్మమా అని – కొన్ని పాత సినిమాలు చూడగలుగుతున్నారు – ఆ డాళ్ళు, పిల్లలు, పొరుగూళ్లనుండి పనుమీద వొచ్చేవాళ్లు, నిరుద్యోగపు పతులూను. "సెక్సు" వేవ్ మీద అక్కడాలక్కడామహిళలు వాడిచేసి, థియేటర్ మానేజర్‌ల భరత పడుతున్నారు. దీంతో పాత సినిమాల మీదికి కొంత మంది "ఏక సభ్య" పంపిణీదారుల దృష్టి మళ్లింది. ఇదే యీ స్వర్ణోత్సవ సమయంలో జరిగిన ఒకానొక మేలు!

పాత "త్యాగయ్య" పాత "బాలనాగమ్మ" పాత "ఇల్లాలు" లాంటి కళాఖండాలు యీ తరం "జనం" "మనం" సినిమావాళ్లు కూడా చూసే ఛాన్సు ఒకటి దొరుకు తున్నది. తెనుగువాళ్లు ఒకప్పుడు సినిమాని వ్యాపారంగా గాక 'కళ'గా తపస్సుగా ఆరాధించి, సెల్యూలాయిడ్ మీద నలుపు తెలుపుల లోనే ఔగాక "ప్రాణప్రతిష్ట" చేసి పాత్రను పోషించారని – మాట, పాట, వేషం కూడా ఒక మరుపురాని మధురానుభూతిని కలిగించే విగా రూపొందించేవారని తెలియజెప్పే యీ పాత సినిమాలు చూడటం – వీటివల్ల నేర్చుకోవలసింది ముఖ్యంగా సాంకేతిక నైపుణ్యం మాట గాకపోయినా– సినిమాను తయారుచేసే "పోకడ"లో పాత్రను పోషించే తీరుని అవగాహన చేసుకోడం యీ తరం వాళ్లం చేయవచ్చును.

నాగయ్యగారు, గోవిందరాజులు, సి. ఎస్. ఆర్., లింగమూర్తి, హెచ్. ఎం. రెడ్డి, రామబ్రహ్మం, బి. యన్. రెడ్డి, కన్నాంబ, కాంచనమాల, ఋష్యేంద్రమణి, హేమలత, సముద్రాల, సదాశివబ్రహ్మం లాంటి ఇంకా ఎందరో మహానుభావులు అందరిని సంస్మరించి వాళ్లను "చూసి" యీ "టేస్టు"ను మార్చే సదవకాశంగా స్వర్ణోత్సవాలను వాడుకోవాలి – తెనుగు సినిమా "రాశి"లోనే గాక "వాసి"లో కూడా రాణించాలి – అందుకని పాత సినిమాలు కొన్నింటిని గవర్నమెంట్ టాక్సు మినహాయించి చూపించే ఏర్పాటు చేయొచ్చును – "సినిమా లైబ్రరీల"ను పెట్టి పాత త్యాగయ్య, దేవదాసు, వేమన, గృహలక్ష్మి, మాలపిల్ల, మల్లీశ్వరి, షావుకారు, పిచ్చిపుల్లయ్య లాంటి సినిమాలని ఫిలిం క్లబ్బుకి సప్లయి చెయ్యొచ్చును.

30 ఏండ్ల క్రితం మన తెనుగు సినిమా ఒక స్వర్ణ యుగాన్ని,అప్పటి తపో"ధను"ల కళాభినివేశం చేత,అనుభవించిందేమో అనిపిస్తూంటుంది ఆ పాత "బొమ్మ"లను చూస్తూంటే యివాళ! కాని లక్షలు లక్షలు పోసి యిరుక్కుపోయిన యీ రంగుల హంగుల అట్టహాసంనుంచి మన సినిమా బైటపడ్డం ఎట్లా? – వేచిచూద్దాం '81లో తెనుగువాడి 'టేస్టు' మారొచ్చును. 'దుర్మతి' వెళ్లి 'దుందుభి' వచ్చేనాటికి తెనుగువాడు "విజయ దుందుభి" మ్రోగించి బెంగాలీ వాడిమీద గెలుపు సాధించాలని ఆశించడం...

[ వీరాజీ ]

'రామలక్ష్మణులు'లో జయసుధ, కృష్ణంరాజు




RAJKAMAL రాజ్‌కమల్ RAJKAMAL రాజ్‌కమల్ RAJKAMAL రాజ్‌కమల్ RAJKAMAL రాజ్‌కమల్
సుందరాంగుల
సుందరస్వప్నాలకు
సౌందర్యరూపకల్పన _
రాజ్‌కమల్
చీరలు
అన్ని ముఖ్యషోరూంలలో లభించును·
మాన్యుఫాక్చరర్స్
శ్రీ సీతారాం డైయింగ్
& ప్రింటింగ్ మిల్స్
ప్రై లిమిటెడ్. బొంబాయి. 2.
SHREE SITARAM TEXTILES
BOMBAY 2
International's
MARKET QUEEN

Breeze

సీరియల్

# రాగబంధాలు

## వేమకోటి సీతారామ శాస్త్రి

(గత సంచిక తరువాయి)

**ఒ**కనాడు అసురసంధ్యవేళ శివకుమార్ అందమైన ఇంటి ముందు ఆటో ఆగింది. అందులో నుండి చేతిలో నాలుగైదు ఫైల్సుతో దిగింది మెరుపు తీగలా నీరజ. ఆ రోజు మధ్యాహ్నం ఫ్లైటులో దిగాడు, శివకుమార్ బొంబాయి నుండి. ఒంట్లో కొంచెం నలతగా వుంటే నీరజకు ఫోన్‌చేసి అర్జంటు ఫైల్సు వివరాలు చెప్పి, టైపుచేసి ఇంటికి తీసుకు రమ్మన్నాడు నీరజను. వాస్తవానికి ఆ ఫైల్సు ఆఫీసు ప్యూను ద్వారా పంపించవలసినవి కావు. అందువలన నీరజ తీసుకువస్తానని చెప్పింది. తర్వాత రెండుసార్లు మళ్లా ఫోన్ చేసాడు. ఆ ఫైల్సు వివరాలు తయారయ్యేసరికి సాయంకాలం ఐదు దాటిపోయింది. మళ్లా ఫోన్ చేసాడు శివకుమార్, అర్జంటుగా ఆ వివరాలు ఎయిర్ మెయిల్‌లో వెళ్లిపోవాలని.

నీరజ బయల్దేరబోతూ, రాంబాబు సీటు వంక చూసింది. మధ్యాహ్నం అనగా రంగనాధన్‌గారి గదిలోకి వెళ్లిన రాంబాబు ఇంకా బయటకురాలేదు. కొద్దిరోజుల్లో డైరెక్టర్ల మీటింగు వుంది. వాటిని తయారుచేస్తున్నారు. రాంబాబు టేబిలుమీద, చిన్న కాగితంపై తనెక్కడికి వెళ్తున్నదీ రాసి, ఇంటి దగ్గర కలుసుకుందామని రాసి తొందరగా ఆటో ఎక్కింది.

కాలింగ్ బెల్ నొక్కగానే శివకుమార్ వచ్చి తలుపు తీశాడు. అప్పుడే స్నానం చేసి, గళ్లలుంగీ, తెల్లని లక్నో కళ్లీలాల్చీ తొడుక్కున్నాడు. గదంతా మత్తయిన పరిమళంతో వ్యాపించే ఫారిన్ సెంటు స్ప్రే చేసుకున్నాడు.

నీరజ శివకుమార్‌వేపు చూసింది. బొంబాయి వెళ్లి కొంచెం లావెక్కాడు. కొంచెం ఆలోచనా గ్రస్తంగా వున్నట్లు కన్పించాడు.

"రండి! రండి. మీ కోసమే ఎదురు చూస్తున్నాను" అన్నాడు శివకుమార్ ఆప్యాయంగా.

నీరజ చిరునవ్వు నవ్వింది.

"ఈ సారి బొంబాయి వెళ్లి చాలారోజులు మకాం వేశారే."

"అవును నీరజా! అక్కడ బోలెడన్ని స్వంత వ్యవహారాలు వున్నాయి. నాలుగంతస్తుల మేడ, ఒక ఎగ్రికల్చర్ ఫారమ్ వుంటే అవి కొని, రిజిస్ట్రేషను చెయ్యడానికి ఇంత టైము పట్టింది" అన్నాడు కాఫీ రెండు కప్పుల్లో పోసి, నీరజ కిస్తూ

"ఇప్పుడే త్రాగానండీ" అంది నీరజ మొగమాటంగా.

"ఫర్వాలేదు. కాఫీయేగా తీసుకోండి" అన్నాడు నవ్వి.

"మీరు తెమ్మన్న ఫైల్సు తెచ్చాను వివరాల్తో టైపుచేసి. స్టాంపుడు కవర్లు గూడా అందులోనే వుంచాను" అంది త్రాగిన కప్పు టీపాయ్‌మీద పెడుతూ.

శివకుమార్ ఫైల్సు తిరగేసాడు. ఏవో చూస్తున్నాడు. ఇంకా ఏం అడుగుతారోనని సభ్యత కోసం కాస్సేపు చూసింది. ఎంత వేగం ఇంటికి వెడతామో అన్న ఆతృతతో వుందామె మనస్సు.

కాస్సేపయ్యాక ఫైల్సులో నుండి తలయెత్తాడు.

"ఇంక నేను వెడతానండీ."

"అప్పుడేనా! కాస్సేపు కూర్చోండి. అన్నట్లు మరిచాను బొంబాయి నుండి మీకు కొన్ని బహుమతులు తెచ్చాను" అన్నాడు నవ్వుతూ. నీరజ నివ్వెరపోయింది.

"నాకెందుకండీ బహుమతులు ..." అంది తృణీకార భావంతో.

"బాస్ చెప్పినవన్నీ ఆఫీసులో చేస్తున్నప్పుడు, బాస్ తెచ్చినవి గూడా తీసికొనగూడదా" అని నవ్వుతూ, లేచి బీరువా దగ్గరకు వెళ్లి మూడు ప్యాకెట్లు వొక చిన్న పెట్టెతో సహా వచ్చాడు.

"నా దగ్గర ఎంతోమంది పనిచేసారు. అందరికన్నా మీరు నాకు నచ్చారు. ఎంతో మరుగ్గా, తెలివి తేటలతో పనిచేసే మంచివారంటే నాకు ప్రత్యేకమయిన అభిమానం. అందువలననే ఇవన్నీ తీసుకొచ్చాను. నా మాట కాదనకుండా బుద్ధిగల అమ్మాయిలా తీసుకోవాలి" అంటూ మాధ్యమిక తరగతికి చెందిన ఆ మాయకురాలి చుట్టు బహుమతుల వైలాను దారంతో వుచ్చు పన్నాలని చూస్తున్నాడు.

అన్ని పెట్టెల్లోనూ అందమైన రంగు చీరలున్నాయి. వాటికి మాచ్ అయ్యే జాకట్ పీసులు గూడా అందులోనే వున్నాయి. జరీపూల అల్లికతో చాలా అద్భుతంగా వున్నాయా సిల్కుచీరలు. అప్పుడే విడిచిన పాము కుబుసాల్లా వున్నాయి.

"నీరజా! ఈ చీర ఖరీదెంతో తెలుసా? ఒక్కొక్కటి పదిహేను వందలు. ఈ చివరి చీర రెండువేల రూపాయలు. ఇవన్నీ నీకోసమే తీసుకో" అన్నాడు శివకుమార్.

నీరజ కళ్లు చెదరిపోయాయి. ఎందుకు తనకు చీరలు ప్రజెంట్ చేస్తున్నాడో! అతని మనస్సులోని ఆంతర్యం గుర్తుకురాలేదు.

"ఇవే కాదు. ఇంతకన్నా అపురూపమైన కానుక వొకటి వుంది ఈ చిన్నపెట్టెలో..." అంటూ తెరిచాడు. అందులో ఒక రవ్వల నెక్లెసు, ఒక వజ్రపు ఉంగరము వున్నాయి. అతను రెండు చేతుల్లోకి తీసుకున్నాడు, రవ్వల నెక్లెసు. బార్

**జరిగిన కథ–10 :** ఆ ఆఫీస్‌లో కొత్తగా స్టెనో కమ్ క్లర్క్‌గా జాయిన్ అవుతుంది మిస్ నీరజ. మేనేజర్ శివకుమార్ ఆమెపై ఒక ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తుంటాడు. అక్కడే గుమాస్తాగిరి చేస్తున్న రాంబాబు దయనీయమైన పరిస్థితిని చూసిన నీరజ అతనికి ఆర్థిక సహాయం చేస్తుంది. ఓనాడు బస్సులో పరిచయమైన లలిత ఇంట్లో ఓ రూములో వుంటుంటుంది నీరజ. నీరజను ప్రేమిస్తున్నాననీ, ఆమె బాధ్యతలను తను స్వీకరిస్తాననీ, పెళ్లి చేసుకుందామనీ శివకుమార్ ఆమెను అడుగగా, నీరజ కొంత టైం కోరుతుంది. జీవితంలో చావుదెబ్బ తిన్న తన స్నేహితురాలు పద్మ గత చరిత్ర గురించి నీరజతో చెప్తుంటుంది లలిత. తన మేనేజర్ సతీష్ పుట్టిన రోజునాడు అతను కోరిన కోర్కె — అతనితో సినిమా ప్రోగ్రాం, ఆ తరువాత అతని ఇంట్లో భోజనం చేయటానికి అంగీకరించుతుంది పద్మ. సతీష్‌ను నమ్మి అతనికి తన సర్వస్వమూ అర్పించుకొంటుంది పద్మ. ఫలితంగా గర్భవతౌతుంది. ఆమెకు తెలియకుండా సతీష్ ఎబార్షన్ చేయిస్తాడు. తరువాత అతని నిజస్వరూపం తెలుసుకొని కుమిలిపోతుంది. సతీష్ ఆమెను ఉద్యోగంలోంచి తీసివేస్తాడు. ఇప్పుడు మరో ఉద్యోగం సంపాదించుకొని గత జీవితాన్ని మరిచిపోవటానికి ప్రయత్నిస్తూంటుంది పద్మ. అజ్ఞాతంగా 'బాబు' అన్న పేరుతో రచనలు చేస్తున్న రాంబాబు తన గత జీవిత చరిత్ర గురించి లలిత, నీరజలకు చెప్తుంటాడు. శివకుమార్ తండ్రి రమణయ్య దశరథరామయ్యగారి కుటుంబాన్ని సర్వనాశనం చేస్తాడు. దశరథరామయ్యగారి సహాయం పొందిన ఒకాయన ఇప్పించిన ఉద్యోగంలో చేరతాడు రాంబాబు. అక్కడికి శివకుమార్ మేనేజర్‌గా వచ్చి అతనిని నానా హింసలు పెడుతుంటాడు. రాంబాబు పరిస్థితుల ప్రభావానికి తలవొగ్గి తన కుటుంబాన్ని అలానే నెట్టుకొస్తుంటాడు... రాంబాబు దయనీయమైన గత జీవితాన్ని తెలుసుకొన్న ఆ రోజు చాలా మంచిరోజుగా భావిస్తారు లలిత, నీరజలు. మూడు రోజులు శెలవులు కలసిరాగా లలిత, నీరజ, రాంబాబు ముగ్గురూ కలిసి నీరజ పిన్నిగారి వూరు వెళతారు. ఆ పిన్ని కూతురు శాంతి, కొడుకు సత్యమూర్తి. ఓ పసిపిల్ల ప్రాణం కాపాడబోయి తన కాలు పోగొట్టుకొన్న సత్యమూర్తిని అంతవరకూ గాఢంగా ప్రేమించిన సునంద అతన్ని కాదని తండ్రి కుదిర్చిన సంబంధమే చేసుకొంటుంది. సత్యమూర్తి ఆ జ్ఞాపకాలను మర్చిపోలేక అలా పర్ణశాలలో నిర్జీవంగా బ్రతుకుతూంటాడు. తన జీవితంలో ప్రవేశించి, తన జీవితాన్ని కాంతిమయం చేయమని లలితను సత్యమూర్తి ప్రాధేయపూర్వకంగా అడుగుతాడు. ఆమె అంగీకరించుతుంది. లోగడ చెప్పిన పద్మ కథ లలితదేనని తెలుసుకొన్న నీరజ మనసు వేదనకు గురవుతుంది. శెలవులయిపోవడంతో ఆ ముగ్గురు తిరుగుముఖం పడతారు. రాంబాబును వివాహమాడ నిశ్చయించుకొన్నట్లు నీరజ లలితతో చెప్తుంది.

లైట్ల కాంతిలో అది తళతళమని మెరిసిపోతున్నది. అతను తదేకంగా ఆమెవంక, నెక్లెసువంక మార్చి మార్చి చూస్తున్నాడు.

నీరజకు ముచ్చెమటలు పోసాయి. అతను నెమ్మదిగా దగ్గరకు రావడానికి కదిలాడు.

"ఇవన్నీ నా కెందుకండీ! మీకు కాబోయే శ్రీమతికి యివ్వండి" అంది బలహీనంగా.

"ఇంకా తెలుసుకోలేకపోయావా నీరజా. ఒకసారి నా మనస్సు నీ ముందు విప్పి కోరాను. సాధారణంగా నా ఐంతస్తు, హోదా, ఈ యిల్లూ, ఈ ఖరీదయిన బట్టలు చూసి నగలు యివన్నీ చూసి, యెంతోమంది లక్షాధికారుల కుమార్తెలు క్యూలో నిలబడతారు. అయినా నువ్వంటే నాకెంతో యిష్టం. మన ప్రేమ చిహ్నంకు తొలి కానుకగా యిది నీ మెడలో స్వయంగా అలంకరిస్తాను" అన్నాడు దగ్గరకు వస్తూ.

"క్షమించండి. నేను మిమ్మల్ని ప్రేమించటం లేదు. మీ కిదివరలోనే చెప్పాను. నేను వొక పేద కుటుంబానికి చెందిన దాన్నని ... " నీరజ మరి మాట్లాడలేకపోయింది.

"నాకు చిన్నప్పుడు కాలేజీలో చదివే రోజుల్లో జీవితంమీద ఎన్నో ఆశయాలు వుండేవి. కట్నం తీసుకోకుండా, బీద ఇంటి పిల్లని పెండ్లి చేసుకోవాలని ... " అంటూ లేచి బీరువాలో నుండి వొక పెట్టె తీశాడు. అది తెరచి ఆమెకు చూపించాడు. దాని నిండా బంగారం నగలు, వందరూపాయల నోట్ల కట్టలు వున్నాయి.

"వీటన్నిటి విలువ ఎంతో తెలుసా సుమారు ఐదు లక్షలు. వీటన్నిటితోనూ మనం హాయిగా జీవితం ఎంతో తియ్యగా గడపొచ్చు. ఇంకో ఆరునెలలు పోతే మనం జపాన్, అమెరికా మొదలయిన దేశాలు టూర్ వెళ్ళి, అక్కడే సెటిలయిపోదాం. ఏం నీ కిష్టమేనా ... "

నీరజ ఆలోచిస్తున్నది.

లలిత చెప్పిన పద్మ కథ ఆమెకు జ్ఞాపకం వచ్చింది. ఎప్పుడు దగ్గరకు వచ్చాడో తెలియదు. ఆమె కంఠానికి రవ్వల నెక్లెసు అలంకరిస్తున్నాడు, శివకుమార్. అతని స్పర్శ నీరజకు జుగుప్స కలిగించింది. రెండు చేతులా వెనక్కి నెట్టేసింది. రవ్వల నెక్లెసు క్రింద పడిపోయింది.

శివకుమార్‌కు కోపం వచ్చింది.

"మరొక్కసారి ఆలోచించు నీరజా! సిరిరా మోకాలడ్డుతున్నావు. ఇది నీ పతనానికి అన్ని విధాలా హేతువు. నీ ఉద్యోగం పోయే అవకాశం వుంది. అప్పుడు నీ తల్లిదండ్రులు, నీ మీద ఆధారపడే వాళ్ళందరూ ఆకలితో మల మల మాడిపోవాల్సిందే... ఆలోచించు" ఆఖరి అస్త్రం ప్రయోగించాడు.

"శివకుమార్‌గారూ! మీలాంటి వాళ్ళు ఆడవాళ్ళకు ఉద్యోగం ఇప్పిస్తానని, ఉద్యోగంలో వున్న ఆడవాళ్ళని పెళ్ళి చేసుకుంటానని ఆకర్షించి, వాళ్ళ దౌర్భాగ్య పతనానికి, వాళ్ళ జీవితాలు అంతం కావడానికి చెదపురుగుల్లా సమాజంలో చెలామణి అవుతున్నారు. నా ఉద్యోగం తీసేస్తానని బెదిరించినంత మాత్రాన నేను మీకు లొంగిపోతాననుకున్నారా. డబ్బు చూపించినంత మాత్రాన బలహీనురాలై పోతననుకున్నారా! నాకూ వ్యక్తిత్వం వుంది. మీరు ఆశయాలన్నారే వాటికి తగిన అమ్మాయిని యింకోరిని యెంచుకుని పెండ్లి చేసుకోండి. నాకింక సెలవిప్పించండి." అంది కోపంగా, జేవురించిన ముఖంతో.

శివకుమార్ ఆఖరి నిర్ణయానికి వచ్చేశాడు. జీవితంలో మొట్టమొదటిసారి ఆడవాళ్ళ విషయంలో పరాజయం యెదుర్కొంటున్నాడు. ఈ అవకాశం చేజారిపోగూడదనుకున్నాడు. ప్రతీకార వాంఛ అతని కళ్ళలోనూ, కామం అతని శరీరంలోనూ ఆవేశించింది. నీరజను అనుభవిస్తే కానీ తన మనస్సుకు తృప్తి లభించదు.

"నువ్వీ గది దాటి వెళ్ళలేవు నీరజా" అన్నాడు బింకంగా దగ్గరకు వస్తూ.

గది తలుపు వేసివుంది. నీరజకు ఒంటినిండా



ఆంధ్రసచిత్రవారపత్రిక

## రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు. ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొ వడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి– హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు– వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్లలు అంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కాని–తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు– రచన పేరు– అది పంపిన తేదీ, వివరంగా వ్రాయండే. వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడ 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్సుపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి; అవి పడ్డ "ప్రతు"లను– కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

చెమటలు పట్టాయి. భయంతో శరీరం వణుకుతోంది. బలవంతాగా ఆమెను కౌగిలించుకున్నాడు. ఆమె తోసేసింది. ఇద్దరి మధ్యా పెనుగులాట ప్రారంభమయింది. నీరజ కేకలు వేస్తోంది. అవి ఆ గది దాటటంలేదు. బలవంతులముందు బలహీను లెప్పుడయినా తలవంచవలసిందే.

శివకుమార్ యెలాగైనా ఆమెను ఆక్రమించ డానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ ఆమె శక్తి వున్నంతవరకూ పెనుగులాడుతోంది. ఆమె గాజులు విరిగిపోయాయి. అందమైన చేతులు గాజుముక్కలు గుచ్చుకుని రక్తసిక్తాలయినాయి. ఆమె జాకట్టు చిరిగిపోయింది. లోపల బ్రా ఒకటే వుంది. దగ్గరకు లాగుకుంటున్నపుడు అతని చేయి గట్టిగా కరిచింది.

"అబ్బా!" అని అతను బాధతో మూలిగాడు. పట్టు విడిచిపోయింది. నీరజ తలుపు దగ్గరకు పరిగెట్టి, తలుపు తీసింది. కానీ లాభం లేకపోయింది.

ఆ కబంధ హస్తాలు, రెట్టింపయిన ఉద్రేకంతో, కోపంతో, నీరజను ఎత్తుకుని పడకగదిలో ఫోమ్ బెడ్‌మీద పడేశాయి.

"ఈ శివకుమార్ బారినుండి ఇంతవరకు తప్పించుకున్న ఆడదిలేదు నీరజా! నన్ను కాదన్న ఆడది గూడా ఇంతవరకూ కన్పించలేదు. మర్యాదగా నా మాట విని లొంగిపో. స్వర్గ సుఖాలు చవిచూస్తావ్" అన్నాడు వాగరుస్తూ. మనిషి రక్తంకు అలవాటుపడ్డ పెద్దపులిలా వున్నాడు శివకుమార్.

"నీ తరం కాదు నన్ను ముట్టుకోవడానికి. నా శవమే నీకు దక్కుతుంది" అంటూ అక్కడే టేబిల్‌మీద నున్న యాపిల్ పండ్ల మధ్యనున్న మెరుస్తున్న కత్తి తీసింది, తటాలున లేచి.

శివకుమార్ వెనక్కు తగ్గాడు. బెడ్‌కు అమర్చివున్న రెండో స్విచ్చితో లైటు ఆర్పి, వొక్క వుదుటున చీకట్లో నీరజను పట్టుకుని ఆ కత్తి లాగేసుకున్నాడు. నీరజ గింజుకుంది.

"ఇంక అట్టే బెట్టు చేయకు. లొంగి రా" అంటూ మంచంమీద పడేశాడు.

నీరజ అశక్తురాలైపోయింది. చరిత్ర తిరగేసి చూస్తే, ప్రతీ సంఘటన వెనుక ఆడదాని అందం, మొగవాడి కామ దాహం ఎన్ని వికృత సంఘటనలు సృష్టించిందో చూస్తే మనం ఆశ్చర్యపోతాం.

నీరజ ఎక్కడలేని శక్తీ కూడ దీసుకుంది. అతను నీరజ రెండు చేతుల్ని పట్టుకుని దగ్గరవుతున్నాడు. ఒక సౌందర్యవతి, అమాయకురాలు, ముగ్ధ, తెలివైన స్త్రీ జీవితం మరొక క్షణంలో దారుణంగా బలికావటానికి సిద్ధమయివుంది.

హఠాత్తుగా లైటు వెలిగింది. వెంటనే ఒక బలమైన చెయ్యి శివకుమార్‌మీద పడ్డది. ఆ చెయ్యి అతన్ని బలవంతంగా మంచం క్రిందకు తోసేసింది. ఆశ్చర్యంతో వెనుదిరిగి చూసాడు.

రాంబాబు కళ్ళనుండి నిప్పులు కురుస్తున్నాయి. తన దగ్గర పనిచేసే గుమస్తా. నీరజ తటాలున మంచంమీద నుండి లేచింది. రాంబాబు దగ్గరకు చేరింది. రాంబాబు తన బుష్‌షర్టును విప్పి, ఆమెకు చుట్టూ కప్పాడు.

# ఇతర గ్రహాలలో జీవరాసులు

'రానున్న కొన్ని నెలలలో సోవియట్ శాస్త్రవేత్తలు సూర్యుడ్ని పోలిన, భూమికి అతి సమీపంలోగల 15 నక్షత్రాలకు రేడియో సంకేతాలను పంపగలుగుతారని సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు ప్రముఖుడు వ్సెవొలోద్ త్రాయిత్‌స్కీ చెప్పారు. 'ఈ నక్షత్రాల్లో వేల్‌తావ్యూ, రివర్ ఏప్సిలాన్, ప్రొక్యాన్, స్వాన్–16 వగైరాలున్నాయి. ఈ సంకేతాలు 'అంతరిక్ష దృశ్య చిత్రాలు'గా వుంటాయి. వీటిలో ఒక నక్షత్రంపై నుండి సూర్యుడ్ని, అతని చుట్టూగల నక్షత్రాల పూర్వరంగంతో కలిపి చూస్తే ఎలా కన్పిస్తాడో ఆ రూపంలో చూపడం జరుగుతుంది. అయితే ఈ ప్రయోగం విజయవంతమవడం ఎంతో కష్టం. అయినా యీ ప్రయోగాల అవసరమెంతయినా వుంది. గ్రహాంతర నాగరికతల అన్వేషణకై హేతుయుక్తమైన వ్యూహాన్ని రూపొందించి, అందుకోసం వివిధ పద్ధతులను సమ్మిళిత మొనర్చడం ద్వారా యీ ప్రయోగాలు విజయవంతమయ్యే అవకాశాలు మెరుగవుతాయి. ఈ సమస్యను గత 20 సంవత్సరాలుగా లోతుగా పరిశీలించిన ఫలితంగా మనమీనాడు వూహాగానాలపైగాక అన్వేషిత సమాచారం, ప్రయోగాలు ఆధారంగా ముందుకు సాగ గలుగుతున్నాం' అన్నారాయన.

విశ్వాంతరాళంలో బుద్ధిజీవులతో కూడిన జీవన విధానాలకై జరిగే అన్వేషణ మూడు పద్ధతుల్లో సాగుతోంది. అందొకటి : పర వ్యవస్థలోగల అత్యంత ప్రాథమిక జీవితరూపాలకై అన్వేషణ రెండవది : మనకు అతి సమీపంలో గల నక్షత్రాలకు అనుబంధంగాగల గ్రహాలను కనుగొనే ప్రయత్నం. మూడవది : గ్రహాంతర నాగరికతల కోసం జరిగే అన్వేషణ. ఇదెంత అసంబద్ధమైనదిగా ధ్వనించినా, యీనాడు మనం చేబట్టిన పంథా అత్యంత సుగమమైనది, ఫలదాయకమైనదిన్నీ, ఎందుకని ? కొన్ని గ్రహాంతర నాగరికతలయినా మన మనుసరించిన సాంకేతిక ప్రగతి పథాన్నే అనుసరించి వుంటాయనే అవగాహనతో మనం బయల్దేరితే, విజ్ఞానశాస్త్రం, ఇంజనీరింగుల అభివృద్ధి క్రమంలోని ఒకానొక దశలో వార్తా ప్రసారానికి, ప్రయాణాలకు, తదితర అవసరాలకై వారు కూడా విద్యుదయస్కాంత తరంగ విధానంపై పట్టు సంపాదించి వుండాలి, లేదా అందుకు చేరువలో వుండాలి. వారు కూడా గ్రహాంతర బుద్ధిజీవుల అన్వేషణకై తప్పక పూనుకుంటారు. ఇలా పరస్పరాన్వేషణాసక్తులమైన ఇరువురం ఒకరికొకరు చేరువవడంలో విజయంసాధించవచ్చు.

మనం యిప్పటికి 1000 నక్షత్రాలవరకు సర్వేచేశాం. విశ్వాంతరాళంలోని నక్షత్రమండలంలో యీ సంఖ్య మహాసముద్రంలో నీటిబొట్టు కంటె తక్కువని చెప్పాలి. ఒక్కొక్క నక్షత్రాన్ని కొద్ది నిమిషాలసేపే పరిశీలించగలిగాం. ఇప్పటికి ఒక్క సంకేతం కూడా మనకు లభించలేదు. దీనర్థం అసలిలాంటి అవకాశమే లేదని చెప్పడం సరయిందా ? ఇప్పటికి రుజువు లభించనంత మాత్రాన, అసలా రుజువే లేదని త్రోసిపుచ్చడం సరయింది కాదు. నభోమండలం నుండి మనకు సంకేతాలు క్రమబద్ధంగా పంపబడుతున్నాయను కుందాం. వాటిని ఎక్కడ్నుండి, ఏ సమయంలో మనం గ్రహించాలి? సమస్తవియత్తలాన్ని, సకల నక్షత్రాలను ఏక కాలంలో పరిశీలించే ఏర్పాట్లు జరగాలి. గోర్కీ నగరంలోని రేడియో భౌతిక పరిశోధనా కేంద్రం లాంటి ప్రేక్షక వ్యవస్థను రూపొందిస్తున్నది. అందలి తొలి విభాగం యీ సంవత్సరమే పని చేయనారంభిస్తుంది.

బ్రహ్మాండమైన నూతన తరహా రేడియో టెలిస్కోపు, నూతన సాంకేతిక పరికరాలు, వార్తా ప్రసార సాధనాల నిర్మాణం సోవియట్ యూనియన్‌లోను, ఇతర దేశాల్లోనూ కూడా చేపట్టబడింది. రానున్న దశాబ్దంలో యీ గ్రహాంతర నాగరికతల అన్వేషణా సమస్యను ఛేదించగలమని ఆశిద్దాం. అప్పటివరకు ప్రతి ప్రయోగమూ ఒక ముందడుగే.

---

''యూ ఫూల్ గెటవుట్. ఎందుకొచ్చావ్. నా పర్మిషను లేందీ !'' అన్నాడు శివకుమార్ లేస్తూ.

''శివుడూ ! చిన్నతనంనుండి యెన్నో రకాలుగా నువ్వు నన్ను అవమానించినా భరించాను. కాలేజీలో గూడా భరించాను. నీ నీచబతుకు నాకు తెలుసు. లలితలాంటి అమాయక స్త్రీల జీవితాల నెన్నిటినో నాశనం చేసావు. ఇవాళ్టికి నీ పాపం పండింది. నిన్ను క్షమించను'' అంటూ చాచి లెంపకాయ కొట్టాడు. దాంతో శివకుమార్‌కు కళ్లు బైర్లు కమ్మాయి. అంతలోనే తేరుకున్నాడు మళ్లీ.

''ఒరేయ్ రాంబాబూ ! నీ ఉద్యోగం ఇవాళ్టితో సరి. నీ ఉద్యోగం తీసేస్తాను రేపు. నన్ను లెంపకాయ కొడతావురా'' అంటూ చిరుతపులిలా లంఘించాడు.

రాంబాబు అమాంతంగా శివకుమార్ని యెత్తి మంచంమీద పడేశాడు. నీరజ రాంబాబు బలానికి ఆశ్చర్యపోయింది. సన్నగా వుండే అతని శరీరంలో కండరాలు యెలా వచ్చి శివకుమార్ని తన్నాయో చూస్తుంటే ఆనందం వేసింది. కోపంతో శివకుమార్ రొప్పుతున్నాడు.

''నీకేమవుతుందిరా నీరజా ?''

''నాకేమవుతుందీ తర్వాత తెలుస్తుందిరా నీకు. కానీ ఆంధ్రదేశంలో, కూటికోసం రెక్కలు ముక్కలు చేసుకుని ఉద్యోగం చేయాల్సివచ్చే వేలాది దిగువ మాధ్యమిక తరగతికి చెందిన కుటుంబాలలో ఒక కుటుంబానికి చెందిన అమ్మాయి ఆమె'' అన్నాడు చెమట తుడుచుకుంటూ. శివకుమార్ మంచంమీద నుండి మళ్లా లంఘించి రాంబాబు గుండెలమీద తన్నాడు. ఆ దెబ్బకు పడిపోయాడు క్రింద. రాంబాబు మళ్లా వెంటనే మెరుపులా లేచి శివకుమార్ ముక్కుమీద గుద్దాడు. ఆ దెబ్బతో క్రిందపడిపోయాడు. రక్తం చిమ్మింది.

''ఇంక చాలు రాంబాబూ అతని కిచ్చిన శిక్ష'' అన్నాడు గంభీరంగా రంగనాథన్. శివకుమార్ తల యెత్తి చూసాడు.

గది ద్వారం దగ్గర రంగనాథన్, కోపంతో ఆయన ముఖం జేవురించి వుంది. శివకుమార్ అప్రతిభుడైపోయాడు.

''వాడిని విడిచిపెట్టగూడదు సార్. పోలీసులకు ఫోన్‌చేసి అరెస్ట్ చేయించి, శిక్ష వేయించితేగాని, సమాజంలో ఇలాంటి చీడపురుగులకు బుద్ధిరాదు'' అంటూ ఫోన్ దగ్గరకు వెళ్లాడు.

''వొద్దండీ ! వాడి పాపాన వాడు పోతాడు'' అంటూ నీరజ వారించింది.

''అవును రాంబాబు. శివకుమార్ కేస్ నాకు వొదిలిపెట్టు. ముందు నీరజ తెచ్చిన ఆ నాలుగు ముఖ్యమైన ఫైల్సు కార్లో పెట్టించు'' అంటూ శివకుమార్‌వేపు తిరిగి, ''నీ ప్రవర్తన మన కంపెనీకి ఎంత చెడ్డపేరు సంపాదిస్తుందో, నీకు అర్థం కాలేదా ? వాస్తవానికి రేపు ఒకటో తారీఖున జరగబోయే డైరెక్టర్ల మీటింగు వివరాలు తయారు చేస్తుంటే లక్ష, యాభైవేల రూపాయలకు అక్కౌంట్సు కన్పించలేదు. తీరా ఆరాతీస్తే నీవు నీరజను తెమ్మన్న ఆ నాలుగు ఫైల్సులోనేవున్నాయి. వాటిని పరిశీలించడానికోసం నేను, రాంబాబు వచ్చాం. చూడగూడని దృశ్యం చూసాను. ఇక సయినా మంచిగా ప్రవర్తించగలవని ఆశిస్తున్నాను'' అంటూ కోపంగా రాంబాబును, నీరజను తీసుకొని కార్లో ఎక్కి వెళ్లిపోయారు. అవమానం భరించలేక శివకుమార్ స్కాచ్ విస్కీని ఆశ్రయించాడు.

కారు దిగి ఇంట్లోకి వెళ్లిన నీరజ ఒక్కసారిగా రాంబాబును కౌగిలించుకుని భోరున ఏడ్చేసింది.

''నా సమయానికి మీరు దేవుళ్లా వచ్చి రక్షించకపోతే నా జీవితం ఈ పాటికి ఏమయి వుండేదో మరి'' అంది.

రాంబాబు విశాలమైన ఛాతీ, నీరజ కన్నీటితో తడిసిపోయింది.

''ఊరుకో నీరజా! మంచి మనస్సు కలవాళ్లకు దేవుడెప్పుడూ వంచే చేస్తాడు'' అంటూ వూరడించి, ఫ్లాస్కులోని కాఫీ కప్పులో పోసి తెచ్చాడు. కాఫీ తాగిన తరువాత నీరజ కొంచెం తేరుకుంది. లోపలికి వెళ్లి ముఖం కడుక్కుని, చీర, జాకెట్టుమార్చుకుని వచ్చింది.

''జరిగింది మర్చిపో నీరజా ! అదొక పీడకల.

ఆ శివకుమార్‌కు భగవంతుడంటూ వుంటే తగిన శాస్తి జరుగుతుంది'' అన్నాడు.

''లలిత జీవన పతనానికి శివకుమారే కారకుడన్న సంగతి ఆ రోజు నాకు చెప్పలేదేం'' అంది నీరసంగా నీరజ, సోఫాలో అతని దగ్గరగా జరిగి కూర్చుంటూ.

''చెప్పాలనే అనుకున్నాను. కానీ అప్పుడు మనం ఇంత దగ్గరగా రాలేదు. నీవు శివకుమార్‌తో తిరగటం ఇవన్నీ నాకు తెలుసు. నీవు గూడా శివకుమార్‌ను ప్రేమిస్తున్నావో, లేక శివకుమార్ నిన్ను ప్రేమిస్తున్నాడో తెలుసుకోలేక చెప్పలేకపోయాను'' అన్నాడు.

''అలాంటి నీచుడు నన్ను ప్రేమిస్తున్నాడని ఎలాగనుకున్నారండీ'' అంది.

''స్త్రీ సాహచర్యం ఎంత చెడ్డవాడ్ని గూడా మంచివాడుగా మారుస్తుంది. శివకుమార్ నీ ప్రేమ కోరుతూ మారాడేమో ననుకున్నాను. అందువలన చెప్పలేదు'' అన్నాడు రాంబాబు, ఆమె నుదుటిమీద పడుతున్న చిరుచెమటను తుడుస్తూ.

''కథకులు కదండీ! మీ ఇష్టం వచ్చినట్లు ఆడదాని మనస్సును ఆలోచిస్తారు; వాస్తవికాన్ని గమనించరు. నేను మీతో మాట్లాడను ...'' అంది నీరజ.

రాంబాబు నీరజ చుబుకాన్ని తన చూపుడు వేలుతో ముందుకు తిప్పుకున్నాడు. నీరజ చిరుకోపం నటిస్తోంది.

''ఎంతవరకూ దేవిగారు మాట్లాడరు'' అంటూ ఆమె కళ్ళల్లోకి సూటిగా చూసాడు. నీరజ కోపం కరిగి చిరునవ్వుతో అతని గుండెల్లో ఆ నవ్వు దాచుకుంది.

* * *

ఆ రోజు ఒకటో తారీఖు పదిన్నర అయింది. ఆఫీసంతా ఎంతో సందడిగా వుంది. జీతాలిస్తారని కాదు. మొట్టమొదటి సారిగా, డైరెక్టర్ల మీటింగు జరుగుతోంది. ఆఫీసు అందంగా అలంకరించారు. ఆఫీసులో ప్రతివాళ్ళు చక్కగా, కొత్తగా చాలా ఉత్సాహంతో కన్పిస్తున్నారు. అందరూ కంపెనీ ఛైర్మన్‌గార్ని చూద్దామని ఉబలాటపడుతున్నారు. బ్రాంచి పెట్టిన తరువాత అక్కడికి రావటం అదే మొదటిసారి. జనరల్ మేనేజరు రంగనాధన్‌గారు పూలదండలుతోటి ఆఫీసు ద్వారం ముందు నిలబడ్డారు. ఆయన తరువాత నీలం ట్వీడ్ సూటులో అమాయకంగా శివకుమార్ ఇంకో దండ పట్టుకున్నాడు, ఎంతో అమాయకంగా ఏమీ ఎరుగనట్లుగా.

శివకుమార్ గదిలో నుండి నీరజ సీటు, రాంబాబు ప్రక్కకు మార్చబడ్డది. శివకుమార్ ఈ మార్పును గమనించినా రంగనాధన్‌గార్ని అడగలేదు.

సమంగా టైముకు కంపెనీ ముందు ఇంపాలా కారు ఆగింది. అందులో నుండి పాందూరు పాట్నాయి పంచె, లాల్చీతో ఛైర్మన్ హరిప్రసాద్‌గారు దిగారు. తెల్లగా స్వచ్ఛంగా, గంభీరంగా వున్నారాయన.

రంగనాధన్‌గారు, శివకుమార్ పూలదండలు వేసారు. చిరునవ్వుతో ఆఫీసు లోపలికి అడుగుపెట్టారు. రంగనాధన్‌గారు ఆఫీసులో ప్రతిఒక్కరినీ పరిచయం చేస్తుంటే చిరునవ్వుతో వారిని ఆప్యాయంగా పలకరించారు. రాంబాబును పరిచయం చేసిన తరువాత నీరజను గూడా పరిచయం చేసారు.

''ఈ అమ్మాయి వచ్చి ఇంకా సంవత్సరం కాలేదు. మంచి వర్కు పికప్ చేసింది. గొప్ప తెలివైన అమ్మాయి. మీరు ఆ రోజు రికమెండు చేసి వేసుకోమన్న అమ్మాయి'' అన్నారు రంగనాధన్‌గారు.

హరిప్రసాద్‌గారు చిరునవ్వు నవ్వారు.

''ఏమ్మా బాగున్నావా?'' అడిగారు నీరజ పెట్టిన నమస్కారం అందుకుంటూ.

''బాగున్నానండీ'' అంది వినయంగా తల వంచుకుని.

''బాగా చిక్కిపోయినావమ్మా'' అన్నారు ఆప్యాయంగా.

నీరజ నవ్వింది.

తర్వాత రంగనాధన్ గదిలోకి వెళ్ళిపోయారు.

''మీకు బాగా తెలుసా ఛైర్మన్‌గారు'' అడిగారు ఆఫీసు స్టాఫ్ నీరజను చుట్టుముట్టి.

''ఆఁ బాగా తెలుసు'' అంది నీరజ, రాంబాబు వేపు చూస్తూ. అతను తలవంచుకుని మీటింగుకు



కావల్సిన స్టేట్‌మెంట్లు తయారుచేయడంలో మునిగిపోయి వున్నాడు. తర్వాత ఒక్కొక్కరుగా డైరెక్టర్లు వచ్చారు. మీటింగు ప్రారంభమయింది. రాంబాబు చాలా బిజీగా వున్నాడు.

లోపల గదిలో హరిప్రసాద్‌గారు చాలా కోపంగా వున్నారు. ఆ కోపానికి డైరెక్టర్లు గూడా కొంచెం భయంగా వున్నారు. అంత కోపం వాళ్ళు గూడా ఎప్పుడూ చూడలేదు. శివకుమార్ చెమటలు కక్కుతున్నాడు.

''చచ్చిపోయిన మీ నాన్న నీపుట్టే వ్యసన పరుడవని అప్పటికే చాలా డబ్బు తగలబెట్టేశావని, వున్న షేర్లు అయినా కాపాడి నిన్నో దారిన పెట్టమంటే, నిన్నిక్కడ అసిస్టెంట్‌గా వేసి, రంగనాధన్ గార్కి తోడుగా వుండమంటే, లక్షా యాభై వేలకు అక్కౌంట్సు గల్లంతు చేసావు. ఇది స్వామిద్రోహమే కాకుండా, కంపెనీ చరిత్రలో ఇరవై అయిదు సంవత్సరాలలో ఇలాంటిది ఎక్కడా ఎవ్వరూ చెయ్యలేరు ...'' అన్నారు. డైరెక్టర్లందరూ కోపంగా శివకుమార్‌వేపు చూస్తున్నారు.

''లక్షా యాభై వేల సంగతి నాకేం తెలియదు...'' అన్నాడు తలవంచుకునే ముంగిసలా.

''చదువుకున్నవాడివి. వట్టి ఫూల్‌లా మాట్లాడకు. దొంగతనం ఎప్పుడు బయటపడక మానదు. నీవు నిర్దోషివయితే ఏ గొడవా వుండదు.''

''రంగనాధన్‌గారూ ...'' అని పిలిచారు.

రంగనాధన్‌గారు టైపు చేసిన డాక్యుమెంట్సు తెచ్చారు.

''వాటిమీద సంతకాలు పెట్టు'' అన్నారు హరిప్రసాద్.

శివకుమార్‌కు బోధపడలేదు.

''ఏమిటది'' అన్నాడు హీనమైన గొంతుకతో.

''చెప్తాను. ముందు పెట్టు'' అన్నారు కోపంగా.

శివకుమార్ మారు మాట్లాడకుండా సంతకం పెట్టాడు, ఆయనకు కోపం వస్తే ఇంకేం జరుగుతుందో నన్న భయంతో.

''ఇవాల్టితో నీకూ, ఈ కంపెనీకి సంబంధం తెగిపోయింది. ఇదిగో ఆర్డరు. నీకు రావల్సిన బకాయిలు జీతం క్యాష్ సెక్షనులో తీసుకో. డబ్బు విషయంలో నీకు సంబంధం లేకపోతే నీ షేర్లు వుంటాయి. కానీ వుంటే షేర్లు, డివిడెండ్లు మొత్తం దానికింద జమ కట్టబడతాయి. అవీ ఆ డాక్యుమెంట్లు. ఇకనయినా నిజాయితీగా బ్రతుకు. మీ నాన్న మాట నిలబెట్టలేనందుకు నాకు చాలా బాధగా వుంది'' అన్నారు.

ఇంతలో బంట్రోతు వచ్చి ఒక విజిటింగు కార్డు తీసుకువచ్చి ఇచ్చాడు రంగనాధన్‌గార్కి.

''ఏమిటది'' అడిగారు.

''సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అర్జంటు పనిమీద వచ్చారు'' అన్నాడు.

''రమ్మనండి.''

ఎస్. పి.గారు వచ్చారు.

ఆ సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ హరిప్రసాద్ గార్కి బాగా తెలుసు.

''హల్లో సార్! బాగున్నారా! ఏమిటిలా వచ్చారు'' అంటూ కరచాలనం చేసి కుర్చీ చూపించారు.

''ఏమిటి ఇవాళ ఇక్కడ తొలిసారిగా డైరెక్టర్ల మీటింగని విన్నాను. మంచి సమయానికే వచ్చాను'' అన్నారు ఎస్. పి.

''ఏమిటి ఏమైనా విశేషమా?''

''అవును చాలా పెద్ద విశేషం. మీ కంపెనీ మేనేజరు శివకుమార్‌ను అరెస్టు చేయడానికి వచ్చాం'' అన్నారు.

''కారణం తెలుసుకోవచ్చా'' హరిప్రసాద్‌గారు ఆతృతగా అడిగారు.

''బొంబాయిలో ఒక ధనిక కుటుంబానికి సంబంధించిన పార్సీ స్త్రీని పెండ్లి చేసుకుని, కొన్ని సంవత్సరాలు కాపురం చేసి, ఆమెను ఒక పదిహేను రోజుల క్రితం చంపేసి, ఆమె వద్దనున్న సుమారు అయిదు లక్షలు విలువచేసే బంగారు నగలు డబ్బు తీసుకుని ఇక్కడికి వచ్చేశాడు. ఇంటికి వెళ్ళి సోదాచేస్తే అవి కన్పించాయి. అతను ఎంత తెలివిగా హత్యచేసినా చట్టం దృష్టినుండి తప్పించుకోలేకపోయాడు. మీ అనుమతితో అతన్ని అరెస్ట్ చేస్తున్నాం'' అన్నారు ఎస్. పి.

''తప్పకుండా చెయ్యండి. శివకుమార్! ఆఖరికి ఇంత నీచానికి దిగజారావన్నమాట'' అన్నారు హరిప్రసాద్ జుగుప్సతో.

''సారీ సర్! మీ మీటింగు మధ్యలో అంతరాయం కలిగించినందుకు'' అని కరచాలనం చేసి ఎస్. పి.గారు వెళ్ళిపోయారు.

(ఇంకా వుంది)




everest/80/SH/76/tl

# ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

**ఏ. ఎమ్. – కొటాల**

నేనో తక్కువ కులం అమ్మాయిని ప్రేమించాను. కాని 'ఓరి ఎక్కువ కులమోడ, నిన్ను నేను పెళ్ళి చేసుకోను' అంది. నాకర్థం కాలేదండి.

★ ఏముందీ ! తమరు కులం వదులుకుందుకు సిద్ధమేగాని ఆమె కాదని—దాని అర్థం.

**ఎమ్. ఎస్. ఆర్. – బైపల్లి**

లోకంలో నికృష్ట మానవులు ఇద్దరేనట. ఎవరు వారు ?

★ స్త్రీని మనిషిగా గుర్తించనివాళ్ళు. చేసిన దానం చెప్పి చెప్పి చంపే వాళ్ళు.

**రవి – ఆదోని**

ప్రేమ కామం నుంచి పుడుతుందా ? త్యాగం నుంచా ?

★ ఒకరి త్యాగం నుంచి లభించే ప్రేమ – భిక్ష. ప్రేమలో కామం వుంది. కాని ఒట్టి కామంలో ప్రేమలేదు – కసి వుంది.

**ఎల్. వి. – భువనేశ్వర్**

మిమ్మల్ని ఏదైనా సభకు పిలిస్తే సభికులను గొప్పగా బోరెత్తించేస్తారు కదూ ?

★ పిలిచి చూడండి !! మీదే ఆలస్యం !

**దేశాయి – ఆదోని**

'ఆడవాళ్ళూ ఆలోచించండి' అనే వ్యాసం చదివారా ? చదవకపోతే చదవండి. మీ అభిప్రాయం తెలపండి ?

★ ఏం కథ ? మీరుగానీ ఆడపేరుతో రాయలేదు కద దేశాయిగారూ. (ఆ పేరంటేనే భయం నాకు—)

**వెంకట్ – ఉరవకొండ**

మార్పు మంచికి దారి తీస్తుందా ? చెడుకా ?

★ చెప్పలేం – వచ్చాకగాని !

**వి. కె – పాలమూరు**

ఆడవాళ్ళు చెప్పిన మాటలు వినవచ్చుగాని ఆచరించకూడదు. ఏమంటారు ?

★ అందుకే యీ దేశం మెదడు సగం చచ్చింది !

కాలంతో మనం నడుస్తున్నాం. అలాకాక, కాలం మనతో నడిస్తే ...

★ ఆటవిక దశలోనే – శాశ్వతంగా వుంచే వాళ్ళం కాలాన్ని !

**హెచ్ ఎమ్. – చీపురుపల్లి**

చనిపోయిన ప్రతివాళ్ళూ స్వర్గానికి వెడతారా ? లేకపోతే చనిపోయిన ప్రతివారి పేరు ముందూ – స్వర్గీయ ఎందుకు ?

★ ఆశ. ఆశచేత అంతా స్వర్గంలో వుండాలని పిస్తుంది. 'నరకీయ' అని మొండిగా ఏ మా పెద మామయ్యో పెట్టుకుంటాడు !

**బి. టి. – వంచిర్యాల**

అటు ప్రేమించిన వ్యక్తీ, ఇటు అయినవాళ్ళ దూరం అయితే – ఇక ఆ మనిషికి దారి ఏమిటి ?

★ ఎవరినో పట్టుకు వేలాడడమేగాని – స్వంతంగా నిలబడి జీవనం సాగించలేరా ?!

**ఎస్. వి. ఎస్. ఆర్. సి. ఎమ్. – కాకినాడ**

మీ సమాధానాలు మగవారికి చాలా ఘాటుగా వుంటాయి. మగవారంటే ఎందుకండీ అంతకోపం?

★ కోపం ఒక్కటేనా ఘాటుకి కారణం! మరీ చిన్నపిల్లల్లాగా మాట్లాడుతున్నారే. కోపం ఎవరి మీద వస్తుంది ? – అభిమానించే వారిమీదే !! మనం ఏ మాత్రం విలువ యివ్వని వారిని పట్టించుకోము. ఇగ్నోరు చేస్తాం. అభిమానించే వాళ్ళమీదే మండిపడ్డం !!

నేటి ఈ సమాజం స్త్రీ, పురుషులకి కూడా ఉన్నత స్థానం ఇవ్వడంలేదు.

★ మనిషికి విలువలేని చోట – ఆడేమిటి ? మగేమిటి ? – సమాజం నేడు అధికారానికే – ఉన్నత స్థానం యిస్తుంది. ఏం చేస్తాం. పేరిగాడు రాజైతే – గాడిదకున్న విలువ గుర్రాని కెలా వుంటుంది ?!

**ఐ. ఎస్. – మోరి**

పరిచయంలేని అమ్మాయితో మాట్లాడాలంటే ఏమి చెయ్యాలి ?

★ ఓ రాయి విసిరి చూడండి. వెనక్కి తిరిగి నప్పుడు ముఖం పరిశీలించండి – భద్రకాళిలా వుంటే కాలికి బుద్ధి చెప్పండి; 'ఏం సంగతి ?' అన్నట్టు వుంటే – నిలబడి మీ బాధ చెప్పకోండి.

**వాసు, ప్రసాద్. – అండలూరు**

స్త్రీకి సిగ్గే సింగారం ? కాదంటారా ?

★ ఎల్లప్పుడూ కాదు !

'ఆడవాళ్ళూ మీకు జోహార్లు' అనిపించుకో కలరా ?

★ ఎందుకూ ? ఓటి అరుపులు.

**రమణ – మధిర**

మగవాళ్ళను అంత దుయ్య పడతారే—మీ వారిని ప్రశంసించారే. మీ వారిని ప్రేమించి మా మగవారిని అగౌరవ పర్చాలా ?

★ మగవారిని అనమనండి యీ మాట – నేను అగౌరవ పరిచానని ఎవరూ అనరు – వారి సాటివారిని అన్నానని బాధపడతారేమో కారణంలేక— గోలపెట్టదీ కె. రా. అని అంతా ఒప్పుకుంటారు రమణగారూ !

ప్రేమ పదాన్ని తీసుకొని నవలలు రాస్తున్న సులోచనారాణి నవలలపై మీ అమూల్య అభిప్రాయం?

★ సులోచనారాణి లాగే ఏడు మల్లెపూల ఎత్తు – ఆమె నవలలు – చదివితే కందిపోయేలాగా వుంటాయి ! అందుకే – నేను 'జరిగిన' కథ చదివి ఆఖరున చివరి సంచిక చదివేస్తాను !! ★

## వంటలు

### జనరంజనీలు

కావల్సిన వస్తువులు :

బ్రెడ్ – ఒకటి; పాల విరుగుడు ½ కప్పు; చక్కెర–1 కప్పు; పాలు–కొద్దిగా; యాలకులు – 5.

తయారుచేయు విధానము :

బ్రెడ్‌ను చిన్న చిన్న ముక్కలుగా కోసి నల్లని భాగాన్ని తీసివేయాలి. కోసిన బ్రెడ్ ముక్కల పైన కాసిని పాలుచల్లి మూత పెట్టి ఉంచాలి. పావులీటరు చిక్కని పాలను వేడిచేసి వాటిలో నిమ్మరసం కొద్దిగా వేసి మరిగిస్తే, విరిగిపోతాయి. విరిగిన పాలను పలుచని బట్టలో పోసి పిండకుండా ఓ చోట వ్రేలాడగడితే నీళ్ళుపోయి ½ కప్పు విరుగుడు మిగులుతుంది. మెత్తబడిన బ్రెడ్ ముక్కలు, పాల విరుగుడు కలిపి రోటిలో వేసి తేలికగా కలిసేలా నూరాలి. నూరిన ముద్దను చిన్న గోళీలుగా చేతితో చేస్తూ మధ్యలో యాలకు గింజ వచ్చేలా రోల్ చేయాలి. అన్నీ యిదే మాదిరి చేసి పెట్టుకోవాలి.

కప్పు చక్కెరలో కప్పున్నర నీళ్ళుపోసి స్టౌమీద సన్నని సెగపై వుంచాలి. పొంగు వస్తున్నప్పుడు చేసి పెట్టుకున్న బాల్స్ చిన్నగా పాకంలో వేయాలి. 7,8 నిముషాల తర్వాత చూస్తే బాల్స్ పెద్దవిగా అయ్యి పాకం చిక్కబడుతూ ఉంటుంది. అప్పుడు దింపెయ్యాలి. పాకం పీల్చుకుని 'జనరంజనీలు' చాలా రుచిగా ఉంటాయి.

— వల్లి శ్రీనాగరాజ

### బఠాణీ బోండా


కావలసిన వస్తువులు :

పచ్చిబఠాణీ400గ్రా, శెనగపిండి 50గ్రా, బియ్యపుపిండి 50గ్రా, పచ్చిమిర్చి 15, అల్లం ముక్క, కొంకాయ చిప్ప1, ఉప్పు తగినంత, నూనె, ఉల్లిపాయలు పెద్దవి 2.

తయారుచేయు విధానం :

బఠాణీలో రాళ్ళులేకుండా శుభ్రపరుచుకుని, నీటిలో వేసి గంటసేపు నానబెట్టాలి. తర్వాత రోటిలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. కొంకాయను తురుముకోవాలి. పచ్చిమిర్చి, అల్లం చిన్నచిన్న ముక్కలుగా చేసుకోవాలి. వెడల్పాటి పాత్రలో బఠాణీపిండి, శెనగపిండి, బియ్యపుపిండి, ఉప్పు, ఉల్లిపాయముక్కలు,అల్లం,పచ్చిమిర్చి, కొంకాయ తురుము వీటినంతటినీ వేసి కలుపుకోవాలి. నూనె కాగిన తర్వాత బోండాలను ఎర్రగా,దోరగా వేయించుకు తింటే బాగుంటుంది.

— కె జి. హేమలత



దివ్యమైన
తెలుపు
'డెట్' యొక్క
తెలుపు
క్రొత్త ఫార్ములా
డెట్
డిటర్జెంట్ ఉతికే పౌడర్
Greater Power
Extra Lather
Fresher Perfume
det
det
సాటిలేని వుతుకు శక్తి, అదనపు నురుగు,
తాజా సువాసన మరియు దివ్యమైన తెలుపు!



'అద్దాలమేడ' లో మోహన్‌బాబు-గీత

## వాంపలి వాగు

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, పాటలతో ఎం. ఎస్. కోటారెడ్డి దర్శకత్వం నెరపే పై చిత్రానికి ఏప్రిల్ 20 నుంచి మే 10 వరకు తిరుపతి పరిసరాలలో తొలి షెడ్యూల్ జరుగుతుందని, రెండవ షెడ్యూల్ జూన్ 25 నుంచి జూలై 10 వరకు నిర్ణయమైందని నిర్మాతలు జి. వెంకటేశ్వరరావు, డి. సుబ్బారెడ్డి తెలిపారు. మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, జానకి, సంగీత, సుమలత ప్రధాన తారాగణం. గొల్లపూడి, సత్యం, కె. ఎస్. హరి, బి. కృష్ణ, రావుశ్రీ, శాంతిబాబు, కృష్ణలతో సుధీర్‌బాబు ఈ స్వాతి చిత్ర కంబైన్స్ వారి చిత్రాన్ని సమర్పిస్తారు.

## కె. రాఘవేంద్రరావు "మధురస్వప్నం"

కృష్ణంరాజు సమర్పిస్తూ ప్రధాన పాత్ర నిర్వహించే ''మధురస్వప్నం'' లో జయసుధ, జయప్రద నాయికలు. యు. సూర్యనారాయణరాజు నిర్మాత. సత్యం సంగీత దర్శకుడు. జూన్‌లో మొదలవుతుంది.

అట్లూరి పూర్ణచంద్రరావు నిర్మించే లక్ష్మీ ప్రొడక్షన్స్ చిత్రం త్వరలో సెట్స్‌కు వెళ్తుంది.

కె. ముఖర్జీ నిర్మించే టాగూర్ ఆర్ట్స్ చిత్రంలో మురళీమోహన్ హీరో.

''గురుశిష్యులు'' అనంతరం సి. అశ్వినీదత్ నిర్మించే వైజయంతీ కంబైన్స్ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నాయి.


యువతరం
సమస్యలకు
చిత్రం
ఒక పరిష్కారం!
వి.బి.జి. తిలక్ సమర్పించు
నీలిమ ప్రొడక్షన్స్
da DIMPLE
సంసారం
సంతానం
కలర్
నిర్మాతలు
కొత్తపల్లి రమేష్‌బాబు
కొల్లి ఆంజనేయులు
స్క్రీన్ ప్లే-దర్శకత్వం
వి. మధుసూదనరావు




# సినిమా

## మా ఇంటాయన కథ

"ఫామిలీ సెంటిమెంట్‌తోపాటు సున్నితమైన హాస్యం మేళవించబడిన కథ," అన్నారు కె. వి. ఫణీంద్ర. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో క్రొటా జగదీశ్, షేక్ తాజుద్దీన్ నిర్మించే గోపీకృష్ణ మూవీ క్రియేషన్స్ వారి పై చిత్రానికి ఏప్రిల్ 17న తొలి గీతం రికార్డయింది.



'జేగంటలు'లో ఒక దృశ్యం

చంద్రమోహన్, సులక్షణ, నరసింహరాజు, ఫటాఫట్ జయలక్ష్మి, పద్మనాభం, హేమసుందర్, నిర్మల, జయమాలిని వగైరా నటవర్గం. డి. ఎన్. వర్మ సంభాషణలు రాశారు. రాజన్ నాగేంద్ర, సి. నారాయణరెడ్డి, ఉదయరాజ్, కందస్వామి, శంకర్, ప్రసాద్ తెరవెనుక కృషి చేస్తున్నారు. ఏప్రిల్ 26 నుండి మే 20 వరకు గుంటూరుజిల్లా చిలకలూరిపేట వద్ద జరిగే మొదటి షెడ్యూల్‌లో మూడు వంతులకు పైగా తయారవుతుందని నిర్మాతలు తెలియజేశారు.



'పత్యం–శివం'లో ఒక సన్నివేశం

## జే గంటలులో ఊహాగానం

రాజా (రాంజీ) మెరుపులా మాయమయ్యే తన ఊహా సుందరి (ముచ్చెర్ల అరుణ) కోసం అరకు లోయలో వెంటాడుతూ తిరుగుతున్నాడు... ఆమెను దర్శించబోయేలోపున పచ్చపచ్చని తోటల్లో–పసుపుపచ్చని చీరలో – మరో రూపంలో కనిపించింది. ఆమెనే అనుసరించసాగాడు... వెంటనే అంతర్థానమై మళ్ళీ మరో రూపం... ఎక్కడివో ఆ సిగ్గుల దొంతర్లు! ఏ పువ్వులవో ఆ నిశ్శబ్దమైన నవ్వుల జల్లులు... మనోవేగంకన్నా వేగంగా మూస్తోంది ఆ కాటుక రెప్పలను.

ఇంతకీ, ఎవరీమె? కులుకులమ్మ కన్నకూతురా? మెరుపులమ్మ మేనకోడలా ? ఎవరు ?

"కొలసిగ్గుల చెలిబుగ్గల తొలి ముగ్గులు తీర్చగా–
అరకన్నుల సిరివెన్నెల మది కిన్నెర మీటగా –
సందెగాలి తరగై, చందమామ తునకై,
విరిసే పున్నమిరెమ్మ...
ఎవరమ్మా ఈ కొమ్మ ?"

అని గానం చేస్తూ ఆమెనే అన్వేషించసాగాడు.

మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి, కె. నరసింహం నాయుడు సమర్పించే జ్యోతి చిత్ర వారి "జే గంటలు" చిత్రానికి విజయబాపినీడు కథ, ఆత్రేయ మాటలు, వేటూరి పాటలు రాశారు. మహదేవన్, గోపాలరెడ్డి, జి. జి. కృష్ణారావు, కె. పి. రమణమూర్తి, వంశీ, జి. కౌసలేంద్ర, యోగానంద్‌లతో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో కె. మురారి, విజయబాపినీడు నిర్మాతలు.

## పుష్పకల్యాణ చిత్ర

పి. సాంబశివరావు దర్శకత్వంలో డి. హనుమంతరావు నిర్మించే చిత్రానికి రాజన్–నాగేంద్ర సంగీత దర్శకులు.

## భోగభాగ్యాలులో త్రిశూల్ తడాఖా

దుష్టుల రహస్య స్థావరం ... ఓ గదిలో రాధ (శ్రీదేవి)ని రౌడీలు బంధిస్తూంటారు. మాలిని (హలం) మెట్లు దిగుతూ, "స్వాగతం, రాధాదేవీ! సుస్వాగతం!' అంది వెటకారంగా.

"నువ్వా!" అంది రాధ.

"ఎస్ ... మీ శ్రీవారి మాజీ ప్రేయసిని."

"నన్నెందుకు ఇక్కడికి రప్పించారు ?"

"చిన్న సంతకం అవసరమై ... ఇదిగో మీ చెక్‌బుక్," అంటూ మాలిని చెక్‌బుక్‌ను చూపించింది.

"నా చెక్‌బుక్ మీకెల్లా వచ్చింది ?"

"నడిచొచ్చిందిలే ... ఆస్తంతా చేజిక్కించుకున్నాను కదాన్న గర్వంతో మీ వారి అప్పులు తీర్చడానికి నిరాకరిస్తే లోకం సహించవచ్చేమో కాని, తన ప్రేయసిగా నేను సహించలేను. ఆయన అవమానపడితే భరించలేను. మర్యాదగా బ్లాంక్ చెక్‌మీద సంతకం చెయ్."


"నే చెయ్యను."

"మాటలతో నువ్వెందుకు చేస్తావే ?" అంటూ మాలిని, పక్కనున్న రౌడీతో "కత్తి తీసుకురా ! అమ్మాయిగారి గులాబి లాంటి చెక్కిళ్ళ మీద ఓ తుమ్మెద లాంటి సంతకం చేద్దాం," అంది. రౌడీ కత్తితెచ్చి ఇవ్వగానే, "సంతకం చేస్తావా? నన్ను చేయమంటావా ?" అంటూ కత్తి ఝుళిపించింది.

ఇంతలో "జై రావణా !" అని వినిపించింది.

అందరూ బిత్తరపోయి పైకి చూశారు. త్రిశూల్ కనిపించాడు. అతను మెరుపులా రౌడీల మీదికి దూకి, అందర్నీ చిత్తు చేశాడు. సమయానికి అతగాడు రాకపోతే, రాధ గతి ఏమై ఉండేదో !

కృష్ణ హీరోగా సి. చంద్రశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎస్. పరంధామరెడ్డి నిర్మించే ఎస్. ఎల్. మూవీస్ "భోగభాగ్యాలు"లో గుమ్మడి, నూతన్‌ప్రసాద్, గిరిబాబు, రావి కొండలరావు, శుభ, శ్రీలక్ష్మి, రాజ్యలక్ష్మి, జ్యోతిలక్ష్మి, జయమాలిని తక్కిన నటవర్గం. ఉషశ్రీ కథకు మోదుకూరి జాన్సన్ సంభాషణల కర్త. చక్రవర్తి సంగీత దర్శకుడు.



'చీపీ ఓ చీపీ'లో ఒక దృశ్యం




'అద్దాలమేడ'లో ఒక సన్నివేశం

## తారలు-తీరులు

★ ఆగిపోయిన ''అశ్విని'' అనే తమిళ పత్రికను నటి జయలలిత పునరుద్ధరించడానికి పూనుకుంది.

★ చంద్రకళ ఇప్పుడు నృత్యకళలో విశేషంగా కృషి చేస్తోంది. ఈమె అన్న విశాఖపట్నంలోని ఒక స్టార్ హోటల్ అధినేత. ఒక చెల్లెలు ఇండియన్ ఎర్‌లైన్స్‌లో ట్రాఫిక్ ఫ్లయిట్ అసిస్టెంటు. ఇంకో సోదరి సిండికేట్ బాంక్‌లో ఉద్యోగిని.

★ ''హై సే భీ హోతాహై'' అనే హిందీ చిత్రంలో అమోల్ పాలేకర్ సరసన అంబిక నటిస్తోంది. ఈమె తీరిక సమయాల్లో తబలా నేర్చుకుంటోందిట.

★ ''శివాజీగణేశన్‌గారితో ఇంతవరకు మాట్లాడలేదు. సావిత్రిగారిని ఇంతవరకు చూడలేదు,'' అందట సరిత.

★ నటి పద్మప్రియ చక్కగా వీణ వాయిస్తుంది. కోమలవల్లి వద్ద వయొలిన్ కూడా నేర్చుకోవడం మొదలెట్టిందట.

★ సుజాత చేతిలో తరచు ఒక బవుండ్ పుస్తకం కనిపిస్తూంటుంది. ''మనశ్శాంతి కోసం అప్పుడప్పుడు శ్రీరామ జయం రాస్తూంటాను. యాభై, వంద చొప్పున రాస్తూంటాను. ఒకరోజు వెయ్యికి పైగా రాశాను కూడా,'' అందామె.

★ బి. ఎస్.సి పాసయిన అమితాబ్‌బచ్‌చన్ స్వయంగా మేకప్ చేసుకుంటాడు. సంగీత ప్రియుడు. ఎం. ఎస్. సుబ్బలక్ష్మి పాడిన కర్నాటక సంగీతం నుంచి పాప్ మ్యూజిక్ వరకు ఎన్నో కేసెట్లు ఇతని వద్ద ఉన్నాయి.

★ స్మితాపాటిల్ ఒకప్పుడు బొంబాయి టి. వి.లో వార్తలు చదివేది.

★ మనోజ్‌కుమార్ ''క్రాంతి'' చిత్రాన్ని విఖ్యాత దర్శక నిర్మాత శాంతారాం జన్మ దినోత్సవాన ప్రారంభించాడు. నెహ్రూజీ వర్ధంతి రోజున విడుదల చేయాలనుకుంటే వీలు కాకపోయింది. ఆ తర్వాత సుభాష్ చంద్రబోస్ వర్ధంతినాడు విడుదల చేయాలనుకున్న నిర్ణయమూ ఫలించలేదు. చివరికి హఠాత్తుగా ఒకరోజు విడుదల చేశాడు. అది నటుడు వినోద్ మెహ్రా పుట్టినరోజయి కూర్చుంది!

## విదేశ చిత్ర వార్తలు

★ ''అవార్డు అందుకోవడమా, జైల్లో పడడమా?'' అనే సందిగ్ధావస్థలో పడ్డాడు విశ్వవిఖ్యాత చలన చిత్ర దర్శకుడు రోమన్ పోలాన్‌స్కి. లోగడ ''నైఫ్ ఇన్ ది వాటర్, రోస్ మేరీస్ బేబీ, చైనా టౌన్'' వగైరా చిత్రాలకు ప్రతిభావంతంగా దర్శకత్వం నెఱపిన ఇతను ఇటీవల రెండు ఆస్కార్ అవార్డులకు అర్హుడయ్యాడు. కాని, 1979లో యునైటెడ్ స్టేట్స్‌లో ఒక మైనర్ బాలికకు మానభంగం కలిగించాడనే నేరంమీద జైలుశిక్ష తప్పించుకునేందుకు ఫ్రాన్స్‌కు పారిపోయి, అక్కడే స్థిరపడిపోయాడు. ఇప్పుడు ఆ ఆస్కార్ అవార్డులు అందుకోడానికి స్టేట్స్‌కు ఎలా వెళ్ళగలడు — పాపం!

★ 'వీడియో — డిస్కు'లను అమెరికన్‌లు కనుగొన్నారు. దీనిని ఒక ప్రత్యేకమైన రికార్డ్ ప్లేయర్ మీద 'ప్లే' చేస్తూ టి. వి. కి కనెక్ట్ చేస్తే, శబ్దంతోపాటు చిత్రం కూడా టి. వి. స్క్రీన్‌మీద కనిపిస్తుంది. ఇవిగనుక ఇండియాకు వస్తే, గ్రామఫోన్ డిస్కులు భూతకాలంతో కలిసిపోతాయి!



# ఋణం

**ఎమ్.హరి**

"మీకు గుంటూరు నుంచి ట్రంక్ కాల్ వచ్చింది సార్" అని ప్యూన్ చెప్పగానే, ఎవరు చేసివుంటారు చెప్మా అని కేశవరావు ఆలోచిస్తూ సీట్లోంచి లేచి "వొక్కక్షణం ... ఇప్పుడేవస్తాను" అంటూ తన ఎదుట కూర్చున యాదగిరికి చెబుతూ మేనేజర్ గదిలోకి వెళ్లాడు.

"హలో కేశవరావు స్పీకింగ్" అంటూ రిసీవర్ అందుకున్నాడు.

"పెద్దన్నయ్యా ... నువ్వేనా మాట్లాడేది ... నేనేరా గోవిందాన్ని ... అవున్రా అర్జంట్‌గా ఫోన్ చేయవలసిన అవసరం వచ్చింది. నాన్నకి లాటరీలో పదీ లక్షల ప్రైజ్ వచ్చింది ... నువ్విక్కడకి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయి. లాటరీ టికెట్ ఆం పది లక్షలు ... ఆం బొంబాయి వెళ్ళాలి. నువ్వు వెంటనే రావాలిరా. పది లక్షల విషయం తెలిసీ తెలియగానే మన పెద్దబావగారు తనకి పదేళ్ళ క్రితం రావలసిన కట్నకానుకల వివరాలు ఏకరువు పెడుతూ వాటికి వడ్డీలు కడుతూ ఇక్కడే తిష్ఠవేశారు. ఇక మన రెండో బావగారు తండ్రి స్వార్జితంలో కొడుకులతో సమానంగా కూతుళ్ళకి హక్కువుందని వాదిస్తున్నారు. నాకంతా అయోమయంగావుంది. నేనిప్పుడు ఇక్కడే వున్నాను. నువ్వు వెంటనే రావాలి ... రేపటికల్లా వచ్చేయ్."

తమ్ముడి మాటలతో వొక క్షణ కాలం చలన రహితుడైనాడు కేశవరావు. సాలోచనగా రిసీవర్ పెట్టేసి "సార్ నేను అర్జంట్‌గా గుంటూరు వెళ్ళాలి... మా నాన్నగారు నన్ను చూడా లంటున్నారుట... పెద్దవయస్సుగా..." అంటూ మాటల్ని నాన్చేస్తూ శెలవు చీటీ గీకేసి మేనేజర్ కిచ్చేసి గబగబా తన సీటు దగ్గరకి వచ్చాడు. ఆఫీసు జనాభాని పోగేసి తన యింటి గొప్పతనాన్ని అభినయ పూర్వకంగా వర్ణిస్తున్న యాదగిరిని చూడగానే అతనికి వొళ్ళు మండింది.

"యాదగిరిగారూ... మీ యింటిని గురించి యిక పదిమందికి చెప్పవలసిన పనిలేదు. మీ యింటిని నేనే కొంటాను. నాక్కొంచెం వ్యవధి కావాలి—" అంటూ యాదగిరిని రోడ్డుమీదికి తీసుకువచ్చాడు కేశవరావు. యాదగిరి ముఖంపై రంగులు మారుతున్నాయి. కేశవరావు తాపీగా సిగరెట్ వెలిగించి "నాకిప్పుడే ఫోన్ వచ్చింది. ఈ రాత్రికి గుంటూరు వెళ్ళాలి... అనుకోకుండా మా బంధువుల ఆస్తి నాకు కలిసివచ్చింది. వొక నెల రోజుల లోపల మీ యిల్లుని నేనే కొంటాను" అంటూ ఆగాడు.

"కేశవరావుగారూ... నెల రోజులు ఆగడం కష్టమండి. నేను మీకైతే యనభైకి యిస్తానన్నాను గానీ తొంభై వేలకి మా యిల్లుని కొనడానికి చాలామంది పోటీలు పడుతున్నారు. మీకు మాట

యిచ్చాను గాబట్టి యిసభై మీదే, నేనింకా వున్నాను. మీరేమో లేటు చేస్తున్నారు. ముందు అడ్వాన్సుగా పదివేలు యివ్వండి... కాగితాలు రాసుకుందాం –" వ్యాపార ధోరణిలో మాట్లాడుతున్నాడు యాదగిరి.

ఆలోచిస్తున్నాడు కేశవరావు. చిక్కడపల్లి సెంటర్‌లో వుందా యిల్లు. తాను వుంటూ అయిదు వందల అద్దె చాలా సులభంగా సంపాదించ వచ్చును. ఆఫీసులో లోన్ పెట్టి యితరత్రా అప్పులు చేసి ఆ యిల్లుని కొనాలనుకున్నాడు. ఇప్పుడు అకస్మాత్తుగా లాటరీ డబ్బు రాబోతున్నది. ఎంత లేదన్నా తన షేరు రెండు లకారాలకి తగ్గదు. అడ్వాన్సు యిచ్చేవరకు యాదగిరి ఆగేట్లుగా లేదు. తానేం చేయాలి? తల తాకట్టుపెట్టైనా అడ్వాన్సు యివ్వాలి... ఆ యిల్లుని దక్కించుకోవాలి. "యాదగిరిగారూ... సాయంకాలానికి పదివేలు యిస్తాను. కాగితాలు అవీ రెడీగా వుంచండి" అంటూ ఆఘమేఘాలమీద యింటికి వెళ్ళాడు.

ఇంటికి వెళ్ళీవెళ్ళగానే విషయాన్నంతా భార్యకి వివరించాడు. బాంక్ పాస్‌బుక్ తీసుకున్నాడు. తాకట్టు పెట్టడానికి భార్య నగలు అడిగాడు.

'పోస్ట్' అనే కేక రాబోయే లక్షలు గురించి చర్చించుకుంటున్న ఆ భార్యాభర్తలకి వినబడలేదు.

'మీ మీటర్ రీడింగ్ చూడాలి... మీ గాస్ స్టౌవ్ బాగుచేయాలా?... అయ్యగారు పంపించారు. రేషన్ కార్డూ డబ్బూ యివ్వండి... పంచదార తెస్తాను...' అని మాయమాటలతో మోసం చేసి చిల్లరమల్లర దొంగతనాలు చేసే దారినపోయే దానయ్య కంట్లో పడింది వీధి గేటు ముందున్న కార్డు. దానయ్య అనాలోచితంగా ఆ కార్డుని తీసి గబగబా చదివాడు—చిరంజీవి కేశవరావుని దీవించి మీ నాన్న వ్రాయునది... ఉభయ కుశలోపరి... నేను కొన్న లాటరీ టికెట్‌కి పది లక్షల ప్రైజ్ వచ్చింది. నా ఆరోగ్యం బాగా దెబ్బతింది. ఈ వయస్సులో బొంబాయి వెళ్ళి లాటరీ టికెట్‌ని కాష్ చేసే స్థితిలో లేను. నువ్వు వెంటనే రావలెను. మాధవుడికి కూడా జాబు రాశాను. గోవిందు యిక్కడే వున్నాడు...

దానయ్య మస్తిష్కం చాలా త్వరగా పనిచేసింది ఈ లాటరీ టికెట్‌ని తాను దక్కించుకుంటే... తన వొక్కడివల్లా అవుతుందా? అందులో తనకి గుంటూరు కొత్త... అక్కడ తన ఫ్రెండ్స్ కనబడకపోతారా... ముందీ కేశవరావుని ఫాలో చేయాలనుకుంటూ ఆ కార్డుని కిటికీలోంచి లోపలికి విసిరేశాడు.

*　　　*　　　*

"ఆరేయ్ ఋషి... ఇదిగోరా నువ్వడిగిన అయిదువేలు. మా షాపు తాకట్టుపెట్టి తెచ్చాను. నన్నిక నీటముంచినా పాలముంచినా నీదే భారం –" అంటూ గోవిందు డబ్బుని టీపాయ్‌మీద పెట్టాడు. అతనూ ఋషీ బాల్యస్నేహితులు. ఇద్దరికీ చదువు అంటలేదు. గోవిందుకి బెజవాడలో ఫ్యాన్సీ షాపు వుంది. ఋషి సినిమా రంగంలో సత్రకాయలా బ్రతుకుతున్నాడు.

"గోవిందూ! ఈ ప్రపంచంలో లాభసాటి వ్యాపారం సినిమా. నా దగ్గర కథా, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, పద్యాలు అన్నీ రెడీగావున్నాయి. ఈ అయిదువేలతో పత్రికా ప్రకటనలు యిస్తాను. పైసా ఖర్చు లేకుండా నటీనటులు వస్తారు. నేనే డైరెక్టర్ని... ఇక నీకు ఫిలిం ఖర్చు మినహాయించి ఇంకో ఖర్చువుండదు. మీ నాన్నగారి లాటరీ డబ్బు రాగనే షూటింగ్ ప్రారంభిద్దాము. జిల్లాలవారిగా అమ్మేద్దాం ... ఎలా వుంది నా అయిడియా" అంటూ గడగడా విస్కీ తాగేశాడు ఋషి. అది హోటల్ రూం. ఫ్యాన్సీ గూడ్స్ వ్యాపారంతో విసిగిపోయిన గోవిందుకి సినిమాలు తీసి లక్షలకి లక్షలు సంపాదించాలనే పేరాశవుంది. తండ్రికి పది లక్షలు వస్తున్నాయని తెలిశాకా అతని నోరూ, కాలు వూరుకోలేదు. ఋషి వలలోపడ్డాడు చివరికి.

*　　　*　　　*

బ్యాంక్‌లో వున్న ఆరువేలు క్యాష్‌చేసి, నగల్ని నాలుగువేలకి తాకట్టు పెట్టి యాదగిరికి పదివేలు ఇచ్చాడు. నెల రోజులలోగా మిగతా పైకం యివ్వలేని పక్షంలో అడ్వాన్సుని వదులుకుంటానని కాగితం కూడా రాసిచ్చాడు కేశవరావు.

నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి తెల్లారకుండానే బెజవాడ చేరాడు. గుంటూరు ట్రైన్ కోసం ప్లాట్‌ఫారం మారుతూవుంటే అతని తమ్ముడు కుటుంబ సమేతంగా కనబడ్డాడు.

"మాధవా ... గుంటూరుకేనా? కాకినాడ నుంచేనా రావడం" అంటూ ప్రశ్నించాడు కేశవరావు.

"ఓ ... నువ్వా అన్నయ్యా ... నాన్నగారి కెలా వుంది ... మా తోడల్లుడి మేనకోడలు పెళ్ళికోసం నాలుగురోజుల క్రితం బెజవాడ వచ్చాం ... ఇప్పుడు తిరుపతి వెళ్తున్నాం" అన్నాడు మాధవ తన మామూలు ధోరణిలో.

పెళ్ళాం చేతిలో కీలుబొమ్మా, జీతం కన్నా పై ఆదాయం ఎక్కువని నాన్న మాధవకి ఉత్తరం రాయలేదా? ... అన్నట్లు వీళ్ళు కాకినాడని వదిలి నాలుగురోజులు దాటింది. వీళ్ళకి విషయం తెలిసి వుండదు. తానిప్పుడు పదిలక్షల విషయం చెప్పకపోతే రేపు అల్లరి పడవలసివస్తుంది. అందులో తన మరదలు నోరు మంచిదికాదు. ఆమె నోటికి భయపడి తాను గుంటూరు వెళ్తున్న కారణం వివరించాడు కేశవరావు.

"అయితే పదండి బావగారూ ... మేం కూడా వస్తాం –" అంటూ అందుకుంది మాధవస్వామి శ్రీమతి.


"తిరుపతికి బయలుదేరాం ... ఆ స్వామికి కోపం వస్తుంది" అంటూ నసిగాడు మాధవ. ఇప్పుడు గుంటూరు వెళ్తే అనవసరంగా డబ్బు ఖర్చు అవుతుంది. తాను వెళ్ళకపోయినా తన వాటా తనకి వస్తుంది. రాకపోతే భార్య నోరు వుంది, కోర్టులు వున్నాయి అని [illegible]లో తాను తర్జన భర్జన పడుతున్నాడు.

"పది లక్షలు మనచేతికి రాగానే ఆ స్వామికి మీ తలనీలాలూ, నిలువుదోపిడీ ఇస్తానని ఇందాకే మొక్కుకున్నాను" అంటూ భక్తిపారవశ్యంతో చేతులు జోడించి కళ్ళు మూసుకుంది.

"కొంప ముంచావుకదే ... నీ వొంటిమీద అయిదువేల నగలున్నాయి ... పిల్లలకి రెండువేల–" అతని మాటలకి అడ్డువస్తూ ... "తప్పు ... తప్పు .. అపరాధం క్షమించు స్వామి ... ఈ నగలు ఇచ్చినంత మాత్రాన మనమేం బీదవాళ్ళం కాము లెండి ... పదండి ... ట్రైన్‌కి టైమ్ అవుతోంది –" అంటూ తొందర పెట్టింది అతని భార్య.

*　　　*　　　*

"బ్రాడీపేట నాల్గోలైను పన్నెండో అడ్డరోడ్డు" అని మననం చేసుకుంటూ అన్నదమ్ములు ఎక్కుతున్న రిక్షాల్ని చూస్తున్నాడు దానయ్య. "గురూ! మా దేశానికి వచ్చావేంటి? హైద్రాబాద్‌లో బిజినెస్ బాగాలేదా?" అంటూ



## కార్టూనిస్టులకు సూచనలు!

- ★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి
- ★ ప్రతి కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.
- ★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!
- ★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగా వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.
- ★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.
- ★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారువారాలు పట్టవచ్చు.
- ★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.
- ★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.
- ★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతి కించిన కవరు జతవేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

– సం॥



సీనయ్య పలకరించేసరికి బాహ్య లోకంలోకి వచ్చాడు. అతనూ, సీనయ్య జైల్‌మేట్స్. జాయింట్‌గా అయిదారు దొంగతనాలు చేశారు. సీనయ్యని చూడగానే ప్రాణం లేచివచ్చింది దానయ్యకి. ఇద్దరూ పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ స్టేషన్ ఆవరణ దాటి వోవర్‌బ్రిడ్జి ఎక్కారు. సన్నసన్నగా తాను గుంటూరు వచ్చిన కారణం చెప్పాడు దానయ్య. "పెద్ద ప్లానులోనే వున్నావే... మనం వాళ్ళని బాగా వాచ్ చేయాలి..., ఆ లాటరీ టికెట్‌ని కాజేయడం సులభమేగానీ కాష్ చేసుకోవడం కష్టం... పెద్దవాళ్ళ అండ వుండాలి... పది లక్షలా... మా బాస్‌కి చెప్తాను... అతనికి తెలిసిన పెద్ద తలలు చాలా వున్నాయి." అంటూ ఏదో చెబుతున్నాడు సీనయ్య.

* * *

నారాయణగారు రిటైరై ఆరు సంవత్సరాలు దాటింది. ముగ్గురు మొగపిల్లల్నీ, యిద్దరు ఆడ పిల్లల్ని పెంచి పెద్దచేసి చదువులు చెప్పించి పెళ్ళిళ్ళు చేయడానికి ఆయన సంపాదన సరిపోలేదు. పిత్రార్జితం అమ్మారు. చివరికి మూడు గదుల చిన్న పెంకుటిల్లూ, రెండు వంగల ఫించను, రోగిష్టి భార్యా ఆయనకి మిగిలారు. పిల్లలందరూ తలోచోటా వుంటూ తనకి పైసా సహాయం చేయకపోయినా కనీసం తన యోగక్షేమాలు విచారించకపోయినా ఆయన కినుక పడలేదు. ఎవరి కుటుంబాలు వారివి. ఎవరి కష్టాలు వారివి అని సర్దిచెప్పుకునేవారు. అయినా తాను కన్నవారిపై వున్న ప్రేమ తమని కన్నవారిపై వుంటుందా అని రాజీపడేవారు.

ఇప్పుడు ఆ యిల్లు పెళ్ళివారి యిల్లులా కళకళలాడుతున్నది. కొడుకులు, కోడళ్ళూ, కూతుళ్ళు, అల్లుళ్ళూ వాళ్ళ పిల్లలతో చాలా సందడిగా ఆనందంగా వుందా యిల్లు. కాని నారాయణగారు వంటింట్లో యింకా నిత్యపూజలోనే వున్నారు. ఆయన భార్య లక్షమ్మ మడితో వంట చేస్తున్నారు. ప్రతీవాళ్ళు వచ్చి ఆవిడ దగ్గర అటెడెన్స్ వేయించుకుని వెళ్తున్నారు.

గోవిందు, అన్నలకి తండ్రి రాస్తున్న పద్దు పుస్తకాన్ని, లాటరీ ఫలితాలు వేసిన ఆరు దిన పత్రికల్ని చూపిస్తున్నాడు. ఇంటి ఖర్చుని చాలా వివరంగా రాసే అలవాటు వుంది నారాయణగారికి. రెండు నెలల క్రితం ఆయన కళ్ళజోడు క్రిందపడి పగిలింది. కొత్తది కొనాలనుకుంటూనే కాలక్షేపం చేస్తున్నారు. ఆయన ఖర్చు వివరాలు చెబుతూంటే లక్షమ్మ వ్రాశేవారు.

తల్లి రాసిన ఖర్చు వివరాలు చదువుతున్నాడు గోవిందు. "8–11–80 : కరెంట్ బిల్ సెప్టెంబరు : నెం. 88480 రూ 6–20. లాటరీ టికెట్ నెం. ఎఫ్ ఎల్ 00420; ఫలితం తేది 2–12–80. వెల రూపాయి. ఇంటి పన్ను బిల్ నెం. 4387 రూ 67–00 ... ఇక దినపత్రికల్ని చూడండి ... రిజల్ట్ చూడండి."

అందరూ ఆత్రుతగా వింటున్నారు.

"అందరూ వచ్చేశారే...కేశవా ... అమ్మాయి రాలేదేం –" అంటూ వరండాలోకి వచ్చారు నారాయణగారు. అందరూ ఆయన చుట్టూ చేరి యోగక్షేమాలు తరిచి తరిచి విచారించారు.

"అది బైట చేరింది నాన్నా ... ఈ రోజే నీళ్ళు ... రేపటికల్లా వస్తుంది" అప్పటికే భార్యకి టెలిగ్రాం యిచ్చాడు కేశవరావు.


"మిమ్మలందర్ని ఇలా చూస్తూంటే నాకు చాలా సంతోషంగా వుందిరా ... ఈ ప్రాణం ఇక పోయినా ఫరవాలేదు. నాకు పది లక్షల ప్రైజ్ ప్రతీనెలా వస్తే ఎంత బాగుంటుందో–" అంటూ కుర్చీలో కూర్చున్నారు. లంచాలు తీసుకోవడం, జూదం, లాటరీలు వొకే కోవకి చెందినవని ఆయన అభిప్రాయం. కష్టపడకుండా డబ్బు సంపాదించే మార్గాలంటే ఆయనకి ఏవగింపు ఎక్కువ. ఆయన ఆ రోజు లాటరీ టికెట్‌ని కొనేవారుకాదు. ఫించను తీసుకుని నోట్లు లెక్కపెడుతూంటే "సార్ ... 2–12–80న డ్రా సార్ ... పది లక్షల ప్రైజ్ సార్" అంటూ పన్నెండేళ్ళ కుర్రాడు వెంటపడితే మొదట్లో విసుక్కున్నారు. "మీరో టికెట్ తీసుకోండి సార్. లక్కీ నెంబరు 00420సార్... నేను వొక టికెట్ కూడా అమ్మకపోతే మా అయ్య అన్నంపెట్టడు సార్. నేను అన్నం తిని రెండు రోజులయింది–" అని వాడు అతిప్రాధేయపూర్వకంగా అర్థించేసరికి ఆయన కొంచెం జాలిపడ్డారు వాడి అవతారం చూసి. లోతుకుపోయిన కళ్ళూ, పది లంకణాలు చేసిన గొంతూ, మాసికలేసిన బట్టల్ని చూడగానే ఆయన చలించారు.రెండురూపాయిలేకదాని వాడిపై దయతలిచి టికెట్ తీసుకున్నారు. వాడు పరుగులాంటి నడకతో ఆనందంగా వెళ్ళాడు. వాడి సంతోషం ఆయనకి బాగా సంతృప్తి నిచ్చింది. అసలు వాడి ఆనందానికి కారణం వూహించే స్థితిలో ఆయన లేరు. టికెట్ మాత్రం జేబులో వుంది. ఇంటికి వచ్చీరాగానే దాన్ని భద్రపరిచారు.

"కేశవా... మీ నాన్న ఎంత చిక్కిపోయారో చూశావా ? రెండు నెలల నుంచి కళ్ళజోడు లేకుండా కాలక్షేపం చేస్తున్నారు. మీ నాన్నకి చూపు బాగా మందగించింది. డాక్టర్ దగ్గరకి వెళ్ళండీ అంటే యింటిపన్ను కట్టాలి. వంట గదిలో సూర్యుడూ చంద్రుడూ వుంటున్నారు... పెంకులు మార్చి మళ్ళీ కప్పించాలని డబ్బుకూడ పెడుతున్నారు. లెక్కలు నేనే రాస్తున్నానుగా... పది రోజుల క్రితం మీ నాన్నకి జ్వరం వస్తే అందరికీ ఉత్తరాలు రాశాను... ఎవరూ రాలేదు. కానీసం కార్డుముక్క కూడా రాయలేదు. పది లక్షలు వచ్చేసరికి మీకు ప్రేమలు పుట్టుకువచ్చాయి" అంది నిష్ఠూరంగా, బాధగా, కోపంగా లక్షమ్మ.

"మీ ఉత్తరం నాకు అందలేదమ్మా" అంటూ అబద్ధాన్ని గట్టిగా చెప్పాడు కేశవరావు. అతనప్పుడు ప్రమోషన్ హడావిడిలోవుండి, జ్వరమేగా! తగ్గిపోతుందని నిర్లక్ష్యం చేశాడు.

"నాకు శెలవు దొరకలేదమ్మా –" అంటూ మాటల్ని నాన్చాడు మాధవ.

"అవును అత్తయ్యగారూ ... అప్పుడు మీ అబ్బాయికి ఆఫీసు ఇన్‌స్పెక్షన్" అంటూ వత్తాసు పలికింది అతని భార్య.



లిమ్కాతో అనుక్షణం
సేదతీరును మరుక్షణం
లిమ్కా, జమైకన్ నిమ్మ మరియు సిసిలియన్ నిమ్మపళ్ల పుల్లని, తియ్యను రుచి, సువాసనల సంగమం. బాక్టీరియా రహిత పానీయం. మీ దాహం తీర్చడానికి దీనిలో 'ఐసోటానిక్' లవణాలున్నాయి. విటమిన్ సి కూడా. కాలరీలు కావాలనుకునేవారు ఇతర పానీయాలకు బదులు లిమ్కానే ఎంచుకుంటారు.
లిమ్కా, మీ ఇంటిల్లిపాదినీ రంజింపజేసే అన్ని వేళలా మీ సేదతీర్చే పానీయం—ఇంటా, బయటా కూడా.
ఈతకొట్టి సైకొచ్చాకా, ఇష్టంతో తాగేది లిమ్కా.
ఈత కొట్టాక సేదతీర్చే గుటక.
బాక్సింగ్ వీరులు మెచ్చేది, లిమ్కా వారికి నచ్చేది.
పోటీ తర్వాత సేదతీర్చే పానీయం.
Limca
సైకిలు తొక్కే సమయం, లిమ్కా పానం రసమయం.
షికారు తర్వాత సేదతీర్చే పానీయం.
పిక్నిక్ సరదా కిలకిలలు, లిమ్కా నవ్వుల గలగలలు.
బయటకు వెళ్లినప్పుడు సేదతీర్చే పానీయం.
కేంటీన్ కబుర్ల సమయంలో, మెదులును లిమ్కా మదిలో!
కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ తాగే పానీయం.
లిమ్కా
నిమ్మ కాయ నీరులా మజా నివ్వగల పానీయం
RADEUS/PE/L-2-8

"అత్తయ్యగారూ... మీ అబ్బాయి రాకపోవడానికి కారణం నేనే. నాకు నెల రోజులు నుంచి వెన్నులో నెప్పి. గుండెల్లో మంట. బలహీనత... నాకు మందులూ, యింటి పనులు, షావుతోనే మీ అబ్బాయికి సరిపోయేది –" అంటూ అందమైన అబద్ధాలు చెప్పే గోవిందు భార్య అతను వెళ్తానంటే... మీరెందుకండీ వెళ్ళడం... మీకన్నా యిద్దరు పెద్దాళ్ళు వున్నారు. బాగా సంపాదిస్తున్నారు... వాళ్ళు చూసుకుంటారని... అనవసరపు ఖర్చు ఎందుకని గదమాయించింది.

"నేను వచ్చేవాణ్ణే అత్తయ్యగారు... పల్లెటూళ్ళో ప్రాక్టీసు. ఒక్క రోజు యింటివగ్గర లేకపోతే జనం గగ్గోలుపెడతారు...మీరు ఆ రోజుల్లో నా కట్నం తాలుకు డబ్బంతా యిచ్చివుంటే ఈ వూళ్ళోనే హాయిగా ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టేవాడ్ని –" అంటూ లౌక్యంగా మాట్లాడుతున్న ఆ ఇంటి పెద్దల్లుడు ఆర్. ఎమ్. పి.గా పనిచేస్తున్నాడు.

"నాన్నా ... నువ్వేం అనుకోనంటే వొక మాట ... మీ అల్లుడిగారికి రాకరాక వొక కేసు వచ్చింది. మీకు జ్వరంగా వుందని తెలిసిన రోజుల్లోనే ఆయన కోర్టుకి వెళ్ళవలసి వచ్చింది. ఆ కేసు ఏమిటో తెలుసా నాన్నా. తండ్రి ఆస్తిలో కూతుళ్ళకి హక్కువుంది –" అంటూ అల్లిబిల్లి కథలు చెబుతూ తన అసలు కథని నర్మ గర్భంగా దాచింది రెండో కూతురు. ఆవిడ భర్త ప్రాక్టీసులేని లాయర్.

"గతం గతః...ప్రస్తుత సంగతి ఆలోచించండి. లాటరీ టికెట్ నా దగ్గరవుంది. బొంబాయి వెళ్ళాలి. నా దగ్గర నయాపైసా లేదు ... మన కుటుంబ సభ్యులు అందరం కలిసి బొంబాయి వెళ్ళి ఆ డబ్బు తీసుకుని దాంతో ముందు ఈ దేశాన్నంతా తిరగాలని నాకుంది" అంటూ తన ఎదలోని కోరికని వ్యక్తపరిచారు నారాయణగారు.

"బ్రహ్మాండంగా వుంది నాన్నా మీ ప్లాను ... నేనో నెలరోజులు శెలవు పెడతాను ..." అంటూ అందుకున్నాడు కేశవరావు.

"అయిడియా బ్రహ్మాండంగానే వుంది ... బొంబాయికి మనందరం వెళ్ళి అక్కడ వారం పదిరోజులు వుండాలంటే కనీసం నాలుగువేలు కావాలి ..." అంటూ సంశయం వెలిబుచ్చారు.

"ఆ ఖర్చు మాకు వదిలేయండి–" అంటూ ముందుకు వచ్చారు అల్లుళ్ళు, మావగార్ని మంచి చేసుకోవాలనే ధోరణిలో.

"నాన్నా! ముందు కళ్ళజోడు తీసుకుందాం పద ... డాక్టర్ దగ్గరికి వెళ్దాం" అంటూ తొందర చేశాడు గోవిందు.

"అలా చూస్తూ వూరుకుంటారేమిటండీ – ఈ చలికాలంలో ఈ ఇంట్లో ఎలా వుండగలం ? వెంటనే మంగుళూరు టైల్స్ తెప్పించి..." మాధవస్వామి భార్య గొంతు విప్పి ఏదో అంటున్నది.

"మేం టికెట్లు తీసుకుంటాం –" అంటూ అల్లుళ్ళు లేచారు.

"మీ యిష్టం ... అరేయ్ మాధవా ... ఇంటి సంగతి కొంచెం చూడరా ... గోవిందూ



డాక్టర్ దగ్గరకి వెళ్దామా" అని నారాయణగారు అంటూంటే కేశవరావు కొంచెం చిన్నబుచ్చుకున్నాడు.

* * *

ఎక్కువ వడ్డీలకి ప్రోనోట్లు రాసి అప్పులు తెచ్చి బొంబాయి ప్రయాణానికి బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేస్తున్నారు ఆ యింటి అల్లుళ్ళు. నిలువుదోపిడి వగల్ని తాకట్టుపెట్ట సిమెంట్, ఇసుకా, పెంకులూ వగైరాలు తీసుకుని యింటిపని చేయిస్తున్నాడు మాధవ. డాక్టర్ రాసిన మందులూ, కళ్ళజోడు కొని చేతులు కడుక్కున్నాడు గోవిందు. చేతులు ముడుచుకుని కూర్చోకుండా ఆ యింటి పెద్దకొడుకులా కర్రపెత్తనం చేస్తున్నాడు కేశవరావు.

దానయ్యా, సీనయ్య ఆ యింటిమీద కన్నేసి ఎప్పటికప్పుడు విషయాల్ని సేకరిస్తున్నారు. వాళ్ళ బాస్‌కి రిపోర్టు చేస్తున్నారు. లాటరీ టికెట్ ఎక్కడుందో, ఎవరిదగ్గరుందో వాళ్ళకి అంతుబట్టడం లేదు.

ఆ రోజు నారాయణగారి కుటుంబం బొంబాయి వెళ్తున్నదని తెలిసి వాళ్ళ యింటిముందే తచ్చాడసాగారు చోరద్వయం. నారాయణగారి యిల్లు చాలా

> **రచయితలకి మనవి**
>
> ★ కాగితానికి ఒక వైపునే సిరాతో రచనలు వ్రాసి పంపవలసిందని అన్నిరకాల రచనలు పంపే రచయితలకి మరోసారి మనవి చేస్తున్నాము.
>
> ★ గేయాలు, కార్టూన్‌లు చాలా యెక్కువ సంఖ్యలో మా కార్యాలయం చేరుతూంటాయి కనుక వీటి పరిశీలన వెన్వెంటనే జరుగదు. — సం॥

హడావిడిగా వుంది. లాటరీ టికెట్‌ని చూడాలని అందరికీ వుంది. కాని ఆయన్ని అడగాలంటే భయం. చివరికి ధైర్యం చేశాడు కేశవరావు. "రెప్పపాటు కాలంలో దొంగతనాలు జరుగుతున్నాయి నాన్నా... మన జాగ్రత్తలో మనం వుండాలని అడుగుతున్నాను. ఎక్కడ దాచావు నాన్నా."

"పంచాంగంలో పెట్టారా..." అంటూ అల్మారాలోంచి పంచాంగాన్ని తీశారు. పంచాంగం పేజీలు తిరగేసి లాటరీ టికెట్‌ని తీశారు. చూశారు. కళ్ళజోడు లేకుండా చూశారు. టికెట్‌మీది అంకెలు మసక మసకగ్గా కనబడ్డాయి. కళ్ళజోడు పెట్టుకుని చూశారు... ఆ కుర్రాడు, ఆ లాటరీ టికెట్లు అమ్మే కుర్రాడు ఎందుకు నవ్వుకుంటూ పోయాడో ఆయనకిప్పుడు అర్థమయింది. ఆయన వొళ్ళు తూలింది.

"కేశావా... మాధవా... గోవిందా" అన్నారు బలహీనంగా నారాయణగారు.

"ఏమిటి నాన్నా... నాన్నా... నాన్నా..." అంటూ తండ్రిని పట్టించుకోకుండా లాటరీ టికెట్‌ని చూస్తున్నారు. కొడుకులు...కూతుళ్ళు... అల్లుళ్ళు... ఆ టికెట్ చేతులు మారుతున్నది.

మెరుపులా ఆ టికెట్‌ని చేజిక్కించుకున్నాడు దానయ్య. అతన్నెవరూ గమనించలేదు. కేశవరావుకి యాదగిరి కనబడుతున్నాడు. గోవిందుకి ఋషి యిచ్చిన పత్రికా ప్రకటన కనబడుతోంది. తల విముకుని వేంకటేశ్వరస్వామి ఫోటో వంక చూశాడు మాధవ. అల్లుళ్ళు జేబురుమాళ్ళు ముఖాలపై వేసుకున్నారు. వాళ్ళ భార్యలు కటికనేలమీద చతికిలబడ్డారు. పిల్లలు బొంబాయి ప్రయాణం గురించి కబుర్లు చెప్పుకుంటున్నారు. దానయ్యని ఎవరూ పట్టించుకోలేదు. అతన్ని వెంబడించలేదు. సీనయ్య మాత్రం అతిచురుగ్గా దానయ్య కాళ్ళకి బ్రేకులు వేసి క్రిందపడేసి ఆ లాటరీ టికెట్‌ని లాక్కుని పరిగెత్తాడు.

"ఏమిటండీ ఇలా అయిపోయారు ? అసలేం జరిగింది ? లాటరీ టికెట్‌ని తీసుకుని వాడు పరిగెడుతూంటే ఎవరూ వెంటపడరేం...అదేంటండీ అలా చూస్తారు ? నాకేదో భయంగా వుంది కేశవా... మాధవా... గోవిందా... రండిరా... మీ నాన్న..." లక్ష్మమ్మకి మాటలు రావడంలేదు.

స్ర్రుమని సెడన్‌బ్రేక్‌తో సీనయ్య పక్కనే ఆగింది కారు. "ఏమిటీ విషయం" అన్నాడు కారులోని సూట్‌వాలా.

"టికెట్ దొరికింది సార్" అన్నాడు సీనయ్య.

"ఏదీ... లోపలికిరా" కారు డోర్ తెరిచాడు సూట్‌వాలా – గుప్పెట్లోని టికెట్‌ని చూపిస్తూ కారు ఎక్కబోయాడు.

టికెట్ చేతులు మారింది. రివ్వుమని కదిలింది కారు. డోర్ సీనయ్యని వెనక్కి నెట్టింది. అతను వెల్లకిల్లా రోడ్డుమీద పడ్డాడు.

"ఎందుకే అలా ఏడుస్తావ్ ? ఈవేళ కాకపోయినా రేపైనా నా ప్రాణం పోవలసినదే. నా అనేవాళ్ళు దగ్గర లేనప్పుడు చనిపోతానేమోనని గతంలో చాలాసార్లు బాధపడ్డాను. ఇప్పుడు నాకేం లోటు లేదు. బాధలేదు. అందరూ నా దగ్గరే వున్నారు. కొడుకులూ, కోడళ్ళు, కూతుళ్ళూ, అల్లుళ్ళు, వాళ్ళ పిల్లలు... యింతకన్నా నాకేం కావాలి. నా ప్రాణం పోయినా ఫరవాలేదు. ఆ లాటరీ కుర్రాడు నన్ను మోసం చేసినా వాడికెంతో ఋణపడి వున్నాను..." అంటున్న నారాయణగారి ప్రాణం గాలిలో దీపంలా వుంది. అందరూ ఆయనచుట్టూ చేరారు. వాళ్ళ ఋణం తీరిపోయింది. ఆయన కన్ను మూశారు.

హోటల్ రూంకి వచ్చి సూట్‌వాలా బాస్‌కి ఫోన్ చేశాడు. "గుడ్ న్యూస్ బాస్! టికెట్ మన చేతికి వచ్చింది."

"అగ్గిపుల్లతో దాన్ని వెలిగించి సిగరెట్ కాల్చుకో. రెండు వేలు తగలేసి ఇనఫరమేషన్ బొంబాయి నుంచి తెప్పించాను. 2–12–80న డ్రా చేసిన పది లక్షల ప్రైజ్‌ని ఎవరో తీసుకున్నారుట. నీ దగ్గరున్నది అసలైన టికెట్ కాదు –" అంటూ చెడామడా తిడుతున్నాడు బాస్.

లాటరీ టికెట్‌ని పునః పునః చూశాడు సూట్‌వాలా. దానిమీద డ్రా తేది 2–12–79 అని వుంది. అతని తల గిర్రున తిరిగింది. గుమ్మం ముందు సీనయ్యా, దానయ్య నిల్చున్నారు. బాకీదారుల్లా నిల్చున్నారు. ★



మనోహరమైన
సరికొత్త రూపంలో...
POND'S VANISHING CREAM
POND'S VANISHING CREAM
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్
ఇప్పుడు
20 గ్రా. 40 గ్రాముల
రెండు నాజూకయిన
ట్యూబ్‌లలో పాండ్స్
వ్యానిషింగ్ క్రీమ్ *
HTM-PIL-2474
బయటకు సన్నగా కనిపిస్తే లోపల తక్కువ క్రీమ్ వున్నట్లు అర్థంకాదు. 70 గ్రాం, 40 గ్రాం. 20 గ్రాం సైజ్‌లలో జాడీలు వస్తున్నాయి. అందమైన అట్టపెట్టెలో వస్తున్న ఈ జాడీలు విరగవు మరియు తేలికయినవి.
మీ చర్మాన్ని ఎప్పుడు మృదువుగానూ, నున్నగానూ, తాజాగాను వుంచేటట్లు పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ అందించే వాగ్దానం. అది ఎప్పుడు కాపాడుతున్నది.
* కొన్ని ప్రదేశాలలో మాత్రమే లభిస్తుంది.
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్

# ఇదిగో!

## క్రొత్త ప్రెస్టీజ్





100% భద్రత

## అద్వితీయమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగిన క్రొత్త ప్రెస్టీజ్ మీరుకోన బోయే అతి భద్రమైన ప్రెషర్ కుక్కర్


ఆహార పదార్థములచే వెయిట్ వాల్వ్ మూయబడినచో మీ ప్రెషర్ కుక్కర్‌లో హెచ్చు ఒత్తిడి కలుగును. అట్టి సమయమున మీ కుక్కర్ భద్రత సేఫ్టీ ప్లగ్ మీదనే ఆధారపడియుండును మీ ప్లగ్ నఖిలీదై వుండవచ్చు. మీకు తెలియదు...ఎందువలనగా మీరు అసలు సేఫ్టీ ప్లగ్‌ను నఖిలీ ప్లగ్‌ను గుర్తించలేరు.

అందువలనే, పూర్తి భద్రత మనసులో ఉంచుకొని ఏమాత్రము ప్రమాదము జరగడానికి వీలులేకుండా, ఈ "క్రొత్త ప్రెస్టీజ్" రూపొందించాము. దీని అద్వితీయ గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ మీ కుక్కర్ భద్రతను ఎల్లకాలము కాపాడుతు సేఫ్టీ ప్లగ్ అవసరము లేకుండా చేస్తుంది.




### అద్వితీయమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ద్వారా క్రొత్త ప్రెస్టీజ్‌కు నూటికి నూరు పాళ్ళు భద్రత ఎలా సమకూరుతుంది?

సేఫ్టీ ప్లగ్‌ను త్రోసి వేసేంతగా ఒత్తిడి పెరుగకముందే అధిక ఆవిరి గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ద్వారా ఖచ్చితముగా బయటకు పోవును. నఖిలీ లేక పాత "స్పేర్స్" వాడినను, మీ ప్రెషర్ కుక్కర్ పూర్తి భద్రతనిచ్చును. ఎల్లవేళలందు.



### క్రొత్త ప్రెస్టీజ్ మీకు ఎక్కువ సౌకర్యము నిచ్చును

గేస్కెట్ ఆవిరిని వొదిలిపెట్టగానే మీరు వేయవలసింది దాని స్థానము లోనికి దానిని తొయ్యడము మాత్రమే. అప్పుడు మీ కుక్కర్ తిరిగి వాడకానికి కొన్ని క్షణములలో సిద్ధము. సేఫ్టీ ప్లగ్గే అనవసరము. అందుచే దానిని మార్చే అవసరములేదు. దాని గురించి చింతించనవసరములేదు.



### క్రొత్త ప్రెస్టీజ్ ఎంతో మన్నిక కలది

ఆవిరి ఒత్తిడి ఏ సమయమునైనను అపాయకరమైన స్థితికి చేరదు కనుక, కుక్కర్‌కు అరుగుదల చాల తక్కువ. అందుచేతనే మిగతా మామూలు కుక్కర్లకన్న క్రొత్త ప్రెస్టీజ్ చాలకాలము మన్నును.




### క్రొత్త ప్రెస్టీజ్ వల్ల ఎన్నో అధిక లాభములు

* ఎక్కువ మన్నికైన దళసరి అడుగు.
* మన్నికైన స్టెయిన్‌లెస్ స్టీలు స్క్రూలతో బిగించిన దృఢమైన పిడులు.
* ఎప్పుడు వేడెక్కని, పట్టునిచ్చు క్రొత్త "అక్సులరీ" పిడి.
* పరుత్వము, దృఢత్వము కలిగిన క్రొత్త "ట్రివెట్"
* అద్దములాంటి అందమైన తళతళ.
* ఉత్సాహము కలిగించు క్రొత్త వంటల పుస్తకము.
* అనుకూలమైన ఆరు సైజులు.

**మరియు ఏ లాభములవలన భారతదేశములో 30 సంవత్సరములకు పైగా ప్రెస్టీజ్ కుక్కర్ అందరికి కావలసిన కుక్కర్ అయినదో ఆ లాభములన్నీ ఇందులో వున్నాయి.**

ttk తయారి.

Prestige



భారతదేశములో ప్రెషర్ కుక్కర్‌ను ప్రవేశపెట్టినవారు

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దినపత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.


# ఈ ఎండబాధలకి ఉల్లిపాయల దండ!

ఎండాకాలం వచ్చింది. భయపడటమెందుకు? నీరుల్లిపాయలు దొరకాలేగాని ఎండలేంచేస్తాయి? ఇంట్లోనుంచి బయటికి వెళ్లేటప్పుడు జేబులో ఒక పెద్ద నీరుల్లిపాయ వేసుకుంటే సరి— లేదా కొంగున ఓ 'ఉల్లిపాయ'ని ముడేసుకుంటే వడదెబ్బలాంటిది దగ్గరికి రాదు. వెనకటికోసారి ఓ కుర్రాడికి ఎండలోనుంచి రాంగానే జ్వరం విపరీతంగా వచ్చింది... లోపల వేడి బయట ఎండ... డాక్టర్ని పిల్చుకు రావడానికి మనుషులు వెళ్లారు. ఈలోగా, ఆ ఇంట్లో ఉన్న ముసలమ్మగారో ఆవిడ, వంటింట్లోకి వెళ్లి ఓ నీరుల్లిపాయ పట్టుకొచ్చి, చితక్కొట్టి [నీరుల్లిపాయని] వడదెబ్బ తిన్న కుర్రవాడి నుదుట "మొత్తిం"దిట! విచిత్రం...కాసేపటికి 'ఉష్ణం' హుష్ మంత్రకాళి అయిపోయిందిట!

## ఉల్లినగరం

పేదవాడి పాలిటి పెన్నిధి ఒకప్పుడు— ఇప్పుడు ఉల్లిపాయకూడా పంచదారలాంటి దొరకని వస్తువే అయిపోతోంది! అది వేరేగోల. ఈజిప్టులోనుంచి 'ఇబ్రాయీ'లని— 'మోసెస్' 'ఆరన్' ఇద్దరూ కలిపి కట్టగట్టి పట్టుకుపోయి "సినాయ్" ద్వీపకల్పంలో మకాం పెట్టారని చరిత్రలో చదువుకున్న వాళ్లంటారుగాని, ఆ సమయంలో వారు దారి బడలిక తీర్చుకోడానికి నీరుల్లిపాయలను తీసుకు పోయారని ఎంతోమంది చదివుండరు.. "యూదు"లకు నీరుల్లిపాయంటే జున్ను ముక్కంత ఇష్టం. వాళ్లకి దీని మీదున్న ప్రేమ చిహ్నంగా, సూయజు సింధుశాఖ దగ్గర క్రీస్తుకు పూర్వం ఒక మహానగరాన్ని నిర్మించి దానికి "ఉల్లినగరం" అని పేరుపెట్టారుట! "అనియన్" అన్న పేరున్న యీ నగరాన్ని నిర్మించినవాడి పేరు కూడా "అనియాన్" [ఉల్లివాసు]. ఈ నగరం 350 సం.ల చరిత్రలో వాసికెక్కి కాలగర్భంలో కలిసిపోయిందిట!

అతి ప్రాచీనమైన గ్రీసు దేశంలో "ఉల్లిపాయ" మగాడికి పరమ మిత్రంగా ఉండేదిట! గ్రీకు మహాపురుషులు, వాళ్ల పెళ్లాలు — సొంతంగా విందులకు, వినోదాలకు వెళ్తూ ఉంటే, ఎందుకైనా మంచిదని, ఇంటి దగ్గర ఉల్లిపాయలు తినిపించి పంపించేవారుట! గ్రీకులకి, తాము తినడానికి ఉల్లి యిష్టమే గాని, ఎదుటివాడి నోటినుంచి "వాసన" (కంపు అన కూడదు తప్పు] రావటం భరించలేరుట! అందుచేత "ఉల్లి తిన్న తమ భార్యల దగ్గరిగా పర పురుషులు రారు"ని ఆ గ్రీకు మగ మహారాజుల గడుసుతనం అన్నమాట! అందుకే ఉల్లిపాయ తింటేనేగాని యిల్లాళ్లని యిల్లు దాటనిచ్చేవారు కారట!!




## రాణీగారికి ఇష్టం

అసలు ఇంగ్లాండుకి ఉల్లిపాయని తీసుకు వచ్చింది— రోమన్‌లు. ఇంగ్లీషు వారికి ఉల్లిపాయలంటే మహా ప్రీతి. ఒకటో ఎలిజిబెత్ రాణీగారికి ఉల్లిపాయ పచ్చడి లేందే ఉదయం టిఫిన్ సయించేది కాదుట!


'ఉల్లిపాయ' మీద తెలుగు సామెత ఒకటి ఉంది— ఉల్లి చేసిన మేలు తల్లి చేయదు అని— అయితే యిది "ఏ ఉల్లి" అని ఒక మీమాంస బయలుదేరింది. నీరుల్లిపాయా? వెల్లుల్లిపాయా? ఏది మానవసేవా ధురీణ అన్నది చర్చకి వచ్చింది. రెండూ మంచివే! మోహమాటం లేకుండా వెధవ ముండలు కాని వాళ్లంతా — వెల్లుల్లిపాయని తొక్కతీసి తినేస్తే, రక్తపు పోటు నుంచి చక్కెర వ్యాధి దాకా అన్ని రకాల వ్యాధులను పారద్రోలే శక్తి ఉంది దానికి! ఎండాకాలంలో ముఖ్య అతిథులకి మల్లి పూల దండలు వేస్తారు గాని ఉల్లిపాయల దండలు వేస్తే యిటు వడదెబ్బ తగలదు, అటు ఇంట్లో వాడుకునేందుకు పనికొస్తాయి. దండ మరిచిపోయి ఎవ్వడూ ఇంటికి వెళ్లడు. ఈ రోజుల్లో ఉల్లిపాయలు పాత యినపసామాను యిస్తేనో, ప్లాస్టిక్ బాల్చీలు యిస్తేనో తప్ప దొరకటమే కష్టంగా ఉంది — అందుకే "మల్లి పూల"తోపాటు ఉల్లిపాయలకి కూడా "సమ్మర్ రెస్పెక్ట్" అంటే ఎండాకాలపు సత్కారం యివ్వి తీరాలి.

[ వీరాజీ ]

# పోలీస్ డైరీ

## ఆనందానికి తంతి !

న్యూయార్క్‌లో స్ట్రిప్—ఎ—గ్రామ్ అనే కొత్త రకం "టెలిగ్రాముల బట్వాడా" కనిపెట్టారట. ఈ టెలిగ్రాముల బట్వాడా చేసేవారు ఆడవారు గానీ, మగవారు గానీ, యిద్దరూ కానీ వస్తారట సందర్భాన్ని బట్టి. వారితో టేపు రికార్డు చేయబడిన స్ట్రిప్ టీజ్ సంగీతం వుంటుందట. ఆ రకం టెలిగ్రాము యిస్తూ యీ టేపు సంగీతానికి వారు అర్ధనగ్నంగా బట్టలు విప్పుకుంటూ చిన్ని శాంపిల్ నృత్యం చేస్తారట. దీనికి ఒకరైతే 80 డాలర్లు, ఇద్దరైతే 150 డాలర్లు రేటుట. అయితే యీ అర్ధ నగ్న నృత్యం చేసేవారు అసభ్య స్థితికి దిగజారరట. లైంగిక కలయికకు ఒప్పరట. కేవలం టెలిగ్రాం పుచ్చుకునే వారు ఆనందించేందుకే యీ పద్ధతట. ఆహా. . . యీ పథకాన్ని పవిత్ర భారత దేశంలో అమలు పరిస్తే. . .యాక్ ఛీ!




## ఆలుమగల ఆత్మహత్య !

కోయంబత్తూరు సింగవల్లూరుకు చెందిన 30 ఏళ్ల పళనిసామి అనే డాక్టరు 21 ఏళ్ల ధనలక్ష్మి అనే బీద పిల్లను ప్రేమించి, వివాహం చేసుకోవాలని నిశ్చయించుకుని, ఆ విషయం తన తండ్రికి చెప్తే ఆయన బీదపిల్లను, చదువు అసలే రాని పిల్లనూ కోడలుగా తెచ్చుకోనని ప్రకటించాడట. మనకున్న డబ్బు చాలదా, నేను గిదా ఆ పిల్లతో కాపురం చేసేది వగైరా ప్రశ్నలకా తండ్రి లొంగలేదట. పళనిసామి ధైర్యంచేసి 31—1—81 నాడామెను రిజిస్టరు పెళ్లిచేసుకొన్నాడట. దాంతో తండ్రీ కొడుకులు వేరుపడిపోయారట. పళనిసామి ఓ చిన్న ఇల్లు అద్దెకు తీసుకుని, ప్రాక్టీసు పెట్టుకున్నాడట. కానీ ఆర్థిక యిబ్బందులకూ, కన్నవారి విరోధానికీ తట్టుకోలేక 26—3—81 ఉదయం నాలుగ్గంటలకు భార్యాభర్తలిద్దరూ మీద కిరసనాయిలు పోసుకుని ఆత్మత్యాగం చేసుకున్నారట. — హెట్ టు దై పేరెంట్సు !

## హత్యకి దారితీసిన అనుమానం !

మెట్టూరుకు చెందిన 23 ఏళ్ల ఆండియప్పన్ అనే అతనికీ, కల్లకుర్చీకి చెందిన 15 ఏళ్ల పెరువమాయి అనే ఆమెకూ జనవరినెలలో పెళ్లయిందట. వీళ్లిద్దరూ ఇళ్లు కట్టడంలో కూలి పనిచేసేవారట. ఆండియప్పనుకు తన పెళ్లాం ప్రవర్తన మీద అనుమానం ప్రారంభమై రాత్రనానూ అది నమ్మకమై పెరిగిందట దాంతో ఆమెను గత 15 రోజులుగా రోజూ వీలు చూసుకుని బాధపెడుతూ ఉండేవాడట. అప్పటికి సంతృప్తి చెందక మొన్న 27వ తేదీన నిద్రపోతున్న ఆమెను పీక నులిపి చంపేశాడట.

## పారిపోతున్న జైళ్ళు !

తమిళనాడు వాలాజ అనే వూరి కోర్టులో సబ్ మేజిస్ట్రేటు గత మూడు నెలలుగా లేరట. వాలాజాకు ఆర్కాటు తాలూకాకు కూడి యీ ఒక్క కోర్టే దిక్కట. దాంతో సబ్ మేజిస్ట్రేటు లేక ఆ సందర్భంగా శత దినోత్సవం జరుపుకున్న ఆకోర్టుకు సంబంధించిన కేసులున్నవారు నానా పాట్లూపడుతున్నారట. చిల్లర నేరాలతో జైల్లో పెట్టిన ఖైదీల వ్యవహారాలు తేలనందువల్ల అక్కడి జైలు నిండి, పొంగి పార్లి పోవడంతో ఖైదీలనక్కడిపోలీసులు వెల్లూరు జైలుకు పంపుతున్నారట.

## నయవంచకుడు !

తంజావూరు జిల్లాకు చెందిన కండియూరుకు చెందిన ధర్మరాజ పాండ్య అనే అతను దుర్ వ్యసనాలకు లోనై, తండ్రి పోయిన సందర్భంగా వచ్చిన పది వేలూ యిష్టానికి ఖర్చు పెట్టి, భార్యను సరిగా చూడక మద్రాసు పారిపోయి, అక్కడ తన ప్రియురాలు మల్లికతో చేరి ఆమె అక్కయింటికి వెళ్లి అక్కడ ఆమె నెక్లేసు దొంగతనం చేసి దాన్ని అమ్మిజలసాచేసుకునిఆ డబ్బు అయిపోయాక మల్లికనామె యింటికి పంపి, తన చిన్న నాటి స్నేహితుడు వేల్‌మురుగన్ అనే అతని యింటికి వెళ్లాడట.


స్నేహితుణ్ణి చూసి ఆతనికి విందు భోజనం ఏర్పాటు చేసి, భోజనంఅయ్యాక తనకాఫీసు పని వుందని చెప్పి, నువ్వు కూర్చో నేను వచ్చేస్తాను అని చెప్పి వేల్ మురుగన్ వెళ్లి పోయాడట. ఆతని పెద్ద కొడుకు 11 ఏళ్ల అరుణను తల కొప్పి మాత్ర తెమ్మని పంపి, యింట్లో వంటరిగా వున్న వేల్‌మురుగన్ భార్య 38 ఏళ్ల కాంతను యినుప కమ్మీతో తల మీద బాది చంపి, ఆమె మెడలోని 13 సవర్ల బంగారు నగలు ఎత్తుకు పారిపోయి తన ప్రేయసి మల్లికతో కోయంబత్తూరు, వూటీ, బెంగళూరు, బృందావన్ మధుమలై అన్నీ విహార యాత్ర చేసి డబ్బయ్యాక మళ్ళీ ప్లాను కోసం మద్రాసు చేరాడట. ఈతన్ని పోలీసులు అరెస్టు చేశారట.

## నిరపరాధికి 28 ఏళ్ల శిక్ష !

1948లో 25 ఏళ్ల సకెమెన్డా అనే జపానీయుడు కిష్కు అనే గ్రామానికి చెందిన వో 76 ఏళ్లాయననూ, ఆయన భార్యనూ, పిల్లలనూ వారు నిద్రపోతున్న సమయంలో నిర్దయగా చంపాడన్న నేరంమీద జైలు శిక్ష వేసిందట చట్టం. ఇటీవల ఫుకోకా హైకోర్టు ఈ కేసును పునర్విమర్శ చేయవలసిందిగా కుమామొటో జిల్లా కోర్టును ఆదేశించేసరికి జిల్లా కోర్టు అంత పనీ చేసి, సకెమెన్డా నిరపరాధి అని తేల్చిందట. మరా 28 ఏళ్ల జైలు శిక్షకు పరిహారమేమి?

## మాయమవుతున్న శవాలు !

ఇండోనీసియాలో శవాల దొంగతనాలు చాలా విపరీతంగా జరుగుతున్నాయట. అక్కడ యీ దొంగతనాలకు మూఢ విశ్వాసాలు తోడయ్యాయుట. శవాన్ని ఇంట్లో పెట్టుకుంటే ఆ ఇంటికి ఏ అరిష్టమూ రాదని, శత్రుభయం ఉండదనీ, శవాల నుంచి తయారు చేసే కొన్ని మందులవల్ల ఇహలోక రోగ బాధలు ఉండవనీ నమ్ముతున్నారట. అక్కడ మనిషి చావటంతో ఆ శవం యిట్టే మటుమాయమవుతోందట. చాలా ధనికులు యీ శవాలకు సుమారు పన్నెండు వేల వరకూ ధర పెడుతున్నారట. ఈ శవాలలో కన్యలైనవారి శవాలకూ, బాబాలు, సన్యాసుల వంటి వారి శవాలకూ మరింత గిరాకీ ఉందట.


ఇదుగో...
వజ్రంలాంటి అంచుగల
వాడైన బ్లేడు
Erasmic
Supreme
Erasmic
STAINLESS
Supreme
అత్యుత్తమమైన స్టెయిన్‌లెస్ స్టీల్ తీసుకున్నాం...దాన్ని పదును పెట్టాం, అరగదీశాం, సానపట్టాం, మెరుగు పెట్టాం—అయినా మాకు తృప్తి కలిగిందా అంటే లేదు. అందుకే, అంచుమీద వాక్యూమ్ స్థితిలో అతిసూక్ష్మ లోహ రేణువులను శక్తివంతంగా స్ప్రే చేసాం, టెఫ్లాన్ పూత వేశాం; ఆ విధంగా ఓ రత్నాన్నే సృష్టించాం—'వజ్రం లాంటి అంచుగల' వాడైన బ్లేడు.
కొత్త ఇరాస్మిక్ స్టెయిన్‌లెస్ సుప్రీమ్—మీ ముఖానికి అర్హమైంది ఇదే!
ఇరాస్మిక్
స్టెయిన్‌లెస్
సుప్రీమ్
సాంకేతిక ప్రావీణ్యం మరి ఇరాస్మిక్, సుఖమైన షేవ్ ఇది సుప్రీమ్!
లింటాస్-SHP. ESP. 4-2315 TL

# వారఫలం

## 22-5-1981 శుక్రవారం మొదలు 28-5-1981 గురువారం వరకు

మేషం : ఏటికి ఏదురీదినట్లు అన్ని పనులూ సమర్థించుకోగలరు. అప్పులు వసూలు కావటం, అప్రయత్న ధనాదాయం సంభవించడం, ఉద్యోగ వృత్తులందు అభివృద్ధి చేకూరటం, చాల మందికి రాజకీయంగా అనుకూలత కల్గటం దినలక్ష్యం. స్త్రీలకు : ఉద్యోగంలో అభివృద్ధియే గాక సర్వ రంగానుకూలత సంభవం.

వృషభం : ఆదాయం కనిపించి తీరుతుంది. వ్యాపార వృత్తులు సుఖంగా జరిగిపోతాయి. స్వగ్రామానికి చాలమంది ప్రయాణించనున్నారు. పదిమందిలో పేరు ప్రతిష్ఠలు సంతరించుకోవటం, ఆ విధంగానే ధనాదాయం కూడా సంభవం. స్త్రీలకు : ఉద్యోగప్రయత్నాలు ఫలించటమే గాక కొందరకు ప్రమోషన్‌లు వచ్చే వీలున్నది కూడ. క్రీడావనిలో అనుకూలత కూడా సంభవం.

మిథునం : మీరు వ్యాపారంలో గావించు మార్పులు కొనించగల మార్పులు, క్రయ విక్రయాలలో లాభించే మార్గము కూడ గలదు. రాజకీయ రంగంలోగాని, క్రీడావనిలోగాని, సంఘ పరాయణత్వంలోగాని సుకరమైనవార్పు సూచితం. స్త్రీలకు వస్తు వాహనసేకరణ,నూతన విషయాలు తెలిసికోవటం కూడా సంభవమే.

కర్కాటకం : విద్యా వైజ్ఞానిక రంగాలలో మీకు అనుకూలత సమకూడుతుంది. వ్యాపారాను కూలత, క్రయ విక్రయ లాభం, బంధువుల మూలాన, మిత్ర వర్గీయుల ద్వారా జరుగవలసిన పనులు, సుముఖంగా నెరవేరగలవు. ధనాదాయ మున్నది. స్త్రీలకు : నూతన విషయాలు అనేకం తెలిసికోవటం, నూతన మార్గాన ద్రవ్యాదాయం కూడా సంభవమే.

సింహం : మీ పనులు నిరాటంకంగా నెరవేర గలవనుటకు సమయంగాదు. వ్యాపారంలో నష్టం రాగలదు. వ్యవసాయంలో నూతన మార్పులేనోచేయ దగిన వారం. మాటకు విలువ పెరగటంతో, ఏదో చెప్పదగిన ఆదాయం సంభవం. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులందు మేలు సంభవించటం, విలువగల వస్తు సేకరణకు అనుకూల వారమే.

కన్య : బంధు ప్రీతికి, మిత్రుల ఆనందానికి, కుటుంబ సంతోషానికి, కొందరు క్రీడా రంగంలో అవకాశాలు చిక్కించుకొని, క్రీడల్లో పాల్గొనుటకు, గ్రామాంతరం వెళ్ళనున్న బంధులకు, అధిక వ్యయం చేయనున్నారు. అవసరమేదో, కాని, దేదో గ్రహించి మెలగాలి. వ్యాపారానుకూలతకు అప్రయత్న ధనాదాయానికి అనుకూల వారం. స్త్రీలకు:విద్యా వైజ్ఞానిక రంగాలల్లో, క్రీడా రంగంలో ప్రగతి చెప్పదగిన వారమే.

తుల : చాల విధాల అనుకూలమైన వారం. వ్యయం అధికమే గాని, అందుకు తగిన ఆదాయం కూడా ఉన్నది. మీ ప్రజ్ఞా ప్రాభవాలు రాణించే కాలమే. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు:విద్యా వైజ్ఞానిక రంగానుకూలత, అధిక విద్యా ప్రాప్తికి అనుకూలతగల వారం.

వృశ్చికం : ప్రేరక యోచిస్తూ కూర్చోవడం వల్లగాని, మౌన మే శాలెంపటంవల్లగాని ప్రయోజనం లేదు. ధనార్జనయందు ఆపేక్ష ఉంటే పట్టుదలతో కార్య రంగానికి దిగాలి. వివిధములైన వ్యాపార విషయాలు తెలిసుకొంటారు. జాయింట్ వ్యాపారం చేయవచ్చునా? లేదా ? అనే సందేహం అనవసరం. స్త్రీలకు :ఉద్యోగవృత్తులందు బాగాకలిసిరాగలవారం.

ధనుస్సు:మీ తాలూకు వస్తువులు పోగొట్టు కొంటారు.ఆశించినడబ్బు సమయానికిఅందేమార్గం అంతకన్నాలేదు.మొదట ప్రారంభించిన వ్యాపారానికి స్వస్తి చెప్పవలసి వస్తుంది. స్త్రీలకు: వస్తు వాహన సేకరణకు, నూతనోద్యోగ ప్రయత్నాలకు శుభావహమైన వారం, గ్రహించండి.


మకరం : భూ సంపాదానార్థమై చేసే ప్రయత్నం ఫలవంతం. విలువగల వస్తు సేకరణా ప్రయత్నం ఫలిస్తుంది. అపరిచితులు, అనుకోకుండా సహాయం చేయనున్నారు. గ్రహించండి, రాజకీయంగా అనుకూల వారమే. చాల మందికి, క్రీడా రంగంలో అనుకూలత గలదు. స్త్రీలకు: ఉద్యోగాభివృద్ధికి, ధన లబ్ధికి అనుకూలవారమే.

కుంభం : ఏ విధంగా మంచి కలుగదు. చేసే ప్రయత్నమే మరలా చేయవలసి వస్తుంది. క్రయ విక్రయాలలో నష్టం సంభవింపవచ్చు. ముందు వెనుకలాలోచించి, హితుల మాటలాదరించి మరీ ప్రయత్నాలకు దిగండి. స్త్రీలకు : ఒకానొక విషయమున అభివృద్ధి కనిపించనున్నది. కుటుంబంలో సుఖ శాంతులు అమరగలవు.

మీనం : ఆరోగ్యం బాగున్నది. గ్రహచారం బాగున్నది. అయిపోజా రానున్నది. అనుకున్న పనులు అలాగే సాగిపోనున్నవి. సభా గౌరవం క్రీడారంగంలో, రచనా వ్యాసంగంలో అనుకూలత సంభవించనున్నది. స్త్రీలకు : ఏదోవిధంగా లాభించే మార్గమున్నది. కొందరకు, ప్రాయమున మున్నవారికి వివాహ కార్యం, సుగమంగా జరుగనున్నవి. ఆరోగ్య లోపం లేదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

# టెక్కు మాస్టర్



వడ్లమన్నాటి కుటుంబరావు

సుందరమూర్తి పేరుకు తగ్గ అందగాడు. తెల్లటి డ్రస్సుతో నీటుగా ఉంటాడు.

ఆఫీసు వర్కులో ఎక్సలెంట్! టైముకు ఆఫీసుకు వచ్చి వెళ్ళటం అతని దగ్గరే నేర్చుకోవాలి. కానీ మా సెక్షనులో అతనంటే ఎవరికీ ఇష్టం లేదు. అందరూ "టెక్కు మాస్టర్" అంటారతన్ని.

నా సీటులో వర్కు కొంచెం తక్కువనే చెప్పాలి అందులో కొత్తగా జేరానేమో సెక్షన్ హెడ్ నాకు కొంచెం కన్సిడిరేషన్ ఇస్తున్నారు. అసలే నాకు పరిశీలనాసక్తి ఎక్కువ. దానికి తోడు ఆఫీసులో టైం మిగిలిపోతూ ఉంది. అందువల్ల నా దృష్టి "టెక్కు మాస్టర్"– అదే సుందరమూర్తి మీద పడింది.

అతను మితభాషి అన్నది తేలిపోయింది.

ఆఫీసు ప్యూను వచ్చి "మూర్తిగారూ! మిమ్మల్ని అయ్యగారు రమ్మంటుండారు." అన్నాడు.

ఆఫీసరు దగ్గిరికి వెళ్ళటానికి సీటులోంచి లేచాడు సుందరమూర్తి.

ఆ ప్యూను మళ్ళీ అందుకుని "అయ్యగారి దగ్గర ఓ బ్రొమీసాల బొజ్జదేవర కూర్చొని ఉన్నాడు. నేను మీ దగ్గర కొచ్చేటప్పుడు ఆయన చెయ్యి బరువుగా ఉన్న జేబులోకి వెళ్లబోతోంది" అన్నాడు ఇకిలిస్తూ.

"ఈ సంగతి ఆఫీసరు గారికి చెబితే నీకు మెమో రాబోతుంది. జాగ్రత్తగా డ్యూటీ చెయ్యి!" అన్నాడు సుందరమూర్తి కరుకుగా.

"అమ్మబాబోయ్" అని నెత్తిన చెయ్యి పెట్టుకున్న ఆ ప్యూను ... "బాబ్బాబు! పిల్లలుగలోణ్ణి! క్షమించండి! నేను అయ్యగారి గురించి మీ దగ్గిరఏమీ అనలేదు" అన్నాడు దాదాపు సుందరమూర్తి కాళ్ళు పట్టుకున్నట్టుగా.

విదిలించుకుని వెళ్ళిపోయాడు సుందరమూర్తి.

"ఎంత టెక్కో ఈయనకి. పెద్ద సత్యహరిశ్చంద్రుడిలాగ చెపుతాడు కబుర్లు" సుందరమూర్తి మీద తనకున్న అక్కసంతా వెళ్ళగక్కుకున్నాడు ప్యూను — అతనువెళ్ళిన తరవాత.

ఓ పదినిమిషాల తరవాత ఆఫీసరుగారి రూంలోంచి బయటపడ్డాడు సుందరమూర్తి. ఆఫీసరుగారేమన్నా అక్షింతలు వేస్తారేమో... సుందరమూర్తిని ఆట పట్టించొచ్చు, అని కాసుకు కూర్చున్నారు, మా సెక్షన్‌లోని స్టాఫు ఒకరిద్దరు. అలాంటి ఛాయలేమీ లేక పోయేసరికి, అందులో ఒకతను "ఏంగురూ! ఫైర్ బ్రాండ్‌గారితో ఇంతసేపు భేటీ వేశావు ఏంకథ?" అన్నాడు లేని నవ్వు ముఖానికి పులుముకుంటూ.

"నువ్వు బకెట్లతో నీళ్ళుతెచ్చి ఆర్పుతావని వెయిట్ చేస్తున్నానోయ్" అన్నాడు సుందరమూర్తి సీరియస్‌గా.

అంతే! అవతలతని నోరు ఠక్కున మూత పడిపోయింది. ఓ రెండు నిముషాలాగి సుందరమూర్తి డిస్పాచ్ సెక్షనుకి వెళగానే, ఇందాకటతను తనపక్కనున్న కొలీగ్‌తో ... "ఈ సుందరమూర్తి గాడికి మరీ ఇంత టెక్కేమిటోయ్...పీడు రోజా అన్నంలో ఓ పావుకిలో

# టెక్కు మాష్టర్

నీను మిరపకాయల కారం వేసుకుని తినిరాడు గదా!'' అన్నాను చిరాకుగా

''పోనీ వోయ్! ఆ ఏకాకి గాడితో మనకేమిటి? మాపర్‌లెస్ క్రీచర్'' అని సపోర్టుచేసిన అతని కొలీగ్, సుందరమూర్తి రాకను గమనించి పెదాలు కుట్టేసుకున్నాడు.

ఇంకోరోజు, మా సెక్షన్‌లో ఒకతను, సుందరమూర్తి దగ్గరకొచ్చి, ఓ పది తెల్ల కాగితాలు, ఓ అరడజను కార్బన్లు బదులు అడిగాడు.

అంతే! తరాజువ్వలా లేచాడు సుందర మూర్తి అతనిమీద. ''నేనేమన్నా స్టేషనరీ షాపు పెట్టాననుకున్నావా? ఇంకోసారి ఇలా అడిగితే బాగుండదు-'' అన్నాడు. పాపం ఆ వచ్చినతని ముఖం నయాపైసంత అయింది. గొణుక్కుంటూ, సణుక్కుంటూ వెళ్ళిపోయాడు

నేను రోజూ ఆఫీసుకు రావటం, సుందర మూర్తిని పరిశీలించటం, ఇలాంటి మాటలు వింటం, అతనులేనప్పుడు మిగతావారంతా అతన్ని విమర్శించటం పరిపాటయిపోయింది.

చిత్రమేమిటంటే, మా సెక్షనులోని మగవాళ్ళేకాదు, ఉద్యోగినులు కూడా అతన్ని గురించి దుయ్యబడుతూనే ఉన్నారు.

''నీకు తెలియదులే నీరజా! తానోపెద్ద హాండ్‌సమ్‌ననీ, నవమన్మధుణ్ణనీ అతనికి చాలా గర్వం. కంపెనీకోసం ఒకసారి కాఫీకి రమ్మని పిలిచాను. ఏమన్నాడో తెలుసా?''

''ఏమన్నాడేమిటి?'' అన్నాను నేను.

''తనకు కాఫీ అసలు అలవాటే లేదట. సారీ! అన్నాడే-సీరియస్‌గా. నువ్వు చెప్పు నీరజా! అది నన్నవమానించటం కాదూ! లేకపోతే ఈ రోజుల్లో కాఫీ అలవాటులేని పూర్‌క్రీచర్ ఎవడన్నా ఉన్నాడా?'' అంది బాధగా సుబ్బలక్ష్మి.

సుబ్బలక్ష్మి మాటలు నిజమేననిపించాయి నాకు. అనుకోకుండా సుందరమూర్తి మీద కోపం చోటు చేసుకుంది నాలో.

''ఆ సీటు, ఆ షోకు చూస్తుంటే బాగా డబ్బున్నవాడిలా ఉన్నాడే. నవరంగ్ — ఏ.సి.లో మంచి హిందీపిక్చర్ ఉంది. టిక్కెట్లు రిజర్వు చేయిస్తాను వస్తారా? అంటే ... సీరియస్‌గా ముఖంపెట్టి ''ఆడవాళ్ళతో సినిమాలకి, డ్రామాలకి' వెళ్ళటానికి కాదు,

# ఆకాశ "పక్షులు"

పశ్చిమ జర్మనీలో జెరోమెర్ వేగ్నర్ అనే వ్యక్తి విమానం రెక్కలమీద నిలబడి 50 గంటల సేపు ప్రయాణం చేసి శభాష్ అనిపించుకున్నాడు. విమానం మీద గట్టిగా ఒక ప్రత్యేక చట్రాన్ని అమర్చారు. వేగ్నర్ ఈ చట్రాన్ని పట్టుకుని 50 గంటల సేపు మంచుగా మారిపోతున్న అట్లాంటిక్ మహాసముద్రం మీద ప్రయాణం చేశాడు. ఈ ప్రయాణం అంచెలలో పది రోజులపాటు సాగింది. ఫ్రాంకుఫర్టు నగరానికి చెందిన ఒక వనిత ఒక చిన్న స్పోర్ట్సు విమానాన్ని ఉపయోగించి 5895 మీటర్ల ఎత్తు గల పర్వతం నుండి క్రిందకు దిగింది. ఈ రెండు కూడా ప్రమాదకరమైన సాహసకృత్యాలే. తరువాత ఆమె పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ మేఘాలలో విహరిస్తున్నప్పుడు పక్షివలె తేలిపోతున్నట్లున్నదని తెలియ జేసింది.

నేనీ ఆఫీసులో ఉద్యోగం చేసేది! ఈ సారి నాదగ్గర ఇలాంటి ప్రపోజల్సు తేకండి!" అని ఖచ్చితంగా చెప్పేశాడే ఆడా మగాలకి సమాన హక్కులు కావాలనే ఈ రోజుల్లో, ఓ ఆడ ఫిల్మ్‌తో సినిమాకి రాలేని ఈ ప్రబుద్ధుడికి... తన స్టేటస్‌కి నేనుతగనని గర్వం కాబోలే!!" అంది వసంత మూతి మూడువంకరలు తిప్పుతూ.

నాకు అనవసరమే అయినా, రోజూ సుందరమూర్తి మీద వ్యతిరేకంగా వింటం, అతని నోటిదురుసు మాటల్ని ప్రత్యక్షంగా చెవులారా వింటం నాకతనిమీద, లేనిపోని ద్వేషాన్ని కలిగించాయి.

అతనితో ఏదో విధంగా తగాదా పెట్టుకుని, ఏడిపించాలని నా మనసు ఉవ్విళ్ళూరసాగింది. అతను లెక్కుమాస్టర్ అయితే నేనేమీ తక్కువదాన్నికాదు. అసలు నా చిన్నప్పటి ముద్దు పేరు చండీరాణి. సుబ్బలక్ష్మితోనూ, వసంతతోనూ నా సాహసాన్ని గురించి డిస్కస్ చేశాను.

"వద్దులే నీరజా! కల్చర్‌లేని, ఆ ఇడియట్‌తో నీకెందుకు?" అని వారించారు వారిద్దరు.

పైకి "ఇట్సాల్‌రైట్!" అని అన్నానే గాని నా బుర్రలో పురుగు తొలవటం అలా కొనసాగుతూనేవుంది. ఏదన్నా పట్టుకుంటే, ఓ పట్టాన వదిలిపెట్టే ఘటాన్నికాదు నేను. ఈ సుందరమూర్తి పొగరణచాలి! ఇతనికి మంచి మర్యాద, సభ్యతగా మాట్లాడటం నేర్పాలి వినకపోతే వినేట్టు చెయ్యాలి. ఇదీ నాధ్యేయం!

ఒకరోజు నేనాఫీసుకు ఓ పదినిముషాలు ముందుగా వచ్చాను. సుందరమూర్తి తప్ప మిగతా ఆఫీసు పక్షులెవరూ రాలేదు.

"హలో!" అని సాధ్యమైనంత తియ్యగా పలకరించాను

బలవంత బ్రాహ్మణార్థం లాగా అతను చేతో విష్‌చేసి ఆఫీసుఫైలు చూసుకోవటంలో మునిగిపోయాడు.

నేనెక్కువగా మాట్లాడకపోవటంవల్లగానీ లేకపోతే, నాతో గంటలు గంటలు హస్కు వేసుకు కూర్చోవాలనే మగవాళ్ళ సంగతి నాకు తెలియందేమీకాదు. మరి ఈ బుద్ధావతారం మాటేమిటి? నా ఉనికినే గుర్తించకుండా కూర్చున్నాడు. తనంత అందం, ఆకర్షణా నాకూ ఉందికదా! ఏందుకంత ఫోజు. నాకు సుందరమూర్తి మీద లోలోపల మంటగా వుంది. పైకి మాత్రం తమాయించుకుని...

"మూర్తిగారూ!"అన్నాను.

నావేపదోలా చూశాడు సుందరమూర్తి.

"మీరెంతో అందంగా ఉంటారు. మీ డ్రస్సుకూడా మల్లెపువ్వులా స్వచ్ఛంగా ఉంటుంది."

"... ..."

"మీరు ఆఫీసువర్కు బాగా చేస్తారు."

"... ..."

"సిన్సియారిటీకి, పంక్చుయాలిటీకి మీరు ప్రతిబింబా..."

నా మాటలకి అతనేమీ అయిసయిపోలేదు. లేదా బిత్తరపోలేదు. నిశ్చలంగా నావేపే చూస్తూ ఉండిపోయాడు.

"మరి ఇంకా ఇంకా" అంటూ నీళ్ళు నమలసాగాను నేను.

"ప్లీజ్! మైండ్ యువర్ బిజినెస్! ఇదిచాలా అర్జంటు ఫైలు, ఇంకో అరగంటలో నేను రాస్తున్న డిస్పోజల్ ఆఫీసరు గారికి స్వయంగా తీసుకెళ్ళి ఇవ్వాలి" అన్నాడు విసురుగా.


అతనలా అనేసరికి నాలోని అహం ఒక్కసారిగా దెబ్బతింది. కాసేపటిలో దాని స్థానే రోషం తలెత్తింది.

"మీ గురించి ఈ ఆఫీసులో చాలా మందికి ఎలాంటి అభిప్రాయముందోతెలుసా?" అన్నాను దురుసుగా.

"వాళ్ళంతా మిమ్మల్ని రాయబారం పంపారా నా దగ్గరికి?" ముఖమంతా చిట్లించుకుని మాట్లాడి, మళ్ళీ తనపనిలో మునిగిపోయాడు

నాకు వళ్ళు మండిపోయింది. "మీ బోటి మూర్ఖుల్ని ఎలా టాకిల్ చెయ్యాలో నాకు తెలుసు. ఇవ్వాళ మీరు నా మనసును గాయ పరిచినందుకు, మీకు గుణపాఠం నేర్పుతాను" అన్నాను ఆవేశంగా

అతను నాకేసి కొర కొరా చూసి ఫైలు రాయటంలో పడిపోయాడు. అతని చూపులో



# టెక్కు మాష్టర్

నీలెక్కేమిటన్న భావం నాకు స్పష్టంగా కనుపించింది.

ఈ లోపుగా మా సెక్షన్ స్టాఫు మిగిలిన వాళ్ళు రావటంతో సర్దుకు కూర్చున్నాను మనసులో చెలరేగుతున్న క్రోధాగ్నిని అణిచిపెట్టి.

"ఏమిటోయ్! అలా డల్‌గా ఉన్నావు?" అన్నారు సుబ్బలక్ష్మి, వసంతలు.

జరిగిందంతా వాళ్ళకు చెబితే నా పథకాలకి అడ్డు తగలొచ్చు. అందుకని... "ఆఁ! ఏం లేదు ఒంట్లో నలతగా ఉంద"ని చెప్పి తప్పించుకున్నాను.

"సుందరమూర్తిని ఎలా దెబ్బతియ్యాలి? అతని టెక్కు ఎలా అణచాలి?" ఇదే నా ఆలోచన.


వసంతమీద, సుబ్బలక్ష్మిమీద పెట్టిరోజూ సూటిపోటి మాటలంటం మొదలుపెట్టాను. మచ్చుకు..."వసంతా! నువ్వో పెద్ద అందగత్తెనని మిడిసిపడుతున్నావు గాబోలు. లోకంలో కొంతమంది అందంతో పోల్చి చూస్తే... నీ అందం వాళ్ళ కాలి గోటికి కూడా పోలదు"

"సుబ్బలక్ష్మి! నువ్వు లక్షాధికారివో... గోంగూరో.. నాకు తెలియదుగానీ... నువ్వంటే ఈ ఆఫీసులో ఏంతమందికి సదభిప్రాయం ఉంది? నీ పుల్ల విరుపు మాటలు విని అందరూ నిన్నెంత అసహ్యించుకుంటున్నారో తెలుసా? నువ్వు మారకపోతే అది నీ ఖర్మ."

"వసంతా! నీకేదో పెద్ద స్టేటస్ ఉందని ఎగిరిపోకు. నువ్వన్నా నీ ప్రవర్తనన్నా నాకు జుగుప్స"

వీటి రియాక్షన్ ఏమన్నా ఉందేమోనని చూశాను. ఫలితం శూన్యం. సుందరమూర్తి మాటల్లో, ప్రవర్తనలో ఏమీ మార్పురాలేదు

"నేను ఓడిపోతున్నాననుకుంటే... నాకు పట్టుదల మరింతగా పెరిగింది. ఈ లోపుగా అగ్నిమీద ఆజ్యం పోసినట్టుగా... యింకో సంఘటన జరిగింది. మా బాస్ పై ఆఫీసరు ఆఫీసు ఇన్స్పెక్షనులో మా అందరిమీద కొద్దో గొప్పో రిమార్కులు రాశాడు సుందరమూర్తికి మాత్రం అన్నిటిలోనూ "బెస్ట్" అని రాశాడు. ఏకాకిగాడు ఫస్టు కొట్టేశాడురా అని మగకోలీగ్సంతా ఏడిస్తే... ఆడవాళ్ళంతా (నాతో సహా) అసూయ పడ్డారు. దీంతో నాకు అతనిమీద ఇంకాస్త శత్రుత్వం పెరిగింది. గట్టి దెబ్బే తియ్యాలని దృఢంగా నిర్ణయించుకున్నాను.




ఆలోచించి... ఆలోచించి... ఓ చిన్న ఉత్తరం ఇలా రాశాను కాగితంమీద–

కల్చర్‌లేని సుందరమూర్తీ—

నీ మాటలు... నీ ప్రవర్తన... సభ్యతగా ఉండకపోవటం నువ్వు చేసుకున్న దురదృష్టం. ఇతరులని ఈ టెల్లాంటి మాటలతో హింసించే హక్కు నీకెవరిచ్చారసలు? ఆ రోజు నువ్వన్నన్న మాటలు నా గుండెను మండింప జేస్తున్నాయి. మర్యాదగా నాకు అపాలజీ చెప్పవలసిరే! లేకపోతే నిన్ను ప్రత్యక్షంగా అవమానించి నా కక్ష తీర్చుకుంటాను.

నేనెవరో నీకు తెలుసు.

నా పేరు "జలసీ"

లంచ్‌టైములో ఎక్కడికో వెళ్ళివస్తాడు సుందరమూర్తి. అతను బయలదేరబోయే సమయంచూసి, ఈ కాగితాన్ని అతనిబల్లమీద నెమ్మదిగా జారవిడిచాను.

ఫైలులో పెట్టుకుని ఉత్తరం చదువుకున్నాడు సుందరమూర్తి. అతనిముఖం జేవురిస్తుందనుకున్నాను. ప్రశాంతంగా ఆ ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుచేసి వేస్టు పేపరు బుట్టలో పడేశాడు అతని చేష్ట నా హృదయాన్ని ముక్కలుచేసి నేను చండీరాణినయ్యేలా చేసింది రేపు ఇతను ఆఫీసుకురాగానే నేనేదో అసభ్యంగా మాటాడినట్టు వాతావరణాన్ని సృష్టించి, అతనిపక్కసీటులో పనిచేస్తున్న నా కాలు తొక్కినట్టుగా అల్లరి చేసి అతన్ని దారుణమైన అవమానానికి గురి చెయ్యాలని పథకం వన్నుకున్నాను

ఆ సాయంత్రం నాకు ఐదింటి తరువాత ఓ పదినిమిషాలు అదనంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది– ఓ అర్జంటు డిస్పోజలు కారణంగా.

ఠంచనుగా అయిదింటికి సీటు సర్దేసి ఇంటికి వెడుతున్న సుందరమూర్తి, ఓ చిన్న కాగితాన్ని ఎవరూ చూడకుండా నాచేతిపక్కగా ఉంచివెళ్ళటంనన్ను ఆశ్చర్యచకితురాల్ని చేసింది.

ఛటుక్కున ఆ కాగితాన్ని హాండ్‌కర్చీఫ్ క్రిందుగా పెట్టి ఆత్రంగా చదువుకున్నాను.

మిస్ నీరజా!

నువ్వు మొండివయితే నేను జగమొండిని. ఇంత మాత్రానికే భయపడేవాణ్ణి కాదునేను. నీకు అపాలజీ ఇవ్వడం కల్లోనోమాట. నువ్వో పెద్ద... ఫైటింగ్ హీరోయిన్ అనుకుంటే నా రూం అడ్రసు ఈ కింద ఇస్తున్నాను. వీలు చూసుకుని ఏదో టైములో రా. నీకు తోడుగా ఎంతమందినయినా తెచ్చుకో. తాడో పేడో తేల్చుకుందాం! ఓ. కే?!

రి.మూరదంను.

చదవగానే అగ్నిమీద గుగ్గిలం అయిపోయాను నేను. వాడు టెక్కుమాస్టరేకాదు పొగరుమాస్టరు కూడా. వీడ్ని పాతాళలోకంలోకి తొక్కాలి. ఆఫీసుపని ఆదరా బాదరాగా పూర్తిచేసి ప్యూనుకిచ్చి ఆఫీసరుగారికి

వంపించగానే ఏదో టక్కున మెదడులో మెరిసింది.

పది నిమిషాలో సిటీబస్సెక్కి అక్కడికి చేరాను. తలుపులు ఓరగా వేసి వున్నాయి. నేనూ, వాటిని తోసి లోపలికి వచ్చి కూర్చున్నాను కుర్చీలో. బాత్‌రూం లోంచి నీళ్ళ చప్పుడు వినిపిస్తోంది. అమ్మయ్య! అనుకుని తేలికగా ఊపిరి పీల్చుకున్నాను.

రూం చాలా నీటుగా సర్ది వుంది. ఏ వస్తువు ఎక్కడ వుండాలో అక్కడ పొందికగా ఉంది రూం నానుకుని ఓ చిన్న గదిలా ఉంది. అది కిచెన్ కం బాత్‌రూం అని తెలుస్తూనే ఉంది.

టేబులుమీద రేడియో పక్కగా... ఓ అట్టమీద ముచ్చటగా రాసిన అక్షరాలు ''దినచర్య'' నా దృష్టిని ఆకర్షించాయి.

తెల్లవారుఝామున మూడు గంటలకు: అలారం వినపడగానే నిద్ర లేవటం. మూడు గంటల నుండి అయిదు గంటల వరకు: కార్టూన్లు...కథలు... నవలలు... గీతాలు. అయిదు గంటల నుండి ఆరు గంటలవరకు: కాలకృత్యాలు,కసరత్తు,స్నానం,ధ్యానం పేపరు పఠనం. ఆరు గంటల నుండి ఎనిమిదిగంటల వరకు, పై పరీక్షలకి ప్రైవేట్ స్టడీ ట్యూషన్. ఎనిమిది గంటల నుండి తొమ్మిది గంటల వరకు: స్వయంపాకం... భోజనం. తొమ్మిది గంటల నుంచి తొమ్మిదిన్నరవరకు: ఆఫీసుకు కరక్టు టైముకు వెళ్ళటం. ఒంటి గంట నుండి రెండు గంటల వరకు ఉన్న లంచ్ టైంలో: రాసిన కథలు... గీసిన కార్టూన్లు వగైరాలు పోస్టు చెయ్యటం... ఆ రోజు వచ్చిన ఉత్తరాలకి బదులివ్వటం... ఓ గ్లాసు మజ్జిగ తాగి రావటం.

రెండుగంటలనుంచి సాయంత్రం అయిదు గంటలవరకు! చిత్తశుద్ధిగా ఆఫీసు పని చెయ్యటం, కాలయాపన చేసేవాళ్ళ తనని డిస్టర్బ్‌చేస్తే మాటలతో పోటు పొడవటం.

అయిదుగంటలనుంచి ఆరుగంటలవరకు! ఇంటికిరావటం(అవసరాన్నిబట్టి మార్కెట్టుకి వెళ్ళి) స్నానం.

ఆరుగంటల నుంచి ఏడుగంటలవరకు! నలభీమపాకం, ఆహారం ఆరగించటం.

ఏడుగంటల నుంచి పదిగంటల వరకు! చదవటం.

రాత్రిపదిగంటలకి నిద్రకి ఉపక్రమించడం.

దినచర్య రచన :టెక్కుమాస్టర్!

డిరక్షన్ : ఏకాకిగా జీవితాన్ని ప్రారంభించి,ఏకాకిగానే స్వయంకృషితో పైకొస్తున్న సుందర్!

ఆసక్తిగా ఆసాంతం చదివిన నేను ఆశ్చర్యపోయాను. మూర్ఖుడు సభ్యతలేనివాడు అనుకుంటున్న సుందరమూర్తి, అందమైన విగ్రహంవెనుక, ఇంతకృషి,పట్టుదల, నియమ బద్ధమైన జీవితం దాగిఉందా? నా తల గిర్రున తిరిగిపోయినట్లుంది. ఇతను లక్షాధికారి కాకపోవచ్చు. అతనికృషి లక్షలు వెయ్యగలదు.

''హలో! వచ్చేశారే! మీ లౌక్యం నాకు తెలుసు.'' అన్నాడు బాత్‌రూంలోంచి బయటకివచ్చిన సుందరమూర్తి. అతనికేసి ఒక్కనిముషం కన్నార్పకుండా అలా గేచూశాను. సిగ్గు పడుతూ, హడావుడిగా లుంగీ బనీను డ్రస్‌వేసుకుని ''వన్‌మినిట్''అంటూ లోపలికి వెళ్ళాడు

ఈలోపుగా నాకేదో అయిడియా వచ్చింది. రెండునిముషాల్లో చేతిలో కప్పుతో తిరిగి వచ్చాడు సుందరమూర్తి.

''మీరు పాపం కాఫీ తాగరటగా?'' దెప్పి పొడిచాను

''సుబ్బలక్ష్మి చెప్పిందా? అవును''నవ్వుతూ అన్నాడు సుందరమూర్తి.

ఆఫీసులో మాట్లాడే తీరుకు ఇప్పటికీ చాలా తేడా కనిపించింది. తాగగానే తెలిసింది— అది కాఫీకాదు బోర్నవిటా. నాలుక కొరుక్కున్నాను నేను.

కప్పు పక్కనపెట్టి, ''నేనొచ్చింది మీ బోర్నవిటాలు, ఆతిథ్యాలు ఆరగించటానికి కాదు. తాడోపేడో తేల్చుకోటానికి ఎవరు జగమొండో నిరూపించుకోటానికి'' అన్నాను.


''నీరజగారూ'' అతని గొంతులో మార్దవం తొణికిసలాడుతోంది.

''మీరింకేం చెప్పొద్దునాకు. ముందు అపాలజీ చెపుతారా చెప్పరా?'' కటువుగా అన్నాను.

''అపాలజీ చెప్పేంత తప్పు నేనేంచేశాను'' ప్రాధేయపడుతున్నాడు సుందరమూర్తి.

''అదంతా నాకనవసరం, ముందు చెప్పాలి. అంతే.''

ఏం చెయ్యాలో తోచలేదు సుందరమూర్తికి.




## లెక్కుమాష్టర్

ఈ లోపుగా నేను ఓరగా వున్న తలుపులు రెండూ దగ్గరికి వేసితలుపు గడియ పెట్టాను.

"నీరజా? ఏమిటి మీరు చెయ్యబోయే పని?" —కంగారుగా అన్నాడు సుందరమూర్తి.

"మిస్టర్ మూర్తీ! మీరు అపాలజీ చెప్పనన్నారుగా. అందుకే ఇది. ఒక ఆడది తనని రేప్ చేశాడు మగవాడు అంటే, అతనికి ఎన్నేళ్ళ శిక్ష పడుతుందో... మీరు పేపర్లో చదువుతూనే వుండి వుంటారుగా. ఊ! కాసుకోండి. నా బ్లౌజు చింపుకుని... శారీ పీలికలు చేసుకుని... జుట్టు రేపుకుని అరుస్తాను... మిమ్మల్నెవరు రక్షిస్తారో నేనూ చూస్తాను" అన్నాను ఉద్రేకంగా.

మ్రాన్పడిపోయిన సుందరమూర్తి అలాగే నిస్సహాయంగా నిల్చుండిపోయాడు. కళ్ళు మూసుకుని నుదురు చేత్తో పట్టుకున్నాడు. అంతే! మరికొన్ని క్షణాల్లో నిర్ఘాంతపోయాడు— తన చేతిని తీసుకుని కళ్ళకద్దుకుంటున్న నా చేతిని చూసి—

"నీరజా? ఏమిటిది? నిజంగా మీకు నా మీద కోపం, ద్వేషం లేదా? నేను చూస్తున్నది, అనుకుంటున్నది అంతా నిజమేనా? కలా?" ఆనందంతో గొంతు సరిగా రావటంలేదు— సుందరమూర్తికి.

"నిజమే మూర్తిగారూ! అపాలజీ చెప్పాల్సింది నేను. మిమ్మల్ని అపార్థం చేసుకున్నందుకు మీకు శత్రువుగా వచ్చిన నేను మీ దినచర్యచూసి, 'కృషితోనాస్తి దుర్భిక్షం' అన్న మీ మనస్తత్వాన్ని మెచ్చుకుని మీకు స్నేహితురాలినయ్యాను. అంతేకాదు–సూటిగా చెప్పాలంటే మీకు 'జీవిత భాగస్వామి'నవ్వాలని కూడా ఉంది. నాది దురాశ కాదనుకుంటే, మీ అభిప్రాయం కూడా తెలపండి. ఇంత డైరక్టుగా అడిగినందుకు మరోలా అనుకోకండి" అన్నాను.

వెంటనే సుందరమూర్తి నన్ను హృదయానికి హత్తుకున్నాడు.

మా వివాహం వార్త ఎనౌన్సు చెయ్యగానే ఆఫీసు స్టాఫంతా (ఆడామగా) ఆశ్చర్యపోయారు!!

అన్నట్టు, అసలువిషయం చెప్పటం మరిచిపోయాను– లెక్కుమాష్టర్‌గారు ఈ మధ్య లౌక్యం మాష్టరుగామారిపోయారు నా 'ప్రేమ' దెబ్బతో!!

# హైదరాబాద్ నోట్‌బుక్

## శ్రీ వేదం వేంకటరాయశాస్త్రి:

శ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారు అనగానే అభినవ మల్లినాథులు, అసాధారణ ప్రతిభావంతులు, అమోఘవాక్కులు, అపూర్వ చమత్కార సంభాషణ చతురులు అయిన మహోపాధ్యాయులు చప్పున జ్ఞాపకం వస్తారు. ఈశాస్త్రిగారు ఆయనపౌత్రులు. ఆయన గుణగణాలన్నీ పుణికి పుచ్చుకున్నవారు. ఐదు నిముషాల సంభాషణలో ఏబది చలోక్తులు విసురుతారు. ఉపన్యాసాలలో హాస్యధోరణి చెప్ప నక్కరలేదు. కథా కథనంలో చమత్కారం శ్రోతలను భావ శబలులను చేసివేస్తుంది. ఇవన్నీ తాతగారి అనుగ్రహమే — అంటారు ఆయన. ఆయనవి చరిత్రలోను, భాషలోను విప్లవాత్మకమైన సిద్ధాంతాలు. వాటిని ప్రతిపక్షాలు ఖండించలేరు, అంగీకరించడానికి మనస్సొప్పదు. పుటపాకంగా కుమిలిపోవలసిందే. నన్నెచోడుడు గుత్తి, గుంతకల్లు ప్రాంతం వాడు, తిక్కనకు ఇవతలివాడు నాచనసోమునికి సమకాలికుడు. క్రీడాభిరామకర్త అయిన వల్లభరాయుడు విజయనగర సార్వభౌముల మిత్రుడు కావడం వల్ల రెడ్డిరాజుల పక్షాన రాజకీయాల్లో రాయబారాలుసాగిస్తున్న శ్రీనాథుని, అతని మిత్రుడు అవచితిప్పయసెట్టిని పరిహసిస్తూ వ్రాసినది క్రీడాభిరామం. దానిపై పగబట్టి శ్రీనాథుడు విజయనగర సార్వభౌముల ఆస్థానంలో కనకాభిషేకంచేయించుకొన్నాడు. రాజనీతిచణుడు కాబట్టే గజపతులు అతనిని వేధించారు. కరణాలకు కవిత కేవలం రాజకీయోపకరణం. మెగస్తనీస్ కాలం నుంచి వైదిక నియోగి భేదం ఉంది. పాకనాటి నియోగులందరూ కన్నడులు. నెల్లూరుచోడులు కన్నడ దేశంనుంచి వచ్చారు. కాకతీయుల కాలంలో మహారాష్ట్రులు తెలుగుదేశానికి వలస వచ్చారు. గణపతి దేవుని కాలంలో బాల నాగమ్మ కథ మున్నగునవి తెలుగు దేశంలో వ్యాపించాయి. ఉదాహరణ వాఙ్మయం మహారాష్ట్ర ప్రక్రియ. గ్రీకు, లాటిన్ భాషలు కూడా ప్రాకృతాలే. వైదిక సంస్కృతం నుంచే పాలీ మున్నగు ప్రాకృతులు పుట్టాయి. శ్రీ కృష్ణరాయల వయసు మరణ కాలానికి డెబ్బయి యేళ్లు — ఇలాంటివి వేంకటరాయశాస్త్రిగారిసిద్ధాంతాలలో కొన్ని. శాస్త్రిగారు ప్రస్తుతం తమిళనాడులోని ఉత్తర ఆర్కాటుజిల్లా తిరుపత్తూరులో మాతా మహులైన మిటాదారు శేషగిరిశాస్త్రిగారి ఇంట్లో 1912 నవంబర్ 21వ తేదీన జన్మించారు తండ్రి శ్రీ వేంకట రమణగారు గొప్ప శాండో. పెక్కు భాషలలో ఆయనకు ప్రవేశం ఉండేది. అరేబియన్ నైట్స్ తెలుగులోకి అనువదించి చింపి వేశారట. వాటిలో ఒక్క పుటను వేంకట రాయశాస్త్రిగారు భద్రపరచారు. 37వ ఏటనే ఆయన మరణించారు. వేంకట రాయశాస్త్రిగారి విద్యాభ్యాసం మద్రాసు పగడాలవీధిలోని రావూ సుబంచెట్టి ఎలిమెంటరీ స్కూలులోను, సెయింట్ గేబ్రియల్ హైస్కూలులోను, క్రిస్టియన్ కాలేజీలోను జరిగింది. చరిత్రలో ఎం.ఎ. పట్టా పుచ్చుకున్నారు. కల్యాణి చాళుక్యులపై ప్రొఫెసర్ నీలకంఠశాస్త్రివద్ద డాక్టరేటుకు పరిశోధన చేశారు. రిపోర్టు అందచేయగా, డి.లిట్ సిఫార్సు చేయడం జరిగింది. కాని ఏ కారణం వల్లనో ఆయన డాక్టరేట్ పుచ్చుకోలేదు. ఈ పరిశోధన సందర్భంగా మూడు వేలకుపైగా తమిళ, తెలుగు, కన్నడ, సంస్కృత శాసనాలు చదవడం, మైసూరు, అప్పటి హైదరాబాద్, ఆంధ్ర ప్రాంతాలలో పర్యటించి పలువురు విద్వాంసులతో చర్చించడం జరిగాయి. "ఇంటర్ మీడియెట్ తర్వాత ఆరేళ్లపాటు తాతగారి పుస్తకాలు నెత్తిమీద పెట్టుకుని మద్రాసునుంచి విజయనగరం వరకు అమ్మాను. చిన్ననాడు ఆయన



శ్రీ వేదం వేంకటరాయశాస్త్రి

టేబిల్ మీదే పేపరువెయిటుగా ఉండేవాడిని. అమరం, శబ్దమంజరి, హితోపదేశం, రఘువంశం తాతగారి వద్ద చదివాను. పండితుల పరిచయం, నెల్లూరు, నాగరాజారావు, దొరస్వామయ్యంగారు వంటి నటుల పరిచయం కలిగింది. తాతగారి కాలంలోనే వారి నాటకాలలో నటించాను. వారి మెప్పు పొందాను. ప్రతాప రుద్రుడు పాత్రలో స్పెషలిస్టును. బొబ్బిలి యుద్ధంలో బుస్సీపాత్ర అద్భుతమని ప్రశంసలు పొందింది. తాతగారితో పాటు ప్రతి మీటింగ్‌కూ వెళ్లాను. ఒకసారి ఏదో పదానికి అర్థం చెప్పాను. ఎలా వచ్చింది? అనడిగారు తాతగారు. మీరు చెబుతూంటే వింటున్నాను అన్నాను. హోహో, వింటున్నావా? అన్నారు తాతగారు, అన్నారు శాస్త్రిగారు. రోజుల తరబడి తాతగారి కబుర్లు చెప్పగలరు రంజకంగా ఆయన. ఇదిగో ఇక్కడ తాతగారి కుర్చీ. ఇది టేబిల్, ఇది ఫ్లాస్కు పెట్టుకొనే స్థలం. పుస్తకాలు ఈ ప్రక్కన అని ఆయన మద్రాసులోని మల్లేశ్వరగుడి సందులోని ఇంటికివెళ్లిన వారికి భక్తితో చూపుతూ ఆసక్తి కలగిస్తారు. శ్రీ [illegible] సేలం కాలేజీలో చరిత్రోపన్యాసకులుగా ఉండి, తాతగారి పుస్తకాలు పునర్ముద్రించడం, తెలుగు చరిత్రను సమగ్రంగా వ్రాయడం పరమావధిగా పెట్టుకొని తాతగారి ముద్రణాలయాన్ని పునరుద్ధరించి నడుపుతున్నారు. ఎలా ఉంది మీ వ్యాపారం ? అనిఎవరైనా అడిగితే, ముందుకూ పోలేక వెనక్కూ రాలేక కొట్టుకొంటున్నాను అంటారు. తాతగారి గ్రంథాలన్నిటికీ ప్రామాణికమైన పెద్ద పీటికలు వ్రాయడమే కాక, శ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారి జీవిత చరిత్ర సంగ్రహము, [2] వ్యామోహం [నాటకం] [3] అక్కన్నమాదన్నలు, [4] కృష్ణరాయ విజయం[నాటకం] [5]నన్నె చోడుడు [6] తెలుగు వారెవరు ? [7] పుదూరు ద్రావిడులు మున్నగు చారిత్రక విమర్శ గ్రంథాలు రచించారు. పెక్కు అనువాదాలు చేశారు. నన్నె చోడుడు గ్రంథానికి 1957లో రాష్ట్ర సాహిత్య అకాడెమీ బహుమతి లభించింది. రాష్ట్ర సాహిత్య అకాడెమీ పక్షాన ఆయన నైషధం, ప్రబంధ రాజ వేంకటేశ్వర విలాసం మున్నగు గ్రంథాలు సంస్కరించారు. శాస్త్రిగారిని చెన్నపురి ఆంధ్ర మహాసభ [1977లోను], తిక్కన జయంతి సందర్భంగా నెల్లూరు వర్ధమాన సభ, ముదిరాజ సంఘం మున్నగు సంస్థలు సన్మానించాయి. ఒకసంవత్సరం ఆయనకు పది శాలువలు వచ్చాయట. ప్రస్తుతం ఆయన చెన్నపురి ఆంధ్ర మహాసభ సంస్కృత లక్ష్మీ విలాస సభ మున్నగు సంస్థలలో సభ్యులు. ఇటీవల [1981]లో జరిగిన ఆంధ్ర హిస్టారికల్ కాన్ఫరెన్స్ మధ్య యుగ సమావేశానికి అధ్యక్షత వహించి ప్రపంచ చరిత్రపై తమిళ, తెలుగు, కన్నడ, మళయాళ ప్రభావం గురించి ప్రసంగించారు. ఆంధ్ర సాహిత్య ఇతిహాసిక్ చరిత్రను తిరిగి వ్రాయాలి, తెలుగు దేశ చరిత్రను తమిళ కన్నడ దేశ చరిత్రలతో సమన్వయ పరచాలి, భారత ప్రజల చరిత్ర వ్రాయాలి, తెలుగు తెగల చరిత్ర వ్రాయాలి—ఇవి శాస్త్రిగారి సంకల్పాలు. శాస్త్రిగారు సిద్ధ సంకల్పులు గనుక ఈ సంకల్పాలు నెరవేరగలవనే నా విశ్వాసం.

## ఉపశ్రుతి:

మద్రాసులోని మీ తాతగారి [అభినవమల్లినాథులు శ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారి] ఇంటిని జాతీయస్మారకంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే బాగుంటుందండీ! —అన్నాను మనుమలు శ్రీ వేంకటరాయశాస్త్రిగారితో. ఆయన సహజ హాస్య ధోరణిలో "బాబ్బాబు! అలాంటి తగాదాలు పెట్టకండి. నన్ను కొంత కాలం ఆ సెంకుటింట్లో తల దాచుకోనివ్వండి" అన్నారు. "నష్ట పరిహారం ఇస్తారుగదా!" అన్నాను. "అయ్యా నష్ట పరిహారం పొందడానికి ఎన్ని జీవితాలు నష్టమవుతాయో!" అన్నారు ఆయన.

— తిరుమల రామచంద్ర

కొంటున్న స్త్రీ పురుషులు కనిపించారు— "ఆహా! ఏం అదృష్టవంతులు!" అనుకొన్నాడు. మరొకచోట సేవకుడి అపరాధానికి అతడిని క్రూరంగా శిక్షిస్తున్న యజమాని కనిపించాడు. "ఇది స్వర్గం కదా! ఇక్కడా యజమానులూ, సేవకులూ ఉంటారా?" అనుకున్నాడు. "స్వర్గానికి వచ్చినా శిక్షలు అనుభవించవలసిందేనా? ఇక్కడా సేవకుడు సేవకుడేనా?" అని ఆశ్చర్యపడ్డాడు. స్వర్గం పేరుకే స్వర్గం — లేదా కొందరు మహానుభావులకే స్వర్గం — ఇక్కడా ఒక సేనా నాయకుడున్నాడు గదా, కుమారస్వామి! సేనానాయకుడు ఉన్నాడూ అంటే, మామూలు సైనికులు ఉన్నట్లే కదా! వాళ్ళంతా మిగిలిన విలాస పురుషుల కోసం యుద్ధాలు చేసిచావవలసిందే గదా! ఒక్క నరకంలోతప్ప మిగిలిన అన్ని లోకాల లోనూ అందరికీ సేవకులున్నారు. నరకంలోనే ఒకడే యముడు. మిగిలినవాళ్ళంతా యమభటులు.

ఒక బానిసగా బాధలనుభవించేందుకు స్వర్గానికి రావటందేనికి? బృందావనాల్లో విహరించటానికీ, అమృతం కాస్త సేవించటానికీ, అప్సరసలతో గడపటానికేనా? స్వర్గ సౌభాగ్యాలంటే, ఇవేనా?

మరికొంతదూరం వెళ్ళేసరికి ప్రణయ కలాపంలోవున్న మరోజంట కనిపించింది. "ఇదెక్కడి స్వర్గం? ప్రణయకలాపాల్లో మునిగితేలటంతప్ప మరో పనీ పాటు ఏమీ లేదా? అన్నట్లు ఇక్కడ సుఖానుభవమేతప్ప పనులేమీ జరగవు కదూ? ఇక్కడ సాహిత్య సృష్టికాని, విజ్ఞాన పరిశోధనలు కాని ఏమీ ఉండవు. ఎంతసేపు సుఖంపేరిట బృందావనాలలో దొర్లటమే?" అనుకున్నాడు. ఆ జంటను మరొకసారి చూసాడు. ఆ స్త్రీ వెనుకటి స్త్రీయే? పురుషుడు మాత్రం కొత్తవాడు. "ఛీ" అనుకున్నాడు. అతడి శరీరమంతా జుగుప్సతో జలదరించింది. ఈ రకమైన సుఖాలకోసమా, అనేకులు అంతగా వెంపరలాడేది? ఇది సుఖమా? అయినా ఈ అప్సరసలకు మనసనేది ఉండదా? ఈ క్షణం ఒకడితో, మరోక్షణం మరొకడితో —ఇంద్రుడెక్కడికి వెళ్ళమంటే, అక్కడికి వెళ్తారు. బిడ్డలను కని కారడవులకు అప్పగించి, కన్యత్వం చెడకుండా మునులదగ్గిర నుంచి వరాలుపొంది, కన్యకామణులుగా

# ఇంద్ర సింహాసనం

(17వ పేజీ తరువాయి)

చెలామణి అయిపోతూ స్వర్గానికి వచ్చేస్తారు. ఆ పసిబిడ్డలకోసం వీరి మనసులు అలమటించవా? మాతృత్వమనేది అసలు ఈ స్త్రీలలో లేనేలేదా? యవ్వన విలాసాలూ, అమృత సేవలూ, ప్రణయకలాపాలూ, ఇవే వీరికి పరమార్థమా! ఏ జాతిలో అయినా, స్త్రీ అయిన తర్వాత బిడ్డపైన మమకారం లేకపోవటం సృష్టి విరుద్ధం. పాపం! వీళ్ళంతా నిస్సహాయులు! ఇంద్రుడి అధికారంలోని మర బొమ్మలు! ఇవీ స్వర్గంలోని సౌఖ్యాలు."

స్వర్గంలో తిరుగుతున్నకొద్దీ అతడి మనసులో స్వర్గం పట్ల విపరీతమైన విరక్తి కలగసాగింది. అతడు మానవుడు. మానవుడికి అందులోనూ ఉత్తమ మానవుడికి నిజమైన ఆనందం కర్తవ్యపాలనలోనే వుంది. స్వర్గంలో కనిపించే భోగలాలస అతడికి అసహ్యం కలిగించింది. నీతినియమమూలేని ఈ స్వర్గ మహారణ్యంలో తన శర్మిష్ఠ ఏమయి పోతుందోనని అతడికి భయం పట్టుకుంది. ఒకవేళ కోపం కొద్దీ శర్మిష్ఠను నరకానికి పంపించారేమోనని అక్కడకు వెళ్ళాడు. అక్కడ ఎందరెందరో ఎన్నెన్ని శిక్షలో అనుభవిస్తున్నారు. స్త్రీలూ, పురుషులూ కూడా ఉన్నారు. వారనుభవించే శిక్షలు చూస్తూ వికలమయిన మనసుతో నరకంలో తిరుగుతుంటే, యయాతి బాల్యమిత్రుడు సత్యేంద్రుడు కనిపించాడు. అతడిని చూసి యయాతి అత్యాశ్చర్యంతో "సత్యేంద్రా! నువ్వు ... ఇక్కడ...ఇదెలాసంభవం?" అని అడిగాడు. సత్యేంద్రుడికి రెండుచేతులూ విరిచి వెనక్కు కట్టారు. వంటినిండా కొరడాదెబ్బలు కనిపిస్తున్నాయి. అయినా అతడి ముఖంలో నవ్వు అలాగే వుంది.


"నీకు నిజంగా తెలియదా, నేనిక్కడ ఉన్నట్లు?"

"తెలీదు తెలిస్తే ఇంతకాలం ఆగేవాడినా, నిన్ను విడిపించకుండా? ఎందుకీ శిక్ష నీకు?"

"స్వర్గంలో జరుగుతున్నవన్నీ అన్యాయాలే అన్నాను. కొందరు పెద్దల స్వార్థానికి అనేకులు బలి అయిపోతున్నారని ప్రకటించాను. ఇంద్రుడిలో ఔన్నత్యమనేది లేదనీ, అతడి ప్రతిచర్యలోనూ స్వార్థమే, ఉందనీ ముల్లోకాల లోను అందరికీ మేలు జరిగేలా చూడటం మాట అటుంచి తన పదవిని కాపాడుకోవటం కోసం నిరంకుశాధికారం చెలాయించటం కోసం తన అధికారాన్ని ఇష్టంవచ్చినట్లు వాడుకొంటున్నాడని అన్నాను."

"ఇవన్నీ నిజాలేగా!"

"అవును. నిజం చెప్పినందుకే శిక్ష. అయితే చాలామందికి ఈ నిజాలు తెలుసు. ఇంద్రుడి దగ్గిర వున్న మునులకు తెలుసు. అందరూ తమకు పట్టనట్లు ఊరుకొంటున్నారు. నేను నిజాలు తెలుసుకుని ఊరుకోలేదు. అసలు ఇంద్రుడే ఉండకూడదన్నాను. "స్వర్గమే నశించాలి!" అన్నాను అందుకే



## ఇంద్రసింహాసనం

ఆ ఇంద్రుడు నన్ను బంధించి శిక్షిస్తున్నాడు నహుషుడూ శిక్షిస్తూనే వున్నాడు. ఇంద్రపదవిని కోరేవాళ్ళు తమలో తాము ఎంతకలహించుకొన్నా, మా విషయం వచేసరికి అందరూ ఒక్కటైపోతారు.''

''నిన్నిలా చూడలేకపోతున్నాను. మా నాన్నగారితో చెప్పి నిన్ను విడిపిస్తాను.''

సత్యేంద్రుడు పెద్దగా నవ్వాడు ఆ నవ్వు స్వచ్ఛంగా ఉంది. గర్వంగా వుంది. ఆత్మవిశ్వాసం ప్రతిఫలిస్తూ వుంది.

''యయాతీ! నువ్వు నన్ను విడిపిస్తానంటున్నావా? పిచ్చివాడా! నేను తలచుకొంటే, ఈ క్షణంలోనే విడుదల కాగలను. ఇంద్రుడు మహానుభావుడనీ నేను చేసినది పొరపాటనీ, అంటే చాలు, ఇంద్రుడే నన్ను విడుదలచేసి సరాసరి స్వర్గానికి తీసుకుపోతాడు కానీ, నాకు స్వర్గం అక్కర్లేదయ్యా! అక్కడ అందరి కందరూ మహానుభావులే! ఒకరినిమించి మరొకరు గొప్పవాళ్ళయిపోవాలని తాపత్రయపడేవాళ్ళే! అందరూ ఒకరినిచూసి మరొకరు అసూయపడేవారే! ఆ స్వర్గం నాకు వద్దంటే వద్దు. కష్టమో, సుఖమో ''అంతా ఒకటి'' అనే భావంతో వున్నాం ఇక్కడ. నాకు తోడుగా నా అండగా నావాళ్ళు ఎందరో వున్నారనే భావం నాకు కొండంత బలాన్ని ఇస్తోంది. ఈ బాధలు నేను లెక్కపెట్టను. నేను—నేను లేకపోతే నా వారసులు — స్వర్గమనేది లేకుండా నవసమాజాన్ని నిర్మిస్తాం.''

శరీరంనిండా కొరడాదెబ్బల వాతలతో నవ్వుతోన్న సత్యేంద్రుడి మాటలకు సమాధానంచెప్పలేక, అక్కడినుండి వచ్చేసాడు యయాతి. ''స్వర్గమనేది లేకపోవటమే జనావళికి మేలేమో?'' ననే అభిప్రాయం అతనికి కూడా కలిగింది.

స్వర్గంలోని వారందరూ శారీరకంగా సుఖాలు అనుభవిస్తున్నారు. కానీ, వాళ్ల మనసులు మాత్రం అనేక అల్లర్లలో కుళ్లిపోయి ఉన్నాయి. ఆ రకంగా స్వర్గంలో ఉండికూడా నరకమే అనుభవిస్తున్నారు. నరకంలో వున్న సత్యేంద్రుడి వంటి వారు, శారీరకంగా శిక్ష అనుభవిస్తోన్నా తామునమ్మిన సత్యాలనే అనుసరిస్తూ, ఆత్మస్థైర్యంతో నరకంలో సహితం స్వర్గాన్ని సృష్టించుకో గలుగుతున్నారు. ఏది స్వర్గం? ఏది నరకం?

ఒక నిశ్చయానికి రాలేని ఊగిసలాటతో నరకం నుంచి మళ్ళీ స్వర్గంలోకి వచ్చాడు యయాతి. ఎక్కడచూచినా జంటలూ, ప్రణయకలాపాలూ, లేదా పదవులకోసం గూడుపుఠాణీలు. ఆత్మవంచన, పరవంచన, ఐశ్వర్యకాంక్ష. ఆఖరుప్రయత్నంగా ఇంద్రాణితో చర్చించాలని, ఇంద్రాణి భవనం దగ్గిర తన విమానం దిగాడు యయాతి. ముందుకు నడవబోయిన అతడు కాళ్ళకేదో అడ్డుపడ్డట్టు చటుక్కున ఆగిపోయాడు. ఇంద్రాణితో మాట్లాడుతున్నాడు నహుషుడు ఇంద్రాణి మణులుపొదిగిన స్వర్ణాసనం మీద కూచోని వుండగా నహుషుడు నిలబడిఉన్నాడు. ఆమె ఒక మహారాణి అయినట్టు ఇతడే ఒక బంటు అయినట్టూ వున్నారు ఆ ఇద్దరూ.

''నేను ఈ స్వర్గ సింహాసనం మీదకు వచ్చిన మరుక్షణం నుంచీ మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీకు మాత్రం నామీద ఇంకా దయ రాలేదు'' అన్నాడు నహుషుడు.

''అంతగా ప్రేమించబట్టేనా, నిండు సభలో విచారించింది?''

''అది లోకంకోసం! నహుషుడు న్యాయస్థాపనకోసం ఎంతటివారినైనా విచారిస్తారని చూపటంకోసం...''

''ఓహో! ఇప్పుడు లోకాలకు రుజువయినదేమిటి?''

''త్రైలోక్యరాణి ఇంద్రాణిని ఎవరూ నిర్బంధించి శిక్షించలేరని—లోకంకోసం విచారణ జరిపించానేకాని, మనమంతా మీరు నిర్దోషి అన్నప్పుడు నేను ఎంత సంతోషించానో మీకు తెలియదు.''

తెల్లపోయాడు ఆ మాట వింటున్న యయాతి. వున్న విషయాలను ఇలా తలక్రిందులుగా చెప్తే ఎదుటివాళ్ళు నమ్ముతారనే అనుకుంటారా, ఈ రాజకీయవేత్తలు?

''నన్నెవరూ, ఏమీచెయ్యలేరని నిర్ధారణ అయింది గదా! మిమ్మల్ని ప్రేమించవలసిన అవసరం నాకేమిటి?''

''ప్రస్తుతం ఇంద్రపదవిలో ఉన్నవాడిని గదా! నన్ను అంగీకరిస్తే ఇంద్రాణి అన్నపేరు సార్థకం చేసుకుని, అధికారమంతా మీ హస్తగతం చేసుకోవచ్చును.''

''ఇంద్రపదవిలో మీరు ఎన్నాళ్లు ఉండగలరు? మీ పుణ్యకాలం పూర్తికాగానే దిగిపోవలసిందేగదా?''

''మీరు నన్ను అనుగ్రహిస్తే — మీ అండ

దండలతో ఈ మన్వంతరం వరకూ ఇంద్రుడిగా నా పదవిని నిలుపుకోగలను కదా! ఇకమనకు ఎదురుండదు.''

పకాలున నవ్వింది ఇంద్రాణి.

అంతా వింటున్న యయాతి గతుక్కుమన్నాడు. ఎంతకు దిగజారిపోయాడు? పదవి ముందు సిగ్గూ, లజ్జా, ఇవేమీ ఉండవా?

ఇంద్రాణి నవ్వులో వెటకారం స్పష్టంగా వినిపిస్తున్నా లెక్కచెయలేదు నహుషుడు. దేవిరింపుగా అక్కడే నిలబడ్డాడు — అది కామమో, లేక అధికార దాహమో?

''నేను ఇంకా ఏదీ నిర్ణయించుకోలేదు. ప్రస్తుతానికి మీరు వెళ్ళండి. తరువాత నేనే కబురుచేస్తాను.''

''ఎందుకూ? నేనే అప్పుడప్పుడు వచ్చి మీ దర్శనం చేసుకొంటాను. ఆ భాగ్యం కలిగించరా?''

ఇంద్రాణి మాట్లాడలేదు. అంటే, ఇక వెళ్ళమని అర్థం ఆ తర్వాత ఇంకా సంభాషణ కొనసాగించే సాహసం నహుషుడికి కూడా లేదు ఇంద్రాణికి వీడ్కోలు చెప్పి తన విమానం దగ్గరకు రాబోతూ యయాతికి ఎదురు పడ్డాడు నహుషుడు. కొడుకుని చూసి రవ్వంత కూడా సిగ్గుపడలేదు. అది స్వర్గం. ఇలాంటి పనులకు అక్కడెవరూ సిగ్గుపడరు. సిగ్గుపడవలసిన విషయం ఒక్కటే ఒక్కటి. అది పదవిని పోగొట్టుకోవటం. పడరానిపాట్లు పడి పదవి నిలుపుకొంటే, ఆ తర్వాత ఎవరేం చేసినా అడిగేవారుండరు.

''నువ్వు ఇక్కడికెందుకొచ్చావ్?'' అని అడిగాడు కొడుకుని నహుషుడు అనుమానంగా. ఈ రంగంలో తండ్రీకొడుకుల మధ్య సహితం అనుమానాలు తప్పవు

''శర్మిష్ఠ విషయం తెలుసుకోవాలని...'' నిర్భయంగా చెప్పాడు యయాతి. నహుషుడి మనసులో బెంగ తొలిగింది.

''ఇంకా ఆ శత్రువర్గంలోని కన్యనే కోరుతున్నావా?'' మందలిస్తున్నట్లుగా అని విమానంలో తన భవనానికి వెళ్ళిపోయాడు. యయాతి అప్పుడువెళ్ళి ఇంద్రాణికి నమస్కరించాడు. ఆమె ముఖం చూడటానికి కూడా అతనికి సిగ్గుగా వుంది. యయాతి తమ సంభాషణవిన్నాడని అర్థమయింది ఇంద్రాణికి. ఆమె లోలోపల చాలా సంతోషించింది. యయాతి తన మనసులో వున్నది అడగలేక పోతున్నాడు.

''చిరంజీవీ! ఈ జగత్తులో నీ వంటి పురుషులు నాలుగోవంతు వున్నా, స్త్రీల స్థితి ఇంత దుర్భరంగా ఉండేది కాదుగదా!''

యయాతి ఆశ్చర్యంగా చూసాడు.

ఆదరంగా నవ్వింది ఇంద్రాణి.

''నువ్వు నన్ను వెతుక్కుంటూ ఎందుకొచ్చావో నాకు తెలుసు. శర్మిష్ఠ జాడ తెలుసుకోవాలని కదూ!''

''అవును తల్లీ! మీరైనా ఒక దారి చూపించండి.''

''యయాతీ! నీకు శర్మిష్ఠపైగల ప్రేమకు ఇది అగ్నిపరీక్ష. నువ్వు ఆమెకొరకు ఎంతకాలం నిరీక్షించగలవో చూడాలి.

## స్వగతమ్

బిందువునై కదిలేను—ఏ
సింధువులోనో మెదిలేను
ఆకులని స్పృశియించగా —అవి
బాకులుగా తగిలేను
వెన్నెలలో నడిచేను
వేదనలో తడిసేను
వెన్నెలనీ భ్రమసేను - అవి
వంతులు గానే మిగిలేను
చీకటిలో తడిమేను
చిరు వెలుతురుకై వెదికేను
నిట్టూరుపు నిప్పైన చేజారి
నే వొంటరినై రగిలేను

- కేఎస్వీ

ప్రస్తుతం మాత్రం ఆమెతో నీ సమావేశం అసంభవం. ఒకనాటికి తప్పక ఆమెను కలుసుకోగలవు. ఆమె క్షేమంగానేవుంది. అంతకంటే నీకు చెప్పగలిగే పరిస్థితిలో లేను.''

చేసేదిలేక యయాతి ఆమెకు నమస్కారంచేసి తన విమానంలో తండ్రి దగ్గరకు వచ్చాడు.

''నేను ఈ స్వర్గం వదిలేస్తున్నాను. భూలోకానికిపోతున్నాను''అని తన నిర్ణయాన్ని ప్రకటించాడు.

నహుషుడు ఆశ్చర్యంగా ''ఈ స్వర్గ సౌఖ్యాలు వదిలివెళ్తానంటావా?'' అన్నాడు.

''సౌఖ్యాలు...ఇవి సౌఖ్యాలా? తలుచుకొంటేనే నాకు జుగుప్స కలుగుతోంది. స్వర్గమూ వద్దు — స్వర్గసౌఖ్యాలూ వద్దు— కర్మవీరుడిగా భూలోకంలోనే జీవించాలని వుంది.''

''రాక్షసుల దండయాత్ర వస్తుందేమో? నువ్వు నాకు తోడుగా వుంటావనుకొన్నాను.''

ఇదీ, తండ్రి అసలు స్వరూపం. ఎక్కడికక్కడే స్వార్థం - స్వార్థానికి మరో పేరే స్వర్గమేమో!

''ఇక్కడ ఒకరు దేవతలుగా, మరొకరు రాక్షసులుగా నాకు కనిపించటంలేదు. అందరూ రాక్షసులే! ఒకరినొకరు పీక్కుతినాలని చూస్తున్నారు. మీ పోట్లాటల మధ్య అమాయకులు నలిగిపోతున్నారు. నన్ను భూలోకానికి పోనియ్యండి - మనిషిగానే బతకనియ్యండి''

తండ్రి అనుమతికోసం చూడకుండా భూలోకానికి వచ్చేసాడు.

## 16

వృషపర్వపుర పరిసర ప్రాంతాలలో నడయాడుతున్నాడు యయాతి. దైన్యం రూపు కట్టినటున్నాడు. కళ్ళు ఎప్పుడూ ఏదో వెతుక్కుంటున్నట్లు గానే ఉన్నాయి. వెనుకటి ఉత్సాహం, చైతన్యం వెతికిచూద్దామన్నా లేవు. ఆ దశలో ఎదురుపడ్డాడు నారదుడు. నారదుడు అన్ని లోకాలలోను నిరాటంకంగా తిరగగలడు అందరూ అతడిని గౌరవిస్తారు. గౌరవిస్తూనే లోలోపల కాస్త భయపడతారు. ఎన్నెన్నో కుంభకోణాలకు నారదుడే కారకుడైనా, అతడు ఏనాడూ, తన స్వార్థం కోసం ఏదీ చెయ్యడు. అదే అతడి విలువను నిలుపుతోంది ప్రజలదృష్టిలో నారదుడిని చూడగానే యయాతి ముఖం వికసించింది. శర్మిష్ఠ ఎక్కడుందో, ఎలా ఉందో, ఈ మునికి తప్పకుండా తెలిసి వుంటుంది ఆమె జాడ తెలిస్తే చాలు, తాను ఎంతకైనా తెగించి ఆమెను దక్కించుకొంటాడు

''నమస్కారం మునీంద్రా!'' అని చేతులు జోడించి, తలను వంచాడు ''ఉత్తమ పురుషుడివై వర్ధిల్లు'' అని ఆశీర్వదించాడు నారదుడు. ఆ ఆశీర్వాదం చాలా కొత్తగా వుంది. సాధారణంగా ఆయన ''చిరంజీవ'' అని కాని, ''ఇష్టకామ్యార్థ సిద్ధిరస్తు'' అని కానీ ఆశీర్వదిస్తాడు శర్మిష్ఠ విషయం వెంటనే అడగలేక సంకోచిస్తున్న యయాతి భుజంమీద చెయ్యివేసాడు నారదుడు

(ఇంకా ఉంది)

## తార నర్గీస్ రాలిపోయింది!

1956లో వెండి తెర మరుగైన, కూడా హిందీ చలనచిత్ర తారాపథంలో సాటిలేని మేటి తారగా వెలుగొందుతూ భారతదేశపు సినీ రంగంలో మొట్ట మొదటి పద్మశ్రీ,— శ్రీ "ఊర్వశి"



రాజ్యసభకి మొట్టమొదటగా నామినేట్ అయిన సినీతార— వంటి యెన్నో ప్రథమస్థాయి హోదాలను పొందిన నర్గీస్ దత్ (52) మే 3 నాడు— ఈ పాడు ప్రపంచాన్ని వదిలిపోయింది. చాలా కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న శ్రీమతి నర్గీస్ యిద్దరు కుమార్తెలను, కుమారుని, భర్త సునీల్ దత్‌నే గాక అసంఖ్యాక అభిమాన ప్రేక్షకులను కూడా దుఃఖసాగరంలో ముంచివేసింది. "మిస్ యిండియా", "మదర్ యిండియా", "చార్‌సౌబీస్" లాంటి మరపురాని చిత్రాలెన్నో ఆమె సినిమాలోకానికి వదిలిపోయింది.

1971 లో ఆమె చివరి చిత్రం "రాత్ ఔర్ దిన్" విడుదల కాగా అందులో ఆమె ఉత్తమ నటిగా ఎన్నికైంది. రష్యాలో శ్రీమతి నర్గీస్ పర్యటించినప్పుడు అక్కడి అభిమానులు తమ పిల్లలకి ఆమె పేరు పెట్టుకుని— తెచ్చి చూపించారు. ★★★

# అవీ - ఇవీ - అన్నీ

### ఇండోర్‌లో ఉగాది

తెలుగు విజ్ఞాన సమితి ద్వారా ఉగాది వేడుకలు శ్రీ కె. జి. రామ్మూర్తిగారి ఆధ్వర్యమున సౌత్ ఇండియన్ కల్చరల్ ఎసోసియేషను హాలునందు కనుల విందుగా జరుపుకొనడమైంది. కార్యక్రమమునకు శ్రీ పి. విశ్వనాథం, ప్రిన్సిపాల్, ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజి, వారు అధ్యక్షత వహించగా, మేజర్ జనరల్ జె.జి. ఈశ్వరయ్యగారు ముఖ్య అతిథిగా విచ్చేసినారు. సమితి అధ్యక్షులైన డా. కె. ఎస్. మూర్తి గారు కార్యక్రమపు అధ్యక్షులను, ముఖ్య అతిథిని సభ్యులకు పరిచయం చేశారు.

కార్యక్రమము విఃలక్ష్మి, చిత్రలప్రార్థనతో మొదలయినది. శ్రీ కె. విజయగోపాల్ పంచాంగ శ్రవణము గావించిరి. శ్రీమతి పి. లక్ష్మిరాజు గారు, శ్రీమతి వి. సుమతీ రాణిగారు వసంత గానము ఆలాపించిరి. కుమారి అనూషా సుబ్రహ్మణ్యం, కుమారి నాయర్, కుమారి భారతి నృత్యములు చేసిరి. శ్రీ ఉపాధ్యాయ హిందీలోను, శ్రీ కనకసుందరం తెలుగులోను మిమిక్రీ చేయడమైనది. కార్యక్రమమునకు ముఖ్యమైనది శ్రీ జంధ్యాల గారి విరచితమైన 'గుండెలు మార్చబడును' అను నాటిక. అందు సర్వశ్రీ వై. ఎస్. ఆర్. శాస్త్రి, కె. జి. రామ్మూర్తి, కె.వి. రమణమూర్తి, డి. శైలేంద్ర, పి. గోవిందరాజులు మరియు కె. ఆర్. జి. దుర్గా ప్రసాదరావుగార్లు పాల్గొనిరి. నాటకమునకు శ్రీయుతులు వై. ఎస్. ఆర్. శాస్త్రి, వి. ఎస్. శర్మ, దర్శకత్వము నెరపిరి. నాటకమునందలి సహజ హాస్యమునకు పాత్రధారులు జీవము పోసిరని ఆహూతులు భావించటమైనది. శ్రీమతి ఈశ్వరయ్య నృత్యము చేసిన వారిని సమితి ద్వారా సన్మానించటమైంది. ఈ కార్యక్రమమును శ్రీ సి.హెచ్. లక్ష్మీనారాయణ నిర్వహించిరి.



లక్నో ఆంధ్ర సంఘం ఉగాది ఉత్సవాల్లో అక్కడి రవీంద్రాలయంలో కుమారి వైదేహిరంగారావ్ నాట్యప్రదర్శనచేసింది.



సత్తెనపల్లిలో ప్రగతి కళాపరిషత్‌వారు నాటక పోటీలు నిర్వహణ సందర్భంగా శంకరాభరణం విశ్వనాథ్‌ను సత్కరించారు. మాట్లాడుతున్న దర్శకుడు.

### గుంటూరులో నాటికల పోటీలు

అనవేమా క్లబ్ గుంటూరు వారు మే 21 నుంచి 25 దాకా అఖిలభారత స్థాయి ఆత్మకృష్ణారావు స్మారక నాటకాల పోటీలు నిర్వహిస్తారని, ఉత్తమ బహుమతిగా వెయ్యినొక్క రూపాయల నగదు, యితర స్థాయి బహుమతులు వుంటాయని 3/5 అరండేలుపేట నుంచి పై క్లబ్ కార్యదర్శి తెలుపుతున్నారు. వివరాలకు కార్యదర్శికి వ్రాయునప్పుడు.

**Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.**

# ఇప్పుడు రుచికరమైన కస్టర్డ్ క్రీమ్ బిస్కట్‌లోని శ్రేష్ఠమైన కోట్టయం ఏలక్కాయ మాధుర్యాన్ని ఆనందించండి




ట్రూ బిస్కట్లు తయారుచేసేవారు
అందిస్తున్న అద్భుతమైన విందు ...
గోధుమరంగు-నలుపుగల
శ్రేష్ఠమైన కోట్టయం ఏలక్కాయలలోని
నూనెసారముచేరి దళసరిగా,
పోషకశక్తితోవున్న కస్టర్డ్ క్రీమ్.
కరకరలాడే రెండు బిస్కట్ల మధ్య
అందచేయబడుతుంది.
అదే ట్రూ ఏలక్కాయి కస్టర్డ్ క్రీమ్.
ప్రకృతిలోని అత్యుత్తమమైన
దానితో అద్భుతంగా తయారుచేయ
బడింది.
ప్రత్యేకమైన సెల్లోఫేన్
ప్యాక్‌లో ఏలక్కాయల పూర్తి
సువాసనతో మీ కోసం తాజాగా
భద్రపరచబడింది.

## TRUE
## ఏలక్కాయ
## కస్టర్డ్ క్రీమ్

మీరు మట్టుకే చెప్పగల ప్రత్యేక రుచి

AUROFOOD
**ఆరోఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్**
భారతదేశపు అత్యాధునిక పిండిమర మరియు
బిస్కెట్ తయారుచేసే సముదాయం

HTM-AFL-2360


కృష్ణంరాజు నటించు విశ్వచిత్ర సినీ ఎంటర్‌ప్రైజెస్
టాక్సీ డ్రైవర్
కలర్
నిర్మాత:
జి.ఆర్.కె.రాజు
దర్శకత్వం:
ఎస్.వి.బిట్టిబాబు
Bachi